



# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక







ప్రచురణ : విశాఖపట్నం - పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర - సంపుటి : 1 - సంచిక : 125 - సోమవారం - 22 డిసెంబర్ 2025 - ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు - పేజీలు : 13 - వెల రూ. 7/-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్





### కోర్టులో జరిగే విచారణ సామాన్యునికి సైతం

# అర్థం కావాలి

**- రాజ్యాంగంలో జిల్లా న్యాయ వ్యవస్థకు ఉత్తమస్థానం**

**- సుప్రీం కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా**

**మంగళగిరి (మనసులో మాట):** రాజ్యాంగంలో జిల్లా న్యాయ వ్యవస్థకు ఉత్తమస్థానం కల్పించడం జరిగిందని సుప్రీం కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి జ్యుడిషియల్ అకాడమీలో ఆదివారం నిర్వహించిన "రాజ్యాంగ దృక్కోణం - జిల్లా న్యాయ వ్యవస్థ పాత్ర" (అప్ హెూల్డింగ్ ద కానిస్టిట్యూషనల్ విజన్ - ద రోల్ ఆఫ్ డిస్ట్రిక్ట్ జూడీషియరీ) అనే సెమినార్ లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఉపన్యాసం చేశారు. ప్రపంచంలోనే భారత న్యాయ వ్యవస్థ అతి పెద్దదన్నారు.






# ఏం పీకుతావ్!!

- ▶▶ రెచ్చగొడుతున్నారా... రెచ్చిపోతున్నారా..!
- ▶▶ వేదిక ఏదైనా.. కూటమి నేతల నోట ఒకే మాట
- ▶▶ జగన్ వ్యాఖ్యలతో రాష్ట్రంలో రాజకీయ రచ్చ
- ▶▶ అప్పుడే ఏం పీకలేదు ఎప్పుడేమి చేస్తావ్ : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- ▶▶ చంద్రబాబును అరెస్టు చేసి ఏం పీకావ్: మంత్రి లోకేష్
- ▶▶ కాంట్రాక్టర్లను కాదు.. నువ్వు ఏం పీకలేవు: మంత్రి సత్యకుమార్
- ▶▶ వైసిపి నేతలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తున్న కూటమి నేతలు
- ▶▶ ఎగ్రసివ్ వ్యాఖ్యలతో సమాజానికి ఏమి నేర్పుతున్నారు..?!
- ▶▶ గతంలో వైసీపీ ఇప్పుడు టీడీపీ కూటమి నేతలు
- ▶▶ ఇటువంటి ధోరణి అధికారపార్టీలకే నష్టమంటోన్న విశ్లేషకులు, సీనియర్ జర్నలిస్టులు

మిగతా 2




### 'బిగ్‌బాస్' సీజన్ 9 విజేతగా పడాల కళ్యాణ్

**హైదరాబాద్ (మనసులో మాట):** తెలుగు బుల్లితెరపై అత్యంత ఆదరణ పొందిన రియాలిటీ షో 'బిగ్‌బాస్' సీజన్ 9 విజేతగా పడాల కళ్యాణ్ నిలిచారు. ఆర్మీ సోల్జర్‌గా, సామాన్యుల కోటాలో అడుగుపెట్టిన కళ్యాణ్.. తన నిజాయితీతో కోట్లాది మంది మనసు గెలుచుకున్నారు. 105 రోజుల పాటు ఆడియన్స్‌ని అలరించిన ఈ సీజన్‌లో తనూజ-కళ్యాణ్ మధ్య చాలా ఉత్కంఠగా పోటీ నడిచింది. ఫ్యామిలీ వీక్ నుంచి కళ్యాణ్ గ్రాఫ్ అమాంతం పెరిగింది. అదే ఊపులో లాస్ట్ కెప్టెన్‌గా, బీబీ

మిగతా 2





## ఏపీ జలదోపిడీకి కేసీఆర్ సహకరించారు

- ▶▶ కేసీఆర్ ప్రెస్ మీట్ పై సీఎం రేవంత్ రెడ్డి విమర్శ
- ▶▶ నీటి వాటాల విషయంలో కేసీఆర్ తెలంగాణకు ద్రోహం చేశారని ఆరోపణ
- ▶▶ కృష్ణా, గోదావరి జలాల వాటాపై అసెంబ్లీలో చర్చిద్దామని ప్రతిపాదన

**హైదరాబాద్ (మనసులో మాట):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రెస్ మీట్ పై స్పందించారు. హైదరాబాద్‌లో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా మాట్లాడిన ఆయన, కేసీఆర్ మళ్లీ ప్రజల ముందుకు రావడం సంతోషకరమని, ఆయన అసెంబ్లీకి వచ్చి పాలనపై చర్చించాలని సూచించారు. నీటి వాటాల విషయంలో కేసీఆర్ హయాంలోనే రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. "811 టీఎంసీల నికర జలాల్లో మనకు 299 టీఎంసీలు చాలని సంతకం చేసి, మూడు జిల్లాలకు కేసీఆరే మరణశాసనం రాశారు" అని తీవ్రంగా విమర్శించారు. ఏపీ జలదోపిడీకి కేసీఆర్ సహకరించారని, తాము 71 శాతం వాటా కోసం పోరాడుతున్నామని స్పష్టం చేశారు. జనవరి 2 నుంచి కృష్ణా, గోదావరి జలాల వాటాపై అసెంబ్లీలో చర్చిద్దామని ప్రతిపాదించారు. "మీ పాలన, మా పాలనపై చర్చిద్దామంటే కేసీఆర్ ముఖం చాటేస్తున్నారు. ఆయన అసెంబ్లీకి రావాలి, ఆయన గౌరవానికి ఎలాంటి భంగం వాటిల్లదు" అని హామీ ఇచ్చారు. ప్రాజెక్టుల విషయంలో ఎన్‌డీఎస్ఏ సూచనలు, నిపుణుల కమిటీ సలహాల మేరకే ముందుకెళ్తున్నామని సీఎం స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ నేతలకు అనుమానాలుంటే, నిజనిర్ధారణ కమిటీని వేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.




### తిరుమల కొండలలో దివ్య ఔషధ వనం

**3.90 ఎకరాల్లో ఏర్పాటుకు టీటీడీ ఆమోదం**

**తిరుమల (మనసులో మాట):** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల కొండలకు మరో మణిహారం చేరనుంది. తిరుమలలో 3.90 ఎకరాల విస్తీర్ణంలో దివ్య ఔషధ వనం అభివృద్ధి చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఔషధ వనం అరుదైన, అంతరించిపోతున్న ఔషధ మొక్కల జాతులను సంరక్షిస్తుంది. భారతీయ సాంప్రదాయ వైద్యానికి ప్రాణం పోసే ఔషధ మొక్కల సంరక్షణ లక్ష్యంగా తిరుమలలో టీటీడీ రూ.4.25 కోట్లతో దివ్య ఔషధ వనాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

మిగతా 2




## తెలంగాణలో 'సర్' షురూ..!

**- బీఎల్ఓలు భారతదేశ ఎన్నికల వ్యవస్థకు వెన్నెముక**

**- రాష్ట్రవ్యాప్తంగా సర్ ప్రక్రియ సజావుగా, విజయవంతంగా జరిగేలా చూడాలి**

**- కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్**

**హైదరాబాద్ (మనసులో మాట):** ఓటర్ల జాబితాల తదుపరి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తెలంగాణలో జరుగుతుందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రకటించారు. హైదరాబాద్

మిగతా 2

### పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ దంపతులకు 17 ఏళ్ల జైలు శిక్ష

**ఇంటర్నెట్ డెస్క్ :** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ అతని భార్య బుష్రా బీబీలకు ఊహించని షాక్ తగిలింది. తొషఖానా - 2 అవినీతి కేసులో ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ప్రత్యేక కోర్టు ఇమ్రాన్ ఖాన్ దంపతులకు 17 ఏళ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. ప్రస్తుతం ఇమ్రాన్ ఖాన్ ఉన్న రావల్పిండి లోని అడియాలా జైలులోనే విచారణ జరిపిన న్యాయస్థానం ఈ తీర్పులు వెలువరించారు. 2021 మే నెలలో ఇమ్రాన్ సౌదీలో సౌదీ అరేబియా పర్యటించిన సందర్భంగా యువరాజు ఇమ్రాన్ ఖాన్ దంపతులకు ఖరీదైన 'బల్గరి' నగల సెట్ ను బహుమతిగా అందజేశారు. ప్రభుత్వ ఖాజానాకు (తోషఖానా) కు అప్పగించకుండా ఇమ్రాన్ అతని భార్య బుష్రా సొంత ప్రయోజనం కోసం తక్కువ ధరకు విక్రయించినట్లు వచ్చిన ఆరోపణపై కేసు నమోదైంది. ఈ కేసును విచారించిన ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి షారుఖ్ అర్జుమంద్ ఈ సంచలన తీర్పు ప్రకటించారు. ప్రధాని హెూదా లో ఉంటూ నమ్మకద్రో హానికి పాల్పడినందుకు పాకిస్థాన్

మిగతా 2

### తొలి టీ20లో లంకపై టీమిండియా గెలుపు

- ▶▶ 8 వికెట్ల తేడాతో లంక చిత్తు
- ▶▶ అర్ధ సెంచరీతో అదరగొట్టిన జెమీమా రోడ్రిగ్స్
- ▶▶ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో టీమిండియా

**విశాఖపట్నం (మనసులో మాట):** విశాఖపట్నం వేదికగా శ్రీలంకతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో భారత మహిళల జట్టు ఘన విజయం సాధించింది. జెమీమా రోడ్రిగ్స్ (69 నాటౌట్) అద్భుత అర్ధ సెంచరీతో చెలరేగడంతో, టీమిండియా 8 వికెట్ల తేడాతో సునాయాసంగా గెలుపొందింది. ఇంకా ఐదు ఓవర్లకు పైగా మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యం సంపాదించింది. అంతకుముందు, టాస్ గెలిచిన భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్



మిగతా 2




### వీసా పై నియంత్రణ మాదే

**అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో**

**ఇంటర్నెట్ డెస్క్ :** అమెరికా వలస విధానాల్లో పెనుమార్పులు వస్తున్నాయి. గత కొంత కాలంగా వీసా నిబంధనలను కఠినతరం చేస్తూ వస్తున్న అమెరికా ప్రభుత్వం, తాజాగా తన సార్వభౌమత్వాన్ని చాటుతూ కీలక వ్యాఖ్యలు చేసింది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో వీసా జారీ, రద్దు ప్రక్రియలపై స్పష్టతనిస్తూ.. వీసా అనేది ఎవరూ హక్కుగా భావించకూడదని.. అది కేవలం ఒక ప్రత్యేక అనుమతి మాత్రమేనని స్పష్టం చేశారు. వీసాపై పూర్తి నియంత్రణ మాదే.. ఒక సార్వభౌమ దేశంగా అమెరికాలోకి ఎవరు ప్రవేశించాలి? ఎంతకాలం నివసించాలి అనే అంశాలపై తమకు పూర్తి నియంత్రణ ఉంటుందని రూబియో

మిగతా 2

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఏం..పీకుతావ్..!!

మీరందరూ కలిసి వచ్చినా నా వెంట్రుక కూడా పీకలేరు.. కేసు పెడితే పెట్టుకో.. నువ్వు ఏమి పీకలేవు, అధికారంలో ఉండి ఏం పీకలేదు ఇప్పుడేం పీకుతావ్, జైలులో పెట్టి ఏం పీకారు.., కాంట్రాక్టర్లను బెదిరిస్తావా..బొచ్చుకూడా పీకలేవు.. ఇటువంటి మాటలు సుమారు మూడు నాలుగేళ్లుగా రాజకీయ పార్టీలకు చెందిన ప్రధాన నాయకుల నోటి నుండి రావడం తరచుగా వింటున్నాం. ఒకప్పుడు రాజకీయ నేతల మాటలు ఎంతో హుందాగా ఉండేవి. పదిమంది వింటున్నారు అనే స్పృహతో.. ఎంతో జాగ్రత్తగా ఆచితూచి మాట్లాడేవారు. కొందరు మీడియా ముందు మాట్లాడడానికి ఏది మాట్లాడితే ఏమవుతుందోనని భయపడేవారు. సినిమా ప్రభావమో.. లేక నేటి తరం రాజకీయ నాయకుల నోటిదురుసు తోనో గాని ప్రజలకు ఏం పీకుతావ్ అనే మాట సర్వసాధారణ మాట గా వినిపిస్తుంది. మహిళా నాయకులు ప్రక్కన ఉన్నారనే ధ్యాస కూడా లేకపోవడం దారుణం. మొదలు పెట్టింది వైసీపీ నాయకులు అయితే కూటమి నేతలు దాన్ని కొనసాగించడం మంచిది కాదు. ప్రతిపక్షానికి కూడా పనికిరాదనుకుని భావిస్తున్న జగన్ ను కూటమి నాయకులు వదిలేయకుండా ఎదురుదాడికి దిగడం వలన వారికే ఎక్కువ నష్టం కలుగుతోంది. ఏ భాష ఐతే మంచిది కాదని గత వైసీపీ నాయకులను ఇదే కూటమి నేతలు ప్రజలు ముందు ఎండగట్టారో.. అధికారం చేపట్టాక మళ్ళీ వీరు అదే మాటలు మాట్లాడడం ఎంతవరకు సమంజసం. కేవలం కొంతమంది నేతల నోటి దురుసు తోనే భారీగా నష్టపోయిన వైసీపీ గత ఎన్నికల్లో 11కు పడిపోయింది అనే ఆరోపణలు ఉన్నాయి. ఎవరి రాజకీయం వారు చేసుకోవచ్చు. తప్పులేదు. కానీ ప్రజలు వింటున్నారు.. వారికి ఇది సమంజసంగా ఉంటుందో లేదో తెలుసుకోవాలి కదా..! అధికారం ఉందని విర్రవీగితే గత వైసీపీ పరిస్థితి మళ్ళీ కూటమి కి వచ్చే అవకాశం లేకపోలేదు. నేతలు మాట్లాడేటప్పుడు కొంతమంది కార్యకర్తలు ఎదురుగా ఉండి చప్పట్లు కొట్టొచ్చు.. ఈలలు వేయవచ్చు గాక, ఎవరో రెచ్చగొట్టారని... రెచ్చిపోతే ఎవరికి నష్టం. రాజకీయాల్లో ఒక్కొక్కరిది ఒక్కో వ్యూహం. తను చెడింది కాకుండా అందరినీ చెడగొట్టినట్లు వాళ్లేదో మాట్లాడుకుంటే .. వారి సంస్కారం అది అని ప్రజలకు చెప్పిన మీరు .. కూడా రెచ్చిపోయి మాట్లాడితే వారికి మీకు తేడా ఏముంది..? . తప్పుడు మాటలు మాట్లాడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంది కదా..! ఆ దిశగా ఎందుకు ఆలోచించరు? రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశం కాగా సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఒకవిధంగా తమ తెలిసిన భాషలోనే .. బాటలోనే కూటమి నేతలు కూడా వచ్చేలా చేసుకుని జగన్ రాజకీయం తనచుట్టూ తిరిగేలా చేసుకున్నారని కూడా చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ముఖ్యం అని చెప్పే సదరు రాజకీయ నేతలు సమాజానికి ఇటువంటి మాటల ద్వారా ఏమి నేర్పుతున్నారు. ఆలోచించాలి.

**మనసులో మాట , (అమరావతి పొలిటికల్ బ్యూరో ) :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎగ్రసివ్ వ్యాఖ్యలతో రాజకీయ నేతల మధ్య రచ్చ రాజుకుంటోంది. చలికాలంలో హాట్ హాట్ వ్యాఖ్యలతో రాజకీయ వేడి మొదలైంది. ఇటీవల మెడికల్ కళాశాలల విషయంలో వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని సృష్టిస్తున్నాయి. పిపిపి విధానమే లోపభూయిష్టమన్నారు. మేము అధికారంలోకి వస్తే కాంట్రాక్టును రద్దు చేయడంతో పాటు, బాద్యులను అరెస్టు చేయాల్సి వస్తుందని హెచ్చరిక చేశారు. దీంతో కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మెడికల్ కళాశాలల వ్యవహారంలో డిఫెన్సులో ఉన్న కూటమి ప్రభుత్వం ఇక నుంచి దూకుడుగా వెళ్ళాలని నిర్ణయం తీసుకున్నట్లు గా కనిపిస్తోంది. కూటమి నేతలు ఒక్కొక్కరుగా మాటల తూటాలు పేల్చుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జగన్ వ్యాఖ్యలను తప్పుపడుతూనే రాష్ట్ర అభివృద్ధికి జగన్ ఆటకంగా మారారని వ్యాఖ్యానించారు. చంద్రబాబు వ్యాఖ్యలు ఈ వవిధంగా ఉంటే పవన్ కళ్యాణ్, నారాలోకేష్, సత్యకుమార్ వ్యాఖ్యలు మరో విధంగా ఉన్నాయి. మాస్ రాజకీయాలకు నాయకుడుగా ఉన్న వైసిపి అధినేత జగన్ వాడిన భాషనే వీరు కూడా వాడుతున్నారు. ఈవిషయంలో ఒక అడుగు ముందుకేసిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ఘాటుగా మాట్లాడారు. రాష్ట్రంలో పరిస్థితి భిన్నంగా మారుతోందని చెపుతూనే కొందరు నాయకులు పిపిప విధానంలో కాంట్రాక్టర్లను అరెస్టు చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. అయితే ఆ బెదిరింపులకు బెదిరేది లేదన్నారు. ఐదేళ్ళు అధికారంలో ఉంటేనే మమ్మల్ని 'ఏం పేకలేకపోయావ్' ఇప్పుడు నన్ను ఏం చేస్తావ్..ఇలాంటి చర్యలకు దిగితే ఉత్తర ప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాద్ ట్రీట్మెంట్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. అంతదాగా తెచ్చుకోవద్దని హితవు పలికారు. మరో సభలో టిడిపి జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ కూడా ఇదే వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును అరెస్టు చేసి 53 రోజులు జైల్లో పెట్టి ఏం పీకావ్..అంటూ వ్యాఖ్యానించారు. రానున్న రోజులలో రెడ్ బుక్ లో ఒక్కొక్క పేజి తీస్తామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే రెడ్ బుక్‌లో మూడు పేజీలు మాత్రమే అయ్యాయని..త్వరలోనే మరి కొన్ని పేజీలు తీస్తామని.. తొందర పడాల్సిన అవసరం లేదని చెప్పుతూ వైసిపి నేతలకు హెచ్చరిక చేశారు. ఇదిలావుండగా, కూటమి భాగస్వామి అయిన బీజేపి నేత, మంత్రి సత్యకుమార్ సైతం ఇదే వ్యాఖ్యలు చేశారు. జగన్ అధికారంలోకి వస్తే కాంట్రాక్టర్ల ను అరెస్టు చేస్తామని చెపుతున్నారన్నారు. భవిష్యత్తులో ఆయన అధికారంలోకి వచ్చేదిలేదు..అయినా ఆ శాఖకు మంత్రిగా నేనున్నాను..నన్ను జైలు లో వేయండి. నా వెంట్రుక కూడా పీకలేరని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇలా మూడు పార్టీలకు చెందిన కూటమి నేతలు వేదిక ఏద్కైనా ఒకే మాట అనడం చూస్తుంటే కూటమి నేతలు సంయుక్తంగా మాట్లాడుకుని ఒకే మాట మాట్లడినట్లుగా కనిపిస్తోంది. అయితే అధికారంలో ఉన్న నేతలు ఏగ్రసివ్‌గా అన్ పార్లమెంట్ మాటలు మాట్లాడితే రానున్న రోజులలో ప్రజాబాహుళ్యంలోకి ఈ మాటలు వెళితే ఎవరికి నష్టం అన్న కోణంలో చర్చ జరుగుతోంది. గతంలో వైసిపి నేతలు కూడా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రజలు వారిని ఎక్కడ కూర్చోబెట్టాలో అక్కడ కూర్చోబెట్టారు. ఇలాంటి వ్యాఖ్యలు తెలంగాణా,ఉత్తర ప్రదేశ్‌లాంటి రాష్ట్రాలలో ఏగ్రసివ్ రాజకీయాలు పనిచేస్తాయి. ఒక విధాన పరమైన రాజకీయాలు చేసే ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి వ్యాఖ్యలు పార్టీలకు నష్టం కలగజేస్తాయన్న భావన రాజకీయ విశ్లేషకులలో వ్యక్తమవుతోంది. సీనియర్ జర్నలిస్ట్ లు కూడా ఈ ధోరణి అధికారపార్టీలకే నష్టం కలిగిస్తుందని వ్యాఖ్యానిస్తున్నారు.
మొత్తం మీద జగన్ వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని సృష్టిస్తే , కూటమి నేతల వ్యాఖ్యలు రాజకీయ సమీకరణాలు మార్చే విధంగా ఉన్నాయి. చూడాలి భవిష్యత్ రాజకీయాలు ఏ మలుపులు తిరుగుతాయో..

కోర్టులో జరిగే విచారణ సామాన్యునికి సైతం

# అర్థం కావాలి

మొదటి పేజి తరువాయి...అనేక దేశాల రాజ్యాంగాల కంటే ఉత్తమ లక్షణాలను కలిగి ఉందన్నారు. న్యాయ వ్యవస్థలో ప్రతి అంశంలో రాజ్యాంగం నిర్దేశించిన సూత్రాలకు అనుగుణంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. క్లిష్టమైన పరిస్థితుల్లోనూ ప్రశాంతంగా, స్థైర్యంగా ఉండాలని సూచించారు. రాజ్యాంగంలో జిల్లా న్యాయ వ్యవస్థకు ఉత్తమ స్థానం కల్పించడం జరిగిందన్నారు. ఉత్తమ న్యాయం అందించడమే న్యాయ వ్యవస్థ ప్రధాన విధిగా గుర్తించాలని సూచించారు. సామాన్యునికి న్యాయం చేరువ కావడానికి న్యాయ వ్యవస్థ పనితీరు మీద ఆధారపడి ఉంటుందని అన్నారు. న్యాయ స్థానంలో జరిగే విచారణ సామాన్యునికి సైతం అర్థం కావాలని, అప్పుడే న్యాయ వ్యవస్థపై విశ్వాసం, నమ్మకం పెరుగుతుందని చెప్పారు. న్యాయ వ్యవస్థ చట్టానికి, గౌరవానికి వారధిగా పనిచేయాలని అందుకు న్యాయ మూర్తులుగా విలువలు, బాధ్యతలు పాటించాలని, మంచి క్రమ శిక్షణ, న్యాయ పరిజ్ఞానం కలిగి ఉండాలని ఉద్బోధించారు. పోటీ తత్వంలో విజయం సాధించే దిశగా ప్రతి న్యాయ మూర్తి తయారు కావాలని, రోజు రోజుకు పరిజ్ఞానం పెంపొందించుకోవాలని అన్నారు. రాజ్యాంగ విలువలు కాపాడటం ఒకటే విధులలో భాగం కాదని, ప్రతి అంశాన్ని స్పృశించడం ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుత విధులు నిర్వహణతోపాటు పాత రికార్డులు చదవడం ద్వారాను అపారమైన అవగాహన కలుగుతుందని అన్నారు. తీర్పులు ఇవ్వడం ఒక్కటే న్యాయ వ్యవస్థ ప్రక్రియ కాదని, ఆ తీర్పులో నిబద్ధత ఉండాలన్నారు. తీర్పు ఇవ్వడంలో న్యాయమూర్తి ప్రవర్తన అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. రాజ్యాంగం సూచించిన మార్గదర్శకాలలో శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, కార్యనిర్వహణ వ్యవస్థ
నడవాలని, అది కేవలం న్యాయపరమైన డాక్యుమెంట్ మాత్రమే కాదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. ఇందులో జిల్లా న్యాయ వ్యవస్థకు సముచిత స్థానం ఉందని, ప్రతి వ్యక్తి మొదటగా జిల్లా న్యాయ వ్యవస్థ వద్దకు మాత్రమే వస్తారని అన్నారు. అనేక తీర్పులు పౌరుల నమ్మకం, విశ్వాసం చూరగొన్నాయని న్యాయమూర్తి చెప్పారు. కేసుల విచారణ చాలా దశల్లో జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల హక్కులు కాపాడాలని, సాంకేతికత ఎంత వచ్చినప్పటికీ న్యాయం అనేది మానవతా దృక్పథంపై ఆధారపడిందని అన్నారు. అత్యుత్తమ తీర్పులు (ల్యాండ్ మార్క్ జడ్జిమెంట్) ఇవ్వడం ఒక్కటే పనితీరుకు నిదర్శనం కాదని, రోజువారి వ్యవహారాలను నిబద్ధతతో, పౌరుల నమ్మకం మేరకు పరిష్కరించడంలో ఉన్న సంతృప్తి గొప్పదని వివరించారు. ఇచ్చే తీర్పులు ప్రజలను ఆకర్షించక పోవచ్చని, కానీ ఒక వ్యక్తికి గొప్ప ఉపశమనం కలిగించవచ్చని అన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ న్యాయ మూర్తి ప్రశాంతత, నిగ్రహం, ఓపిక, స్థైర్యంతో వ్యవహరించాలని అప్పుడే నిజాయితీ, నిష్పక్షపాత తీర్పులు ఇవ్వగలరని అన్నారు. కొన్ని సమయాల్లో క్లిష్టతరమైన, అతివిశ్వాసంతో కూడిన సాక్ష్యాలు విచారణలో రావచ్చని తెలిపారు. తీర్పులు ఇవ్వడం అంటే వివాదాలను పరిష్కరించడం మాత్రమే కాదని.. న్యాయానికి ఒక మంచి రూపు ఇవ్వడమని అభిప్రాయపడ్డారు. మంచి తీర్పులు ఇచ్చుటకు ఏమి చేయాలో స్పష్టమైన ప్రణాళిక, అవగాహన ఉండాలని ఎటువంటి పరిస్థితుల్లోనే ఆధరాబాధరా తీర్పులు ఇవ్వరాదని చెప్పారు. కనిపించేవి, కనిపించని అనేక కారకాలు ఉండే అవకాశాలు ఉంటాయని అటువంటి సమయంలో కష్టమైన వైఖరితో ఉండాలని చెప్పారు.
రాజ్యాంగం ప్రతి వ్యక్తి నిజ జీవితంలో ప్రతిరోజు చేపట్టాల్సిన అంశాలను పొందుపరచడం జరిగిందని వాటిని ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో అమలు చేసి వారి పాత్రలో కీలకం కావాలని అన్నారు. రాజ్యాంగం ప్రతిక్షణం మా ఒక మంచి మార్గదర్శిగా ఉండాలని, న్యాయమూర్తిగా ప్రమాణం స్వీకారం చేసే రోజున చేసిన ప్రమాణం గుర్తుపెట్టుకోవాలని ఆయన సూచించారు. అన్నిటికంటే మనస్సాక్షి ఎంతో ముఖ్యమైనదని అభిప్రాయం వ్యక్తం చేశారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర జ్యుడిషియల్ అకాడమీ పాట్రన్ ఆఫ్ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ జిల్లా న్యాయవ్యవస్థ న్యాయవ్యవస్థలోకే ముఖ్యమైనదని అన్నారు. జీవించే హక్కు కలిగి ఉండడం అంటే వ్యక్తి జీవించడం ఒకటే కాదని, మంచి జీవనాన్ని గడిపే హక్కు కలిగి ఉండటం అని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థ పనితీరులో ఏమాత్రం అశ్రద్ధ ఉన్న అధికరణ 14,15 ప్రకారం న్యాయాన్ని సక్రమంగా వెలువరించడం
సాధ్యం కాదని అన్నారు. రాజీలేని న్యాయ వ్యవస్థను నిర్వహించడంలో ప్రతి ఒక్కరూ ప్రముఖ పాత్ర పోషించాలని కోరారు. రాజ్యాంగాన్ని సక్రమంగా పరిరక్షించుకోవడమే రాజ్యాంగానికి ఇచ్చిన విలువ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి, జ్యుడిషియల్ అకాడమీ బోర్డు ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షులు జస్టిస్ రవినాథ్ తిల్హారి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి వ్యక్తికి పౌర హక్కులు ఇచ్చిందన్నారు. వీటిని జిల్లా న్యాయ వ్యవస్థ పటిష్టంగా రక్షణ కల్పించాలన్నారు. మహిళలు, చిన్నారులు పై వచ్చే వివాదాలు చాలా మేరకు సున్నితమైనవని సరైన ప్రక్రియ ద్వారా పరిష్కరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలోనే స్పష్టమైన విధానాన్ని అవలంబించడం ద్వారా కేసుల పరిష్కారంలో రాజ్యాంగ మార్గదర్శకాల మేరకు చేయవచ్చని చెప్పారు. రాజ్యాంగ పీఠికలో ప్రతి పౌరునికి ఆర్థిక, సామాజిక, సౌభ్రాతృత్వం వంటి అంశాలను కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హై కోర్టు న్యాయమూర్తులు, జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ చింతలపూడి పురుషోత్తం కుమార్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తులు, రాష్ట్రంలో వివిధ జిల్లాలో పనిచేస్తున్న న్యాయ అధికారులు పాల్గొన్నారు.



## 'బిగ్‌బాస్' సీజన్ 9 విజేతగా పడాల కళ్యాణ్

మొదటి పేజి తరువాయి... 9 ఫస్ట్ ఫైనలిస్ట్ అయిన కళ్యాణ్ ఇప్పుడు విన్నర్‌గా నిలిచి సరికొత్త చరిత్ర సృష్టించాడు.
దాదాపు 15 వారాల పాటు సాగిన ఈ రసవత్తర పోరులో ఎంతో మంది కంటెస్టెంట్లు వచ్చి వెళ్లగా.. చివరికి ఐదుగురు మాత్రమే విజేత రేసులో నిలిచారు. కింగ్ నాగార్జున తనదైన శైలిలో నడిపించిన ఈ సీజన్, ఈసారి ఎన్నడూ లేనంత ఎమోషనల్ అప్స్ అండ్ డౌన్స్‌తో ప్రేక్షకులను కట్టిపడేసింది. టాప్ 5 ఫైనలిస్ట్‌గా సంజన గల్రానీ ఎలిమినేట్ అయింది. హీరో శ్రీకాంత్ ద్వారా సంజనను ఎలిమినేట్ చేయించారు. బిగ్ బాస్ స్టేజీ మీదకు నవీన్ పోలిశెట్టి, మీనాక్షి చౌదరి ఎంట్రీ ఇచ్చారు. వారి దగ్గరికి రోబో డాగ్ రోగ్‌ను తీసుకొచ్చారు నాగార్జున. టాప్ 4లో ఒకరిని ఎలిమినేట్ చేసేందుకు నవీన్ పోలిశెట్టికి సహాయంగా హౌజ్‌లోకి రోబో డాగ్‌ను పంపించారు ఇద్దరు జబర్దస్త్ ఇమ్మాన్యూయెల్‌ను ఎలిమినేట్ చేసి తీసుకొచ్చారు. ఆర్మీ సోల్జర్‌గా, సామాన్యుల కోటాలో అడుగుపెట్టిన కల్యాణ్.. తన నిజాయితీతో కోట్లాది మంది మనసు గెలుచుకున్నారు. హౌజ్‌లోకి రవితేజ సిల్వర్ సూట్‌కేస్‌తో ఎంట్రీ ఇచ్చాడు. 15 లక్షలు డీమాన్ పవన్ ఎలిమినేట్ అయ్యాడు. అయితే, డబ్బు తీసుకోకుంటే టాప్ 3గా పవన్ ఉత్త చేతులతో ఎలిమినేట్ అయ్యేవాడు. రవితేజ రూపంలో పవన్‌కు అదృష్టం వరించింది.
డీమాన్ పవన్ రూ. 15 లక్షల సూట్‌కేస్ తీసుకోవడం బిగ్ బాస్ ప్రైజ్ మనీ తగ్గిపోయిందని హోస్ట్ నాగార్జున తెలిపారు. ఇప్పుడు బిగ్ బాస్ టైటిల్ విన్నర్‌కు వచ్చేది కేవలం రూ. 35 లక్షలు మాత్రమే అని చెప్పారు.

## తిరుమల కొండలలో దివ్య ఔషధ వనం

మొదటి పేజి తరువాయి...ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అరుదైన, అంతరించిపోతున్న ఔషధ మొక్కలకు నిలయంగా ఉన్న శేషాచలం అడవులకు జీవనాడిగా దివ్య ఔషధ వనాన్ని ఏర్పాటు చేసేందుకు టీటీడీ సంకల్పించింది. ఔషధ మొక్కలను సంరక్షిస్తూ, ప్రజలకు పరిచయం చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. తద్వారా పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ లక్ష్యాలకు దివ్య ఔషధ వనం తోడ్పడనుంది. దక్షిణ భారతదేశంలోనే ఈ తరహాలో రూపొందనున్న ఈ ఔషధ వనం భక్తులు, పరిశోధకులు, విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. టీటీడీ ఏర్పాటు చేయనున్న దివ్య ఔషధ వనంలో దేహ చికిత్స వనం, సుగంధ వనం, పవిత్ర వనం, ప్రసాద వనం, పూజా ద్రవ్య వనం, జీవరాశి వనం, కల్పవృక్ష ధామం, ఔషధ కుండ్, మూలికా వనం, ఋతు వనం, విశిష్ట వృక్ష వనం, ఔషధ మొక్కలు వంటి 13 రకాల ప్రత్యేక థీమ్ ఆధారిత విభాగాలు ఏర్పాటు చేయనున్నారు. ఇవి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించడమే కాకుండా.. ఔషధ విజ్ఞానం, ప్రకృతిపై అవగాహనను పెంపొందించనున్నాయి. తిరుమలలోని జీఎన్సీ టోల్ గేట్ కు సమీపంలో దిగువ, ఎగువ ఘాట్ రోడ్లకు మధ్యలో ఉన్న 3.90 ఎకరాల స్థలంలో ఈ దివ్య ఔషధ వనం అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. వచ్చే నెలలో పనులు ప్రారంభించి మొక్కలను పెంచి, భక్తుల సందర్శనకు వీలుగా పార్కింగ్, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి వచ్చే ఏడాది చివరి నాటికి పూర్తిస్థాయిలో ఔషధ వనాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. రూ.4.25 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టుకు టీటీడీ ఆమోదం తెలిపింది

# సంస్థాగత బలోపేతంపై టీడీపీ దృష్టి

**25 లోక్‌సభ నియోజకవర్గాలకు కొత్త సారథుల నియామకం**

**అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం - అధికారికంగా ప్రకటించిన తెలుగుదేశం పార్టీ**

**అమరావతి (మనసులో మాట):** తెలుగుదేశం పార్టీ సంస్థాగత బలోపేతంపై దృష్టి సారించి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 25 లోక్‌సభ నియోజకవర్గాలకు కొత్త సారథులను ప్రకటించింది. గత కొంతకాలంగా ఈ నియామకాల కోసం పార్టీలోని సీనియర్ నేతలు, కార్యకర్తలు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఆ నిరీక్షణకు తెరదించుతూ పార్టీ అధిష్టానం జిల్లా అధ్యక్షులతో పాటు ప్రధాన కార్యదర్శుల జాబితాను అధికారికంగా విడుదల చేసింది. ఈ నియామకాల్లో టీడీపీ అధిష్టానం సామాజిక సమతుల్యతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. మొత్తం 25 నియోజకవర్గాల అధ్యక్ష పదవుల్లో బీసీలకు 8, ఓసీలకు 11, ఎస్సీలకు 4, ఎస్టీలకు 1, మైనార్టీలకు 1 స్థానాన్ని కేటాయించి అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించింది.
ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం అధ్యక్షుడిగా మోదవలస రమేశ్, ప్రధాన కార్యదర్శిగా పీరికట్ల విఠల్ రావు నియామకమయ్యారు. అరకు నియోజకవర్గానికి మోజోరు తేజోవతి అధ్యక్షురాలిగా ఎంపిక కాగా, విజయనగరానికి కిమిడి నాగార్జున, విశాఖపట్నానికి చోడే వెంకట పట్టాభిరాం బాధ్యతలు చేపట్టనున్నారు. గోదావరి జిల్లాల్లో కాకినాడకు జ్యోతుల నవీన్, అమలాపురానికి గుత్తుల సాయి, రాజమండ్రికి బొడ్డు వెంకట రమణ చౌదరి సారథ్యం వహించనున్నారు. అలాగే ఏలూరు బాధ్యతలను బడేటి రాధాకృష్ణకు, నర్సాపురం బాధ్యతలను మంతెన రామరాజుకు అప్పగించారు. విజయవాడ లోక్‌సభ అధ్యక్షురాలిగా గద్దె అనురాధ, మచిలీపట్నానికి వీరంకి గురుమూర్తి ఎంపికయ్యారు. గుంటూరు అధ్యక్షుడిగా పిల్లి మాణిక్యరావు, నర్సరావుపేటకు షేక్ జానే సైదా, బాపట్లకు సలగల రాజశేఖర్ బాబులను నియమించారు. ఇక దక్షిణ కోస్తాలో ఒంగోలు అధ్యక్షుడిగా ఉగ్ర నరసింహా రెడ్డి, నెల్లూరుకు బీద రవిచంద్ర బాధ్యతలు నిర్వర్తించనున్నారు. రాయలసీమ ప్రాంతంలో కూడా కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. తిరుపతి లోక్‌సభ అధ్యక్షురాలిగా పనబాక లక్ష్మి, చిత్తూరుకు షణ్ముగ రెడ్డి, రాజంపేటకు సుగవాసి ప్రసాద్ బాబు నియమితులయ్యారు. కడప బాధ్యతలను చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డికి అప్పగించగా, అనంతపురానికి పూల నాగరాజు, హిందూపూర్‌కు ఎం.ఎస్. రాజు అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా గుడిశె కృష్ణమ్మ, నంద్యాలకు గౌరు చరితారెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియామకాల ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేయాలని, రాబోయే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవాలని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నేతలకు దిశానిర్దేశం చేశారు. చాలా కాలంగా పదవుల కోసం వేచి చూస్తున్న నేతలకు ఈ ప్రకటన కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది.

## జగన్ జన్మదిన వేడుకలు పార్టీకి పండగ రోజు

# జగన్ గొప్ప పాలన అందించారు

- **జనం తలరాతలు మార్చే పాలన అందించిన గొప్ప నాయకుల్లో వైఎస్సార్ తర్వాత జగన్ గుర్తొస్తారు**
- **వైసీపీ ఓడిపోయినా జగన్‌కు ఏ మాత్రం ప్రజాదరణ తగ్గలేదు - వైసీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి**
- **తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు**

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జనం తలరాతలు మార్చే గొప్ప పాలన అందించారని వైసీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయినా జగన్‌కు ఏ మాత్రం ప్రజాదరణ తగ్గలేదని చెప్పుకొచ్చారు. ఈరోజు వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలను తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సజ్జల రామకృష్ణా రెడ్డి దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి జగన్ బర్త్ డే సందర్భంగా భారీ కేకును కట్ చేశారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. వేడుకల అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సజ్జల రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... కోట్లాది మంది తెలుగు ప్రజల ఆరాధ్య నాయకులు జగన్ జన్మదిన వేడుకలు పార్టీకి పండగ రోజు అని అన్నారు. పార్టీ కార్యకర్తలు కాలర్ ఎగరేసి చెప్పుకునే గొప్ప లక్షణాలున్న నాయకుడు జగన్ అని చెప్పుకొచ్చారు. జగన్ వందేళ్లపాటు ఆయురారోగ్యాలతో ఉండాలని... రాష్ట్ర ప్రజలకే కాకుండా దేశ ప్రజలకు సేవ చేసే భాగ్యం ఇవ్వాలని కోరుకుంటున్నానని తెలిపారు. తమ పాలన ద్వారా జనం తలరాతలు మార్చే పాలన అందించిన గొప్ప నాయకుల్లో వైఎస్సార్ తర్వాత వైస్ జగన్ గుర్తొస్తారని అన్నారు. కూటమి ఏడాదిన్నర పాలన చూసిన తర్వాత ఏం కోల్పోయామో రాష్ట్ర ప్రజలు గుర్తించారని అన్నారు. ఐదు దశాబ్దాల్లో జరగాల్సిన అభివృద్దిని జగన్ ఐదేళ్లలో చేసి చూపించారని... అందుకే పార్టీ ఓడిపోయినా ఆయనకు ప్రజాదరణ ఏమాత్రం తగ్గలేదని అన్నారు. జగన్ పాలనలో నిస్వార్థంగా సేవలందించారని... ఆ ఫలితంగానే ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ప్రజల సమస్యలే అజెండాగా పాలన అందించారని చెప్పారు. "ప్రతి కుటుంబం తన కుటుంబంగా భావించి అందరూ బాగుండాలని కోరుకున్నారు కాబట్టే జయాపజయాలతో సంబంధం లేకుండా ఆయన్ను ప్రజలు ఆరాధిస్తున్నారు. పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి ఎన్నో అవరోధాలు, ఓటములు పలకరించినా చెక్కుచెదరని చిరునవ్వుతో ప్రజల ఆకాంక్షల సాధనే ఎజెండాగా వైఎస్ జగన్ నాయకత్వంలో వైసీపీ పోరాటాల చేస్తూ వస్తోంది. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేయాలని చూడలేదు. అధికారం ఇచ్చిన ప్రజల కోసం బాధ్యతగా పనిచేసి ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి చూపించిన నాయకులు దేశంలో వైఎస్ జగన్ తప్ప ఇంకొకరు ఉండరని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. చేసేదే చెప్తాం.. చెప్పినవన్నీ చేస్తా అనేలా ముందుకుసాగారు. చెప్పినవే కాకుండా ఎన్నో చెప్పని హామీలు కూడా తన పాలనలో అమలు చేసి చూపించారు. పార్టీని క్రమశిక్షణతో నడుపుతూ వస్తున్నారు. అందుకే వైసీపీ ఏ కార్యక్రమం చేపట్టినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. వచ్చే ఎన్నికల నాటికి పునర్విభజన తర్వాత రాష్ట్రానికి 225 సీట్లు వస్తాయి. అప్పుడు 200లకు పైగా సీట్లు గెలిచి మళ్లీ అధికారాన్ని చేపట్టి నేడు తిరోగమనంలోకి వెళ్తున్న రాష్ట్రాన్ని మళ్లీ ముందుకు నడిపించే బాధ్యత జగన్ తీసుకుంటారని అశాభావం వ్యక్తం చేశారు.

## తొలి టీ20లో లంకపై టీమిండియా గెలుపు

మొదటి పేజి తరువాయి... ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 121 పరుగులు మాత్రమే చేయగలిగింది. లంక బ్యాటర్లలో విష్మి గుణరత్నే (39) టాప్ స్కోరర్‌గా నిలిచింది. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి, క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో శ్రీలంక పెద్ద స్కోరు చేయలేకపోయింది. దీప్తి శర్మ, క్రాంతి గౌడ్, శ్రీ చరణి తలో వికెట్ పడగొట్టారు.
122 పరుగుల సాధారణ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు స్మృతి మంధాన (25), షఫాలీ వర్మ (9) మంచి ఆరంభాన్ని ఇచ్చారు. అయితే, వారిద్దరూ ఔటైన తర్వాత, జెమీమా రోడ్రిగ్స్ ఇన్నింగ్స్‌ను ముందుండి నడిపించింది. కేవలం 44 బంతుల్లో 10 ఫోర్లతో 69 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. ఆమెకు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (15 నాటౌట్) చక్కటి సహకారం అందించడంతో, భారత్ 14.4 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. అద్భుత ఇన్నింగ్స్ ఆడిన జెమీమాకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. ఇక ఇరు జట్ల మధ్య రెండో టీ20 డిసెంబరు 23న ఇదే స్టేడియంలో జరగనుంది.

## వీసా పై నియంత్రణ మాదే

మొదటి పేజి తరువాయి... పేర్కొన్నారు. వీసాను కేవలం ఒక 'విజిటర్ స్టేటస్' గానే పరిగణించాలని ఆయన సూచించారు. వీసా ఎప్పుడైనా రద్దు కావచ్చు.. చాలా మంది వీసా పొందిన తర్వాత ఇక తమకు తిరుగులేదని భావిస్తుంటారు. అయితే రూబియో ఈ విషయంలో హెచ్చరికలు జారీ చేశారు. వీసా మంజూరు చేసిన తర్వాత కూడా ప్రభుత్వం ఎప్పుడైనా దానిని రద్దు చేసే అధికారం కలిగి ఉంటుంది. ఏ ఉద్దేశంతో వీసా తీసుకున్నారో దానికి భిన్నంగా వ్యవహరిస్తే తక్షణమే రద్దు చేస్తారు. స్థానిక చట్టాలను అతిక్రమించినా.. లేదా జాతీయ భద్రతకు ముప్పుగా పరిణమించినా వీసా చెల్లకుండా పోతుంది. జాతీయ భద్రతకు పెద్దపీట అమెరికా జాతీయ భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ కఠిన వైఖరి అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. వీసా వ్యవస్థ పవిత్రతను కాపాడటం.. అర్హులైన వారికే అవకాశం కల్పించడం ఈ చర్యల వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. వీసాదారుల బాధ్యత అమెరికాలో ప్రవేశించడం ఎంత ముఖ్యమో అక్కడి చట్టాలను గౌరవిస్తూ బాధ్యతగా ఉండటం అంతే ముఖ్యమని రూబియో గుర్తు చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా వ్యవస్థను ప్రక్షాళన చేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అమెరికా విదేశాంగ మంత్రి చేసిన ఈ వ్యాఖ్యలు భారత్ సహా ఇతర దేశాల నుండి అమెరికా వెళ్లాలనుకునే వారిపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇకపై వీసా నిబంధనల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఏర్పడింది

## తెలంగాణలో 'సర్' షురూ..!

మొదటి పేజి తరువాయి... రవీంద్రభారతిలో బూత్ లెవల్ ఆఫీసర్ల సమావేశంలో ప్రసంగించిన సీఈసీ, రాష్ట్రవ్యాప్తంగా సర్ ప్రక్రియ సజావుగా, విజయవంతంగా జరిగేలా చూడాలని అధికారులకు చెప్పారు. సగటున తెలంగాణలోని ప్రతి బిఎల్వో సవరణ ప్రక్రియలో దాదాపు 930 మంది ఓటర్లను నిర్వహించాలని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.
బిహార్‌లో బీఎల్‌ఓలు ఎస్‌ఐఆర్‌ను విజయవంతంగా నిర్వహించి దేశానికి మార్గదర్శనం చేశారని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ చెప్పారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణ పరంగా తెలంగాణ దేశానికి ఒక ప్రమాణాన్ని ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'బీహార్‌లో నిర్వహించిన ఎస్‌ఐఆర్ ఎటువటి తప్పులు లేకుండా చేశాం. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు 7.5 కోట్ల ఓటర్లతో జాబితా విడుదల చేశాం. ఈ ప్రక్రియలో ఎటువంటి ఫిర్యాదులు నమోదు కాలేదు, రీపోలింగ్, రీకౌంటింగ్ గురించి కూడా ఎవరూ ఫిర్యాదు చేయలేదు. ఇందుకు కారణం బీఎల్‌ఓ సమర్థ పనితీరే కారణం.' అని ఎస్‌ఈసీ జ్ఞానేశ్ కుమార్ చెప్పారు.
బీఎల్‌ఓలు భారతదేశ ఎన్నికల వ్యవస్థకు వెన్నెముక అని ఎస్‌ఈసీ అన్నారు. ఎస్‌ఐఆర్ విజయం వారి శ్రద్ధ, సమగ్రతపై ఆధారపడి ఉంటుందని అభివర్ణించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం ఎలా పనిచేస్తుందో అర్థం చేసుకోవడానికి ప్రపంచ సమాజం చూస్తుందని, రాబోయే ఒక సంవత్సరంపాటు ఇంటర్నేషనల్ ఐడియా సంస్థకు కేంద్ర ఎన్నికల కమిషనరే నాయకత్వం వహించనున్నారని తెలిపారు.
సర్ సమయంలో చనిపోయిన వారి పేర్లు, డబుల్ ఓట్లు బయటపడతాయని జ్ఞానేశ్ కుమార్ వెల్లడించారు. అలాంటి లోపాల కోసం ఎస్‌ఐఆర్ అవసరమని చెప్పారు. దేశ రాజ్యాంగానికి అతిపెద్ద సైనికులు బూత్ లెవెల్ ఆఫీసర్లేనని ప్రశంసించారు.
ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో ఎస్‌ఐఆర్ కొనసాగుతుందని, భవిష్యత్తులో మిగతా రాష్ట్రాల్లో కూడా అమలు చేస్తామన్నారు. తెలంగాణలో ఎస్‌ఐఆర్‌ను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. పట్టణ ఓటర్ల ఉదాసీనత నగరాల్లో పోలింగ్ శాతం తగ్గడానికి ఒక ముఖ్య కారణంగా మిగిలిపోయిందని ఎస్‌ఈసీ అన్నారు. గ్రామీణ ఓటర్లు ఉత్సాహంగా బయటకు వచ్చి క్యూలలో నిలబడి ఓటేస్తున్నారన్నారు.

## పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ దంపతులకు 17 ఏళ్ల జైలు శిక్ష

మొదటి పేజి తరువాయి... పీనల్ కోడ్ సెక్షన్ 409 కింద 10 ఏళ్లు కఠిన శిక్ష, అవినీతి నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద 7 ఏళ్లు సాధారణ శిక్ష విధించారు. అంతేకాదు, మాజీ ప్రధాని దంపతులకు చెరో రూ.16.4 మిలియన్ జరిమానా కూడా విధించారు. ఈ తీర్పుతో ఇమ్రాన్ ఖాన్ మరో పదేళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేకుండా పోయింది. ఈ తీర్పును హై కోర్టులో సవాలు చేస్తామని ఇమ్రాన్ ఖాన్ తరుపు న్యాయవాది తెలిపారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
సోమవారం 22 డిసెంబర్ 2025


# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం - మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**బొండపల్లి, (విజయనగరం... మనసులోమాట) డిసెంబరు 21..** పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతీఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, పేదరిక నిర్మూలన మరియు ఎన్నారై సాధికారత సంబంధాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆయన బొండపల్లి మండలం గొట్లాం గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రంలో ఆయన స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కల వేసి ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని మంత్రి అన్నారు. ఇప్పటికే పోలియో దాదాపు నిర్మూలింపబడినప్పటికీ, ముందు జాగ్రత్తగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. జిల్లాలో సుమారు 2 లక్షల మందికి పోలియో చుక్కలను వేసేందుకు 1172 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఐదేళ్ల లోపు వయసున్న చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారి భవిష్యత్తును సురక్షితం చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని పేర్కొన్నారు. ఒక్క చిన్నారి కూడా ఈ చుక్కల కార్యక్రమానికి దూరం కాకూడదని, క్షేత్రస్థాయిలో అధికారులు మరియు ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి శతశాతం లక్ష్యాన్ని చేరుకోవాలని మంత్రి ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రేపటినుంచి ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలను వేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం ఏఎంసి ఛైర్మన్ పివివి గోపాలరాజు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, అదనపు డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కె.రాణి, ఐసిడిఎస్ సిడిపిఓ ఉమాభారతి, స్థానిక వైద్యాధికారి డాక్టర్ సత్యనారాయణ, స్థానిక నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో తల్లులు తమ చిన్నారులతో పాల్గొన్నారు.



## 5 ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

### - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

**విజయనగరం (మనసులోమాట) డిసెంబరు 21..** 'ఐదేళ్ల ఏళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలను వేయించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి కోరారు. స్థానిక కంటోన్మెంటు మున్సిపల్ పార్కులో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం ఆయన లాంఛనంగా ప్రారంభించి, పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు సుమారు 2 లక్షల మంది పిల్లలకోసం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికోసం జిల్లా వ్యాప్తంగా 1172 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. తొలిరోజు పోలింగ్ కేంద్రాల్లో చుక్కలను వేయడంతోపాటు, 22 నుంచి 23 వరకు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలను వేయడం జరుగుతుందని చెప్పారు. దీనికోసం 5000 మంది ఆరోగ్య కార్యకర్తలను గుర్తించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే 24వ తేదీన కూడా పట్టణ ప్రాంతాల్లో పోలియో చుక్కలను వేస్తారని తెలిపారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలు, మురికివాడలు, హైరిస్క్ ప్రాంతాలు, సంచార జాతుల పిల్లలకు పోలియో చుక్కలు వేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. పోలియో చుక్కలు వేసుకోవడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవని స్పష్టం చేశారు. అందువల్ల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలని కోరారు. దేశంలో ఇప్పటికే పోలియోను దాదాపు నిర్మూలించడం జరిగిందని, అయినప్పటికీ ముందు జాగ్రత్త చర్యగా పోలియో చుక్కలను వేయడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ జీవనరాణి, అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కె.రాణి, డిఐఓ డాక్టర్ అచ్యుతకుమారి, డిఎన్ఎంఓ డాక్టర్ అర్చనాదేవి, ఏరియా డాక్టర్ అశోక్‌కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కోటి నలబై లక్షలతో ఎన్టీఆర్ హాస్పెటల్ లో నిర్మించనున్న

# మూడు భవనాలకు శంఖుస్థాపన

### - ముఖ్య అతిదులుగా ఎంపీ సి.ఎం రమేష్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ





**అనకాపల్లి, డిసెంబర్ 21 (మనసు లో మాట):** అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా హాస్పిటల్ లో ఆదివారం ఆర్ హెచ్ఐ మిగ్నేసిత ఇండియా లిమిటెడ్ వారి సహకారంతో కోటీ 40 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న డి అడిక్షన్ సెంటర్, ఫీడింగ్ అండ్ వెయిటింగ్ హాల్, మార్చురీ రూమ్ బ్లాక్ లో మూడు భవనాల శంకుస్థాపన జరిగింది. ముఖ్యఅతిథిలుగా అనకాపల్లి ఎంపీ డాక్టర్ సిఎం రమేష్, మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ హాజరై శంఖుస్థాపన జరిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ నూతనంగా నిర్మించనున్న మూడు భవనాలకి కోటి నలభై లక్షల రూపాయల నిధులు ఇచ్చిన ఆర్ హెచ్ఐ మిగ్నేసిత ఇండియా లిమిటెడ్ కంపెనీ కి ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వంలో ఈ జిల్లా హాస్పిటల్ రూపురేఖలే మార్చాలని తలపెట్టిన కార్యక్రమాలు సక్సెస్ అయ్యాయన్నారు. ప్రధానంగా దీనికి దోహదపడ్డ అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఒక కొత్త సిటీ స్కాన్, తొమ్మిది పడకల డయాలసిస్ సెంటర్, కోటి 20 లక్షల రూపాయలతో బ్లడ్ ఫాస్మా సెంటర్ ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అలాగే కోటి 40 లక్షల రూపాయలతో హాస్పటల్ ఆధునికరణ చేయడానికి, దీంతో పాటు ఆరు ఆపరేషన్ థియేటర్స్ నవపాన్ కంపెనీ సహకారం తో 80 లక్షల రూపాయలతో మోడరన్ థియేటర్లు చేయడం జరిగిందన్నారు. ఎన్ టిపిసి నుంచి 48 లక్షల రూపాయలు కాంపౌండ్ కట్టడడం జరుగుతుందన్నారు. ఈ హాస్పిటల్ కి పిపా స్కాన్ ఒకటి శాంక్షన్ అయిందన్నారు. కాగా అత్యధికంగా నేచురల్ గా నార్మల్ డెలివరీలు ఈ హాస్పిటల్ జరగడానికి సహకరిస్తున్న డాక్టర్ల కు ధన్యవాదాలు తెలియజేశారు. ఇదిలావుంటే ఈ హాస్పిటల్ కి సంబంధించి అన్ని విభాగాల్లో కూడా డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ ఆస్పత్రికి 22 కోట్ల రూపాయల తో క్రిటికల్ ట్రామాకేర్ సెంటర కూడా శాంక్షన్ అయిందన్నారు. దీనికి సంబంధించి మిషన్స్ కి ఎనిమిది కోట్ల రూపాయల అవుతుందని,ఈ ట్రామాకేర్ సెంటర్ ని కేంద్రమంత్రి నడ్డా తో ఓపెనింగ్ చేయించేందుకు సహకారం చేయాలని ఎంపీ సీఎం రమేష్ ని కోరారు. 11 గ్రామాల కిడ్నీ పేషంట్లకి ఇక్కడే ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా హాస్పిటల్ స్థాయి కి తగ్గట్టు త్వరలోనే 200 పడకల హాస్పిటల్ ని 400 పడకల హాస్పిటల్ గా అయ్యే విధంగా చేయాలన్నా ఉద్దేశంతో ఉన్నామన్నారు. దీనికి అవసరమైన స్థలం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడిగామన్నారు. త్వరలోనే 400 పడకల హాస్పెటల్ గా తయారు చేసి రాష్ట్రంలోనే రోల్ మోడల్ హాస్పిటల్ గా తీర్చిదిద్దే అవసరం ఉందన్నారు. పరిశ్రమలకి చుట్టుపక్కల ఉన్న గ్రామాలను దత్తత తీసుకొని హాస్పిటల్స్ కి వైద్య, నీరు సదుపాయాలు కల్పించాలని సామాజిక పనులు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఆళ్ళ రామచంద్రరావు, తాడి శాంతికుమారి రామకృష్ణ,కూటమి నాయకులు పాల్గొన్నారు.



## పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, డిసెంబర్ 21 (మనసులో మాట)..** భవిష్యత్ తరాల ఆరోగ్య రక్ష కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని తల్లిదండ్రులందరూ వినియోగించుకోవాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. ఆదివారం నర్సీపట్నం ఎన్టీఆర్ ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్పీకర్ ప్రారంభించగా, వారి సతీమణి, కౌన్సిలర్ పద్మావతి చిన్నారులకు స్వయంగా చుక్కలు వేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 28,467 మంది (5 ఏళ్ల లోపు) చిన్నారులకు చుక్కలు వేయడమే లక్ష్యమని తెలిపారు. పోలియో చుక్కలు వందశాతం సురక్షితమని, ఎటువంటి అపోహలు లేకుండా తల్లిదండ్రులు తమ పిల్లలకు వేయించాలని సూచించారు. పనులు ఉన్నా అశ్రద్ధ చేయకుండా, రెండు చుక్కలు - జీవితాంతం రక్షణ అని గుర్తించి, దగ్గర్లోని కేంద్రాలకు వెళ్లి పిల్లలకు చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అనకాపల్లి భద్రత లో

# సరికొత్త మైలురాయి

- అత్యాధునిక సీసీటీవీ కంట్రోల్ రూమ్ - ఎంపీ డాక్టర్ సీ.ఎం.రమేష్ చే ప్రారంభం
- నేరాల నియంత్రణ, మహిళల భద్రత లక్ష్యంగా 80 కెమెరాలతో నిఘా వ్యవస్థ - ఎంపీ నిధులతో నిఘా నేత్రం
- పోలీసు శాఖ కు మహీంద్రా స్కార్పియో వాహనం పంపిణీ



**అనకాపల్లి, డిసెంబర్ 21 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణంలో నేరాల అదుపు, రోడ్డు ప్రమాదాల నివారణ మరియు మహిళల భద్రతే ధ్యేయంగా పోలీస్ శాఖ చేపట్టిన ఆధునీకరణ పనుల్లో మరో కీలక అడుగు పడింది. అనకాపల్లి పార్లమెంటు సభ్యులు డాక్టర్ సీ.ఎం.రమేష్ ఆదివారం అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎం.పీ లాడ్స్ నిధులతో ఏర్పాటు చేసిన అత్యాధునిక సీసీటీవీ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించారు. అనకాపల్లి పట్టణం లోని కీలక ప్రాంతాల్లో అమర్చిన 80 సీసీ కెమెరాలను ఈ కంట్రోల్ రూమ్ ద్వారా 24/7 పర్యవేక్షించనున్నారు.

?శాంతిభద్రతల పరిరక్షణ మరియు మహిళా భద్రత కోసం ఎంపీ సిఎం రమేష్ ప్రత్యేకంగా కేటాయించిన మహీంద్రా స్కార్పియో వాహనాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ జెండా ఊపి ప్రారంభించారు. నాగార్జున సిమెంట్స్ వారు సామాజిక బాధ్యతగా ( సిఎస్ఆర్) అందజేసిన 55 స్టాపర్ బోర్డులను ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం అందుబాటులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ?జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ సాంకేతికతను జోడించడం ద్వారా నేరాల అన్వేషణలో పోలీసులు మరింత వేగంగా స్పందించే అవకాశం ఉంటుందన్నారు. ఈ 80 సిసి కెమెరాల అనుసంధానం వల్ల ట్రాఫిక్ నియంత్రణతో పాటు 112 అత్యవసర సేవలను బాధితులకు త్వరితగతిన అందించగలమన్నారు. పోలీసు శాఖకు అండగా నిలుస్తున్న ఎంపీ కి మరియు నాగార్జున సిమెంట్స్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ?ఎంపీ డాక్టర్ సీ.ఎం.రమేష్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న అనకాపల్లి లో ప్రజల భద్రత మా ప్రథమ ప్రాధాన్యతన్నారు. టెక్నాలజీ సాయంతో పోలీసులు నేరాలను మరింత సమర్థవంతంగా అరికట్టాలన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగానికి ప్రజాప్రతినిధుల పరంగా పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎంపీ డాక్టర్ సిఎం రమేష్ స్పష్టం చేశారు.

?ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర,

?మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్,

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ ఈర్లె శ్రీరామూర్తి ,

బిజెపి నాయకులు పొన్నగంటి అప్పారావు, ఇతర ప్రజా ప్రతినిధులు,

?డిఎస్పీ ఎం.శ్రావణి, ఇన్స్పెక్టర్లు ప్రేమ్ కుమార్, వెంకటనారాయణ, అశోక్ కుమార్, స్వామినాయుడు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## వాడవాడలా విజయవంతంగా పల్స్ పోలియో



**ఎస్. రాయవరం డిశంబర్ 21,(మనసులో మాట):** మండలంలోని పెనుగొల్లు, సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. పెనుగొల్లు వైద్యాధికారిని డాక్టర్ హిమబిందుతోపాటు వైద్య సిబ్బంది పల్స్ పోలియో సందర్భంగా పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పలుగ్రామాల్లో పోలియో కార్యక్రమాన్ని స్థానిక నాయుకులు ప్రారంభించారు. ధర్మవరం లో సిపిఎంనాయుకుడు ఎం అప్పలరాజు పోలియో చుక్కలు వేసారు. తిమ్మాపురం లో జనసేన నాయుకుడు సేనాపతి బాబూరావు, రేవుపోలవరంలో టిడిపి యువనాయుకుడు కె. లోవరాజు, పెద్ద ఉప్పలంలో టిడిపినేత పి. గణేష్, ఎస్. రాయవరంలో సర్పంచ్ అప్పారావు లూ పోలియోచుక్కల కార్యక్రమం లో పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు పిల్లల ఆరోగ్యానికి భరోసా

### అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ



**అనకాపల్లి, డిసెంబర్ 21 (మనసులో మాట):** పోలియో చుక్కలు పిల్లల భవిష్యత్తుకు భద్రత, ఆరోగ్యానికి భరోసా అని అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లల వరకు పోలియో చుక్కలను తప్పక వేయించాలని పోలియో రహిత రాష్ట్రమే మన లక్ష్యం, మన అందరి బాధ్యత అంటూ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ భారత మరియు రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా హాస్పిటల్ నందు పల్స్ పోలియో కార్యక్రమానికి విచ్చేసి పల్స్ పోలియో చుక్కలు పసిపిల్లలకు మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎండీహెచ్వో, హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్లు, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు,నర్సలు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణానికి

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### - టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 21..** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా గాజువాక శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గాజువాకలోని పాత మున్సిపల్ ఆఫీసు సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చిన్నారుల ఆరోగ్య భద్రతే రాష్ట్ర భవిష్యత్తుకు పునాది అని పేర్కొంటూ, పోలియో వంటి వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజల సహకారం అత్యంత అవసరమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5 ఏళ్లలోపు ఉన్న 54 లక్షల మందికి పైగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసేలా వైద్యఆరోగ్య శాఖ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు పల్లా తెలిపారు. ఇంటింటికీ తిరిగి చుక్కలు వేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టారని, తల్లిదండ్రులు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన సూచించారు. పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ వర్కర్లు అంకితభావంతో పనిచేస్తున్నారని పల్లా గారు అభినందించారు. వారి సేవలు సమాజానికి ఎంతో విలువైనవని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య అధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చీడికాడ, డిసెంబరు 21, టమనసులో మాట..** మండల కేంద్ర మైన వైయస్సార్సీపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. చీడికాడ ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం చీడికాడు పిహెచ్ సి రోగులకు రొట్లు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండల వైసీపీ కన్వీనర్ రాజుబాబు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీ తరపున విజయకేతనం ఎగురవేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మ చీడికాడ గ్రామ శాఖ అధ్యక్ష లు పరవాడ మహేష్ వైస్ ఎంపీపీ స్వాతి కొండబాబు వైసిపి నాయకులు పరువాడ రామారావు గెంజి బాలాజీ యువకులు, వివిధ శాఖల అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పనిసరి రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు

**మునగపాక, డిసెంబర్ 21,** మనసులో మాట రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని తల్లిదండ్రులంతా వారి పిల్లలను సెంటర్లకు తీసుకువచ్చి పిల్లలందరుకు పోలియో చుక్కలు విధిగా వేయించాలని శ్రీనివాసరావు కోరారు. నూరు శాతం విజయవంతం చేయడానికి వైద్య సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మరాజుపేట మాజీ ఎంపీటీసీ సభ్యుడుసూరిశెట్టి రాము, తెలుగుదేశం సీనియర్ నేత బొడ్డేడ వెంకటరమణ వైద్య సిబ్బంది, అంగన్వాడి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలియో చుక్కలు తప్పనిసరి

### పోలియో చుక్కలు వేస్తున్న ఆడారి మంజు



మునగపాక, డిసెంబర్ 21, మనసులో మాట తల్లిదండ్రులంతా పిల్లల పట్ల ప్రత్యేక బాధ్యతతో పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు కోరారు. మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో పసుపులియో కార్యక్రమంలో ఆమె పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలువేయించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందితోపాటు మాజీ సర్పంచ్ సూరిశెట్టి రాము, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు బివి రమణ పలువురు పాల్గొన్నారు.

## బత్తుల తాతయ్య బాబుకు బీల స్రవంతి అభినందనలు



మునగపాక, డిసెంబర్ 21, మనసులో మాట జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గా మరోసారి ఎన్నికైన రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు కి శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు డైరెక్టర్ బీల స్రవంతిహృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తాతయ్య బాబు హయాంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రాబోవు స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం తో పాటు కూటమి ప్రభుత్వం సత్తా నిరూపించడం జరుగుతుందని ఆమె ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే తాతయ్య బాబుకు మరొకసారి అవకాశం కల్పించడం ఎంతో అభినందనీయమని అన్నారు.

## చెర్లోపాలెంలో పల్స్ పోలియో కార్యక్రమం




నాతవరం డిసెంబర్ 21(మనసులో మాట)నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన సూర్య చంద్ర ప్రారంభించారు. ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆశా, ఏఎన్ఎం పాల్గొన్నారు.

# సింహాద్రి అప్పన్న సన్నిధిలో జననేత జన్మదినోత్సవం



విజయనగరం (మనసులోమాట) డేసంబర్: 21:వై. స్. జగన్ జన్మదిన సందర్భంగా ఆదివారం సింహాద్రి ఆపన్న కు 381 గ్రాముల బంగారంతో కూడిన పగడాల హారం సమర్పణవై.యస్.జగన్ మోహన్ రెడ్డి పేరు మీద ప్రత్యేక పూజలు. భీమిలి నియోజకవర్గం,సింహాచలం. వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు భీమిలి నియోజకవర్గం, సింహాచలంలోని అప్పన్న సన్నిధిలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ , వై.యస్.ఆర్.సీపి జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను ) సతీమణి మజ్జి పుష్పాంజలి , నెల్లిమర్ల నియోజకవర్గం వై.యస్.ఆర్.సీపి.యువజన విభాగం అధ్యక్షుడు ప్రదీప్ నాయుడు , చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ఆదివారం సింహాచలం లోని సింహాద్రి అప్పన్నను దర్శించి, పట్టువస్త్రాలు సమర్పించి , ప్రత్యేక పూజలు చేసారు .అనంతరం స్వామి వారికి ఈ సందర్భంగా 381 గ్రాముల బంగారంతో కూడిన పగడాల హారం ను కుటుంబ సమేతంగా సమర్పించారు. అంతకు ముందు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అనంతరం వేదపండితుల ఆశీర్వాదం పొందారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండేదన్నారు . ప్రస్తుత ప్రభుత్వ పాలన అస్తవ్యస్థంగా ఉందన్నారు. అందువల్ల మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని త్వరలోనే ప్రజలుకు మంచి రోజులు వస్తాయన్నారు .ఈ కార్యక్రమం లో భీమిలి నియోజకవర్గ పరిధిలో పార్టీ ఎస్ ఈ సి మెంబర్లు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు, మండల మరియు డివిజన్ పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీ లు ,కార్పొరేటర్లు. జిల్లా, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల సభ్యులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, సోషల్ మీడియా కార్యకర్తలు, మహిళా ప్రజా ప్రతినిధులు, పార్టీనాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు స్థానిక ముఖ్య నాయకులు , ప్రజా ప్రతినిధులు , వైసిపి కార్య కర్తలు , చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు , వేలాది మంది ప్రజలు పాల్గొన్నారు .

# ఆదివాసీల పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

### పియస్ అజయ్ కుమార్ ని వెంటనే విడుదల చేయాలి - నిజనిర్ధారణ కమిటి డిమాండ్



**రోలుగుంట మనసులో మాట డిసెంబర్ 21..** అక్టోబర్ నెలలో అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం చటర్జిపురం గ్రామంలో జరిగిన సంఘటన పై ఈ రోజు 21-12- 2025 వ తేదీన ఆల్ ఇండియా లాయర్స్ అసోసషియేషన్ ఫర్ జస్టిస్ (ఐలాజ్), అఖిల భారత కిషన్ మహాసభ ల ఆధ్వర్యం లో రోలుగుంట మండలం, చటర్జిపురం గ్రా గదబ పీవీటిజీ వ్యవసాయ భూముల వద్దకు నిజనిర్ధారణ కమిటీ సందర్శించింది. తేదీ 20 -10- 2025న చటర్జీపురం గ్రామ ఆదివాసీలపై జరిగిన దాడి అనంతరం పరిణామాలపై బృందం విచారణ నిర్వహించింది. అఖిల భారత కిసాన్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి డి హరినాథ్, అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం( ఏఐఆర్ఎల్ఏ ) రాష్ట్ర సహాయ కార్యదర్శి కే జనార్ధన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మానుకొండ లచ్చబాబు, ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్(ఐలాజ్) రాష్ట్ర కార్యదర్శి బుగత శివ ఈ బృందంలో ఉన్నారు. వీరు ఆదివాసులు ఇల్లు, వ్యవసాయ భూములను సందర్శించి నిజం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 20 -10 -2025 వ తేదీన కొయ్యూరు జడ్పిటిసి వార నూకరాజు ఆధ్వర్యంలో కొంతమంది గుండాలు ఇక్కడ ఆదివాసి సాగు భూములు సమస్య కోర్టు పరిధిలో ఉన్నప్పటికి, సివిల్ వివాద భూముల్లోకి అక్రమంగా దౌర్జన్యంగా ప్రవేశించి విధ్వంసం సృష్టించినట్లు ఈ సందర్భంగా జరిగిన ఘర్షణ లో వార నూకరాజు మరణం అనంతరం ఈ సంఘటనకు ఎటువంటి సంబంధంలేని ఆదివాసీలు కేదారి రాజబాబు, నీలాపు అప్పలనాయుడు, నీలాపు లక్ష్మణరావు, నీలాపు దేముడు, నీలాపు ఎరకన్న, కేదారి రాజేశ్వరి, ఈదల రాజేశ్వరి, మార నూకరాజు మరియు వీరికి న్యాయ సహాయం అందించే న్యాయవాది పి. ఎస్ అజయ్ కుమార్ ని అక్రమంగా అరెస్టు చేసి హత్య కేసులో ఇరికించినట్లు స్పష్టమైనది.తరతరాల నుండి వివాద భూమి ఆదివాసీల సాగులో ఉండి వారి అనుభవ హక్కు బుక్కాన్ని రెవెన్యూ అధికారులు నిర్ధారించిన పలు దస్త్రాలను ఈ సందర్భంగా ఆదివాసీలు నిర్ధారణ బృందానికి అందజేశారు. అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకున్న గిరిజనేతరులు ఈ భూములను అక్రమంగా ఆక్రమించాలనే దురుద్దేశంతో గిరిజనుల పైన దాడికి, గిరిజనుడైన వార నూకరాజుని అడ్డం పెట్టుకొని చటర్జిపురం ఆదివాసీలు పై పలు దఫాలు దాడులకు పాల్పడడాన్ని దానిపై పోలీసు కేసులు నమోదు అవ్వడాన్ని బృందం గుర్తించింది. రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు అలసత్వం కారణంగా ఈ సంఘటన జరిగిందని ఈ బృందం భావించింది. ప్రస్తుతం సివిల్ కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులను పట్టించుకోకుండా రెవెన్యూ అధికారులు దాడులకు పాల్పడిన వార నూకరాజు కుటుంబ సభ్యులకు, గిరిజనేతరులకు భూమిని అప్పగించే ప్రయత్నాలను గుర్తించింది. ఆదివాసీలపై నమోదు చేసిన అక్రమ కేసులను బేషరతుగా ఎత్తివేసి అక్రమంగా నిర్బంధించిన ఆదివాసీలను, వారి న్యాయ సలహాదారు మరియు లాయర్ పి. ఎస్ అజయ్ కుమార్ గారిని వెంటనే విడుదల చేయాలని ఈ బృందం డిమాండ్ చేసింది.ఈ బృందం తో పాటు ఏపీ ఆదివాసి సంఘం అనకాపల్లి జిల్లా కన్వీనర్ మోసూరు రాజు, ఐదవ షెడ్యూల్ సాధన సమితి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు కొత్తేం అప్పారావు, ఏపీ ఆదివాసి హక్కుల సాధన సంఘం(ఏపీ.ఏ.హెచ్.ఎస్. ఎస్) రాష్ట్ర అధ్యక్షులు ఎన్. కళ్యాణ్ ఆదివాసీ మరియు మరియు ఇక్కడ ఆదివాసీలు దేవి, రాజబాబు, ప్రసాద్,రాజులమ్మ తదితరులు పాల్గొన్నారు. 1) డి. హరినాథ్, రాష్ట్ర కార్యదర్శి,అఖిల భారత కిసాన్ మహాసభ 2) కె. జనార్ధన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి,అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం ఏఐఆర్ఎల్ఏ3) మానుకొండ లచ్చబాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏఐఆర్ఎల్ఏ4) బుగత శివ, రాష్ట్ర కార్యదర్శి,ఆల్ ఇండియా లాయర్స్ అసోషియేషన్ ఫర్ జస్టిస్ ఇలాజ్.

# మునగపాకలో ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### అనకాపల్లి పార్లమెంటు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ ఆధ్వర్యంలో



**మునగపాక, డిసెంబర్ 21, మనసులో మాట..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు పార్టీ అధినేత లివైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు బొడ్డేడ ప్రసాద్ కార్యాలయంలో కేక్ కట్ ఘనంగా నిర్వహించారుబి...బిఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ప్రభుత్వ విప్ యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ .అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ ఈ కార్యక్రమంలో మునగపాక మండల పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి ఆచ్చినాయుడు , మరియు జడ్పీటీసీ సోమ సత్యనారాయణ మరియు మునగపాక మండలం ప్రజా ప్రతినిధులు సర్పంచ్లు ఎంపీటీసీలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# గండి రవికుమార్ ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు



**సబ్బవరం, డిసెంబర్ 21,( మనసులో మాట):** సబ్బవరం మండలం రాష్ట్ర కార్యదర్శి వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ గండి రవికుమార్ గారి స్వగ్రామంలో ఘనంగా వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించి గ్రామ సేవకులకు , పేద ప్రజలకు క్రిస్టమస్ , సంక్రాంతి కానుకగా నిత్యావసర సరుకులు పంపిణీ చేసారు అలాగే మల్లునాయుడు చెరువు గట్టు పై కొబ్బరి సపోట మొక్కలను నాటారు అనంతరం వారు మాట్లాడుతూమహిళల పాలిట సొంత అన్నగా ఆలోచించి వారికి సంక్షేమం అందించింది వైయస్ జగన్ మాత్రమే అని ఆసరా..అమ్మఒడి వంటి ఎన్నో పథకాలతో వారి జీవితాలను మార్చారు అని ఆయన పాలన మహిళల జీవితాల్లో వెలుగులు నింపింది అని విద్యారంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దింది వైయస్ జగన్ గారు మాత్రమే అని ఆయన వచ్చాక గోరుముద్ద..అమ్మ ఒడి వంటి పథకాలతో ప్రజల జీవితాలను మార్చారు. ఇది కదా అసలైన దార్శనికత. మేనమామ మాదిరి ఆలోచించి బిడ్డల భవిష్యత్తును తీర్చిదిద్దిన వైయస్ జగన్ చరిత్రలో నిలిచిపోతారు అని ఫలితం ఆశించి ఏదో చేయాలనేది వైయస్ జగన్ మోహన్ రెడ్డి వద్ద ఉండదు. ఎదుటివారి బాధ పట్ల సానుభూతి ఆయనలో ఉంటుంది. ఏదైనా చేసినా చెప్పుకోకపోవడం ఆయన లక్షణాల్లో ఒకటి అని ఓదార్పు యాత్రలో తండ్రి కోసం మరణించిన వారి కుటుంబాలకు చేసిన సాయాన్ని ఎవ్వరికీ బయట చెప్పలేదు అని తొలిసారి ముఖ్యమంత్రి అయిన జగన్ కోవిడ్ సమయంలో మొత్తం యంత్రాంగాన్ని అద్భుతంగా నడిపి చూపించారు అని ప్రజలకు గుర్తు చేస్తూ గ్రామంలో పాల్గొన్న మహిళలతో కేక్ కట్ చేసి తినిపించారు ఈ వేడుకలలో గ్రామంలో అత్యధికమంది వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరపరపు వాసు , సబ్బవరం మండలం వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షులు యద్ల నాయుడు , వార్డ్ మెంబర్లు గోతిరెడ్డి వెంకటలక్ష్మీ , గురి నాగమణి , బైలపూడి బంగారయ్య , బోకం లక్ష్మీ , పైల దేముడు , రామునాయుడు , అంగటి సూరి , బత్తిన వెంకట్ , సింగంపల్లి కృష్ణ , నాగరాజు , సిరపరపు కుమార్ పాల్గొన్నారు

# నాతవరం: పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఎంపీడీవో

**లనాతవరం డిసెంబర్ 21(మనసులో మాట)...** నాతవరం పీహెచ్సీ, రామాలయం వద్ద ఆదివారం జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎంఎస్.శ్రీనివాస్ పర్యవేక్షించారు. అనంతరం చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. పీహెచ్సి పరిధిలో మొత్తం 29 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి 2,994 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు వైద్యాధికారులు నాగభూషణం, ప్రసన్నకుమార్ తెలిపారు. సోమ, మంగళవారాల్లో మిగిలిన వారికి వేస్తామన్నారు.





# నిండు ప్రాణానికి.. రెండు చుక్కలు

### పోలియో కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ కళావతి టిడిపి టౌన్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ

వి మాడుగుల డిసెంబర్ 21 (మనసులో మాట) మాడుగుల గ్రామంలో దేవి ఆడిటోరియం లో ఆదివారం పల్స్ పోలియో కేంద్రాన్ని సర్పంచ్ కళావతి టిడిపి టౌన్ ప్రెసిడెంట్ పుప్పాలలక్ష్మీనారాయణ ప్రారంభించారు, సర్పంచ్ చేతుల మీదుగా పోలియో చుక్కలు చిన్నారులకు వేశారు, అలాగే 5 ఏళ్లలోపన్న పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించి ఉన్నారని అన్నారు, నేడు పోలియో చుక్కలు వేయించ లేకపోతే మరల 22 & 23 తేదీల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి వచ్చి చుక్కలు వేస్తారు, మీ పిల్లలు ఆరోగ్యం కోసం పోలియో చుక్కలు తప్పకుండా వేయించండి ఈ కార్యక్రమంలో అంగనవాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రతి పిల్లల్ని పోలియో చుక్కలు వేసే బాధ్యత తీసుకున్నారు,

# విజయవంతమైన పల్స్ పోలియో



**కోటవురట్ల (మనసులో మాట) డిసెంబర్ 21:** కోటవురట్ల మండలంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు కె.వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్ తెలిపారు. మండలంలో 28 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. మొత్తం 120 మంది సిబ్బందిని నియమించామన్నారు.0-5 ఏళ్ల పిల్లలు 2,096 మందికి పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా 97% పిల్లలకు పోలియో చుక్కలు వేసామన్నారు. మిగిలిన వారికి 22, 23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తామన్నారు. గత వారం రోజులుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను పోలియో కేంద్రాలకు తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించినట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు వైద్యారోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఓలు బుల్లిబాబు,బెన్నయ్య పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ఐక్యంగా కృషి చేద్దాం

### - ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు సుబ్బారావు





నర్సీపట్నం మనసులో మాట. డిసెంబర్ 21.విజయవాడలో ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ ( ఏపీఎంజేఏ) మొదటి కార్యవర్గ సమావేశం విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ (ఏపీ ఈఎంజేఏ) ప్రథమ సమావేశం విజయవాడలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఏపీ ఈ ఎం జె ఏ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శివ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి. సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉండాలి.ఐ.వి.సుబ్బారావుఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి. సుబ్బారావు మాట్లాడుతూ.. ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వారికి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావడానికి అసోసియేషన్ కృషి చేయాలని కోరారు.ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే, ఏపీఈఎంజే జర్నలిస్టులు నాయకులు సమైక్యంగా కలిసి పనిచేయాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కమిటీలు లేని చోట్ల వెంటనే కమిటీలను నియమించి, సభ్యత్వ నమోదు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ సూచించారు.ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు ఎప్పటికప్పుడు ఏపీయూడబ్ల్యూజే నాయకులతో సమన్వయం చేసుకుంటూ,సంఘం బలోపేతానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఐ.వి. సుబ్బారావు గారి మార్గదర్శకత్వంలో, వారి సూచనలు పాటిస్తూ కమిటీ ముమ్ముందుకు సాగుతుందని ఏపీఈఎంజేఏ రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి జయరాజ్, ఏపీ ఈఎంజేఏ ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు, కోశాధికారి ఏడుకొండలు పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్రంలోని 26 జిల్లాలకు చెందిన కమిటీ సభ్యులు, ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## జగన్ మోహన్ రెడ్డి జన్మదినం



**గాజువాక (మనసులోమాట ) డిసెంబర్ 21**75వ వార్డు అధ్యక్షులు గొందేసి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి , గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి పాల్గొని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కేక్ కట్ చేసి వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 75వ వార్డు ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## వెదురుపల్లిలో పల్స్ పోలియో

**నాతవరం డిసెంబర్ 21(మనసులో మాట)..** నాతవరం మండలం వెదురుపల్లి గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని పారుపల్లి చినబాబు ప్రారంభించారు. ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ నాగమణి, మంగ, ఏఎన్ఎం పాల్గొన్నారు.

## చుక్కపల్లిలో రాష్ట్ర ఎడ్ల పోటీలు



**చీడికాడ, డిసెంబర్ 21, (మనసులో మాట)** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలో చుక్కపల్లి గ్రామంలో రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలు జరిగాయి ఈ పోటీలను రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రారంభించారు ఈ పోటీల్లో విజయనగరం శ్రీకాకుళం విశాఖపట్నం అనకాపల్లి జిల్లాలుకు చెందిన ఎడ్లు పాల్గొన్నారు ఈ పోటీల్లో మాడుగుల మండలం కెజెపురం గ్రామానికి చెందిన కోయిలాడ మోహన్రావు ఎడ్లకు ప్రథమ బహుమతి శ్రీ పరదేశమ్మ ఎడ్లకు రెండవ బహుమతి అర్జునగిరి గ్రామానికి చెందిన పరువాడ నాయుడు ఎడ్లకు మూడో బహుమతి అర్జునగిరి గ్రామానికి చెందిన అద్దె పల్లి కి నాలుగో బహుమతి మామిడిపల్లి గ్రామానికి లెక్కల సన్యాసి నాయుడు ఎడ్లకు ఐదవ బహుమతి లభించాయి విజేతలుకు కమిటీ సభ్యులు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మజ్జి లక్ష్మణమ్మ ఎంపీటీసీ వెంకటలక్ష్మి మండల వైసీపీ కన్వీనర్ గొల్లవిల్లి రాజుబాబు రాష్ట్ర ఎడ్ల పోటీల అసోసియేషన్ కన్వీనర్ మజ్జి దేవానందం వైసిపి నాయకులు సుంకర సత్యనారాయణ బావి శెట్టి వెంకటరమణ సకల రమణ పాల్గొన్నారు

## ఘనంగా దశిగి పేర్రాజు 103 వ జయంతి....



**విజయనగరం (మనసులోమాట):డిసెంబర్:21:** స్థానిక కొత్తగ్రహారంలో గల రోటరీ ద్వారం నరసింగరావు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ సొసైటీ ద్వారా నడుపబడుతున్న రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీ లో ఆదివారం దశిగి పేర్రాజు 103 వ జయంతి ఘనంగా జరిగింది. డాక్టర్ శ్రీకాంత్ ముఖ్య అతిథిగా ప్రఖ్యాత విద్వాంసులు బి.ఎ.నారాయణ, రొటీరియన్లు, అధ్యాపకులు తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి పేర్రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి జీవిత విశేషాలను తెలియజేశారు. అనంతరం నారాయణ గాత్రకచేరి అందరిని అలరించింది. వయొలిన్ పై డాక్టర్ మావుడూరు సత్యనారాయణ శర్మ, మృదంగంపై మహదాసు ఏడుకొండలు, మోర్సింగ్ పై వెంకటరావు, సహకార గానం సాయి సంపత్, తంబురపై శ్రీరామ్ సహకారాన్ని అందించారు. అనంతరం సన్మాన సభాకర్యక్రమంలో పెద్దల సమక్షంలో బి .ఎ. నారాయణ దంపతులను వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అతిథులు సత్కరించారు. పేర్రాజు కుమారుడు అకాడమీ గౌరవాధ్యక్షులు డాక్టర్ డివి శ్రీకాంత్, రోటరీ క్లబ్ అధ్యక్షులు బి.వి. శ్రీనివాస్, ద్వారం నరసింగరావు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ ఉపాధ్యక్షులు గ్రంధి విష్ణుమూర్తి, అకాడమీ అధ్యక్షులు ఎం.అనిల్ కుమార్, డి .బాలాజీ, డాక్టర్ కె ఎ. పద్మప్రియ వేదికపై పాల్గొనగా డి ఎన్ ఆర్ స్కూల్ కార్యదర్శి సూర్యలక్ష్మి అతిథులను వేదికపై ఆహ్వానించగా అకాడమీ కార్యదర్శి డాక్టర్ రాధికారాణి వందన సమర్పణ చేశారు. అకాడమీ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు, సంగీతాభిమానులు, నగరంలో ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు, రొటీరియన్లు పాల్గొన్నారు.

# తాగు తాగునీటి సమస్య పరిష్కరించాలి

## జుంబు వలస గ్రామ ప్రజలు తాగునీటి కోసం కష్టాలు పడుతున్న గిరిజనులు



**హుకుంపేట డిసెంబర్ 21 (మనసులో మాట)..** మండలం బూర్జ పంచాయతీ పరిధిలోని జుంబువలస గ్రామంలో వాటర్ ట్యాంక్ పాడైపోవడంతో తీవ్ర తాగునీటి సమస్య నెలకొంది. ట్యాంక్‌కు సంబంధించిన కుండీ కలుషితంగా ఉండటంతో నీరు నిల్వ కావడం లేదు. దీంతో గ్రామ ప్రజలకు సరైన తాగునీరు అందక రోజువారీ అవసరాలకూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు తీవ్ర కష్టాలు పడుతున్నారు. నెలలుగా ఈ సమస్య కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కష్టాలు తీర్చాలని గ్రామానికి చెందిన ఎస్ దేముడు, కే.గసన్న, జి.జగ్గారావు, ఎస్ కొండబాబు, ఎస్ విజయ్ కుమార్, ఎస్ సుందర్, ఎస్ అప్పలరాజు, కిల్లో సోములు తదితరులు కోరుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జుంబువలస గ్రామంలో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 21..** వైసీపీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జీవీఎంసీ 64 వ వార్డు వైసిపి బూతు ప్రెసిడెంట్ నక్క రమణ ఆధ్వర్యంలో కొంగ పాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ వేడుకలకు వైసిపి 64వ వార్డు అధ్యక్షులు ధర్మాల శ్రీను పాల్గొని అభిమానుల సమక్షంలో నక్క రమణ వార్డులో ఉన్న ఇతర కీలక నేతలతో తో కలిసి కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ధర్మాల శ్రీను మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి 5ఏళ్ళ పాలనలో రాష్ట్ర అభివృద్ధి ఎంతో జరిగిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను పౌష్టికాహారాన్ని అందిస్తూ దేశంలోనే ప్రభుత్వ పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకొచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి విద్యా వైద్య వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేస్తే ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వం వాటి అన్నిటిని నిర్వీర్యం చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని నాశనం చేస్తుందని విమర్శించారు.రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలన్న రాష్ట్రం అన్ని రంగాలలో సంపూర్ణ అభివృద్ధి జరిగి ఈ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఎదగాలంటే అది ఒక జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని జరుగుతుందని చెప్పారు. వైసిపి బూత్ ప్రెసిడెంట్ నక్క రమణ మాట్లాడుతూ ముందుగా తమ అధినేత జగన్మోహన్ రెడ్డి కీ తమ వార్డులో ఉన్న వైసిపి కుటుంబ సభ్యులు అందరి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నాను అన్నారు. రాబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి నీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు వైసిపి కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేద్దామని కోరేరు. ఈ కార్యక్రమంలో వైసిపి బూతు ప్రెసిడెంట్ నక్క రమణ, తిప్పల అప్పలస్వామి, మద్దిరాజు, నక్క శ్రీనివాస్ రెడ్డి, దాసరి కన్నా రెడ్డి, మద్ది ప్రసాద్ రెడ్డి, డింగు పైడి రెడ్డి, ధర్మాల హరీష్ రెడ్డి, కోరాడ చిన్నారావు, నక్క అచ్చిబాబు, చిన్ని పిల్లి మహేష్ రెడ్డి, నక్క సన్యాసిరావు, నక్క సుగుణ, సిరపు లక్ష్మి, చిన్ని పిల్లి ఎల్లయ్య రెడ్డి, చిన్ని పిల్లి శ్రీనివాసరెడ్డి, తదితర గ్రామ యువకులు మహిళలు పాల్గొన్నారు.

# ములకలపల్లి అప్పారావు 24 వ వర్ధంతి



**గాజువాక(మనసులోమాట) డిసెంబర్ 21..** పెదగంట్యాడ ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణంలో ఉత్తరాంధ్ర దళిత నాయకుడు ములకలపల్లి అప్పారావు 24వ వర్ధంతి కార్యక్రమాన్ని వాళ్ల కుటుంబ సభ్యులు అలాగే దుర్గవాణిపాలెం గ్రామ సంఘం ఆధ్వర్యంలో24వ వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం ఈ యొక్క కార్యక్రమానికి పెదగంట్యాడ ఉన్న దళిత సంఘ నాయకులు అందరు కూడా విచ్చేసి మలకలపల్లి అప్పారావు విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పించడం జరిగింది ములకలపల్లి అప్పారావు గతంలో ఆయన కోరమండల కంపెనీలో ఉద్యోగం చేస్తూ ఎక్స్ సర్వీస్ మెన్ గా ఈ యొక్క పెదగంట్యాడ దళిత గ్రామం అభివృద్ధి చెందిందంటే పలకలపల్లి అప్పారావు ఈ భూములు , ఇల్లు పోయేటప్పుడు అప్పుడు ములకలపల్లి అప్పారావు అర్జున్ రావు కలెక్టర్ ఉండేటప్పుడు ఆయన చేసిన కార్యక్రమాల వల్ల దళిత సంఘాల అందరూ పెదగంట్యాడ జంక్షన్లో ఇక్కడున్నామంటే మలకలపల్లి అప్పారావు అర్జున్ రావు కలెక్టర్ తో మాట్లాడి చేసి పెట్టిన దళితులందరూ కూడా ఇక్కడ అవకాశం కల్పించారు అలాంటి ములకలపల్లి అప్పారావు ఈ యొక్క గ్రామాల కోసం ఈ యొక్క ఎస్సీ సంఘాల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేశారు ఆయన ఆశయాలు నెరవేర్చే విధంగా ఆయన కృషి చేసి ములకల అప్పారావు ఈ గాజువాక నియోజవర్గం ఎస్సీ ఎస్టీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ లీడర్ గా మరి ఆయన ఎన్నో పదవులు పొంది ఒక దళిత వర్గాలకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది మలకలపల్లి అప్పారావు వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, దుర్గవానిపాలెం గ్రామ సభ్యులు నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో గంట్యాడ గురుమూర్తి, మార్టూపూడి పరదేశి, గంట్యాడ గోవిందరాజు, కుటుంబ సభ్యులు : ములకలపల్లి వెంకటరమణమ్మ, ములకలపల్లి శ్రీను, ములకలపల్లి శివ కాకినాడ పెంటారావు, కాకినాడ అప్పారావు, ములకలపల్లి గురుమూర్తి, గంట్యాడ పైడిరాజు, టేకేటి పెంటయ్య, గంట్యాడ పైడికొండ, మారిటిపూడి రాములు, కాకినాడ పరదేశి, ఎల బిల్లి వెంకటరమణ, వంగలపూడి ఈశ్వరరావు, వంగలపూడి శ్రీను, ములకలపల్లి వంశీ, డాక్టర్ రాజారావు, గంట్యాడ కుమార్, పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ధ్యాన దినోత్సవ వేడుకలు



**గాజువాక (మనసులోమాట) డిసెంబర్ 21..** బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్య ఆశీస్సులతో పెదగంట్యాడ అహింస పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం వేడుకలు మీసాల శివ గణేశ్వరరావు అధ్యక్షుతన 75 వ వార్డు భూలోక రెడ్డి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి స్థానిక వార్డ్ కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, బిజెపి గాజువాక ఇంచార్జ్ కరణం నర్సింగరావు, కిల్లాడి ముసలయ్య, పిట్టారెడ్డి తమ సందేశం ఇచ్చారు. వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధ్యానం చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించడానికి అవకాశం ఉందని ఎటువంటి ఒత్తిడి లేకుండా జీవించడానికి, మానసిక ప్రశాంతత పొందడానికి ప్రతి ఒక్కరు ధ్యానం అనేది తప్పనిసరిగా చేయాలని తెలియజేశారు. పెదగంట్యాడ గాజువాక ప్రాంతంలో అహింస పిరమిడ్ ధ్యాన కేంద్రం సభ్యుల ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా ధ్యానం ద్వారా ఎంతో మందిని ఆరోగ్యవంతులుగా చేయడానికి కృషి చేస్తున్న శివగణేశ్వరరావు వనిత దంపతులకు అభినందనలు తెలియజేశారు. అదే విధంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్ స్వర్ణాంధ్ర స్వచ్ఛ అనాధ పిల్లలకు నిత్యవసర సరుకులు పంపిణీ, స్కూల్ పిల్లలకు ధ్యాన శిక్షణ, పుస్తకాల పంపిణీ ఎలా ఎన్నో కార్యక్రమాలు అహింస పిరమిడ్ ధ్యాన కేంద్రం సభ్యులకి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ధ్యానం అందరికీ అందించడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు అప్పలరాజు, రామారావు, భాగ్యగౌరీ, అప్పారావు, భానుమతి, లక్ష్మీ సుబ్బారావు, జగదీశ్వరి, నాయుడు, రమేశ్వరరావు, వెంకటలక్ష్మి, ఆదిలక్ష్మి, దేవిక, కుమారి, అచ్చుతాంబ, ధనలక్ష్మి, విష్ణుకుమార్, కనకారావు, శ్యామల, తులసిలక్ష్మి, భాగ్యలక్ష్మి , నూకరత్నం, లీలావతి, వరలక్ష్మి, ఇంకా అనేక మంది పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



**నర్సీపట్నం ,డిసెంబర్ 21 (మనసులో మాట)** నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు వైయస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి వైసీపీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మాజీ మంత్రి, జిల్లా వైసీపీ అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ముందుగా మాజీ ఎమ్మెల్యే గణేష్, అతని తనయుడు స్వయంగా రక్తదానం చేసి నాయకులు, కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా వైయస్. జగన్మోహన్రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నిరంతరంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్, సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, రుత్తల యర్రాపాత్రుడు, మున్సిపల్ ఛైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ ఛైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, కౌన్సిలర్లు, సర్పంచ్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పల్స్ పోలియోలో పాల్గొన్న విశాఖ నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి

గాజువాక (మనుసులోమాట) డిసెంబర్ 21.. పెదగంట్యాడ మండలం గొడ్డువాణిపాలెం గ్రామం ఎంపిపి స్కూల్ మరియు సచివాలయం లో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి మాట్లాడుతూ పోలియో అంటే.పోలియో పోలియోమైలిటిస్ అని కూడా పిలుస్తారు అనేది నాడీ వ్యవస్థపై దాడి చేసే వైరస్ వల్ల కలిగే అత్యంత అంటు వ్యాధి. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు ఇతర సమూహాల కంటే వైరస్ బారిన పడే అవకాశం ఉంది కావున పోలియో వ్యాక్సిన్ 1953లో అభివృద్ధి చేయబడింది మరియు 1957లో అందుబాటులోకి వచ్చింది కావున చిన్నారులకు తప్పనిసరిగా పోలియో డ్రాప్స్ వెయ్యించా లని అన్నారు. ఈ కార్యక్రమం లో గొడ్డువాణిపాలెం గ్రామ పెద్దలుకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ సిబ్బందిని సన్మానిస్తున్న గ్రామ సర్పంచ్




**హుకుంపేట డిసెంబర్ 21 (మనసులో మాట)** మండలంలోని భీమవరం పంచాయతీ పరిధిలో ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు డిసెంబర్ 14 నుంచి 20, 2025 వరకు విజయవంతంగా నిర్వహించారు. ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు పలు సామాజిక సేవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామ పరిశుభ్రత, అవగాహన కార్యక్రమాలు, పాఠశాల విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, జాతీయ గీతాల పోటీలు నిర్వహించినట్లు కళాశాల ఫౌండర్ బ్రహ్మకుమారి ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ సన్నీ బాబు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిట్టంపాడు సర్పంచ్ సన్నీ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం సమాజాభివృద్ధికి ఎంతో ఉపయోగకరమని అన్నారు. "వికసిత భారత్ %-% శ్రేష్ఠ భారత్" నినాదంతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామ పెద్దలు ఈ శిబిరాన్ని అభినందించారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంటరీ అధ్యక్షుడు శంకర్ నాయుడు, ఎంసీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు విఘ్నేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బ్రహ్మకుమారి స్వప్న, కాఫీ సంఘం అధ్యక్షుడు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోలుగుంటలో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



**రోలుగుంట మనసులో మాట, డిసెంబర్ 21..**అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన రోలుగుంటలో, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రోలుగుంట మండలం 24 పంచాయతీల్లో ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్ని పంచాయతీల, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. రోలుగుంటలో ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర బీసీ సెల్ అదికారప్రతినిధి పాతల లక్ష్మిశ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు తమరాన వెంకటరమణ, యూత్ అధ్యక్షుడు దోసపత్ని రాజు పర్యవేక్షణలో ఎంపీపీ కార్యాలయంలో మాజీ సీఎం వైయస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా, కేక్ కట్ చేసి జగన్కు జేజేలు పలికారు. అలాగే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు రొట్టెలు పళ్ళ పంపిణీ చేశారు. కార్యకర్తలకు, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, వైఎస్ జగన్ ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న కీలక నిర్ణయాలను గుర్తుచేశారు. ఆయన నేతృత్వం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని అభిప్రాయపడ్డారు. రాజకీయం భవిష్యత్తులో మళ్లీ ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్ర బాధ్యతలు చేపట్టి ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నేతలు ,సర్పంచ్లు, ఎంపీటీసీలు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు యూత్ పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## నిండి జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయాలి



**చీడికాడ, డిసెంబర్ 21, (మనసులో మాట)..** నిండి జీవితానికి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని ఎంపీపీ జయమ్మ కోరారు మండల కేంద్రమైన చీడికాడలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఎంపీపీ జయమ్మ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలియో నిర్మూలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించాయని అన్నారు ఉ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సునీల్ సిబ్బంది పాల్గొన్నారు



### ఘనంగా రాంబిల్లిలో

# మాజీ సీఎం జగన్ బర్త్ డే

రాంబిల్లి డిసెంబరు 21( మనసులో మాట ) మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం రాంబిల్లి లో కిషోర్ రాజు , దిమిలిలో మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎలమంచి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ దిమిలి లో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు లేసి నీవ్వాలి అర్పించారు అనంతరం జగన్మోహన్ రెడ్డి బర్త్ డే కేకును కట్ చేసి పార్టీ అభిమానులకు కార్యకర్తలకు తినిపించారు. వైయస్సార్ ఆశయాల కోసం జగన్మోహన్ రెడ్డి నాయకత్వం తిరిగి ఆయన సీఎం అయ్యే వరకు అహర్నిశలు పనిచేయడానికి కార్యకర్తలు ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారన్నారు. దిమిలి గ్రామం మరింత అభివృద్ధి చేసేందుకు అందరూ సహకరించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగరాజు ఎం.

# రోలుగుంట శాఖా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం



**రోలుగుంట మనసులో మాట డిసెంబర్ 21.** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలంలోని శాఖా గ్రంథాలయంలో డిసెంబర్ 21 చదవడం మాకిష్టం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమం సందర్భంగా గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువ.పాఠకుడు చిరంజీవి రాయల "ప్రపంచ అట్లాస్" పై ఆసక్తికరమైన అవగాహన కల్పించారు. ప్రపంచ దేశాల భౌగోళిక స్థానం, సరిహద్దులు, ఖండాలు, ప్రధాన నదులు, పర్వతాలు వంటి అంశాలను సులభంగా వివరించారు. అతని వివరణ ద్వారా పాల్గొన్న పాఠకులు ప్రపంచ భూగోళ విజ్ఞానంపై ఉపయోగకరమైన సమాచారాన్ని పొందారు. గ్రంథాలయ.నిర్వాహకులు రాజు బాబు మాట్లాడుతూ,చదవడం మాకిష్టం కార్యక్రమం ద్వారా పాఠకుల్లో పుస్తక పఠన అలవాటు పెంపొందించడం, ప్రతి వారమూ ఒక కొత్త అంశంపై చర్చలు జరపడం లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విద్యా ప్రేరణాత్మక కార్యక్రమాలను గ్రంథాలయంలో నిర్వహిస్తామని వెల్లడించారు.

## కొంతలంలో కుచంగి హరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**రోలుగుంట మనసులో మాట, డిసెంబర్ - 21..** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం కొంతలం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . గ్రామ సర్పంచ్ కుచంగి హరిబాబు, ఎంపీటీసీ బంటు నానాజీ ఆధ్వర్యంలో గ్రామంలో వైయస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం పేదలకు పండ్లు,మిఠాయిలు చాక్లెట్స్ పంపిణీ చేశారు. వైయస్ జగన్ ప్రజా సేవలను గుర్తు చేస్తూ కార్యకర్తలు నినాదాలు చేశారు. స్థానిక నాయకులు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు నెంబర్లు పాల్గొన్నారు.

### అరకులోయలో ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

# మహిళలకు 100 చీరలు పంపిణీ





**అరకులోయ, డిసెంబర్ 21 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిజన్మదిన వేడుకలు అరకులోయ నియోజకవర్గం అరకులోయ మండల కేంద్ర పరిధిలో గల స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. శాసనమండలి సభ్యులు కుంభా రవిబాబు తో కలిసి ముందుగా అరకులోయ మండల కేంద్ర పరిధిలో గల నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసినంతరం పార్టీకార్యాలయంలో కేక్ కట్ చేసి కార్యకర్తలు అభిమానులు మధ్య జననేతకు శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగాఅరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మహానేత జగన్ పుట్టినరోజు పండగ వాతావరణం నెలకొందన్నారు. మాజీముఖ్యమంత్రి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మా అన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగాలి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూజగనన్న ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రాబోయే 2029 ఎన్నికలలోమరలాగెలిచిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుడిని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే మత్స్య లింగం ఆకాంక్షించారు.అనంతరం మహిళలకు 100 చీరలను మరియు 100 మంది పురుషులకు జత బట్టలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడురేగం చాణక్య, ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి పాంగి చిన్నారావు,జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు వైసీపీ అరకులోయ నియోజకవర్గం బూత్ కమిటీ ఇన్చార్జ్ పాంగి విజయ్,ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు కమ్మిడి అశోక్,వైసీపీ అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిరి రవి ప్రసాద్, వైసీపీఅనంతగిరి,అరకులోయ, డుంబ్రిగూడ, హుకుంపేట, డుంబ్రిగూడ, మండల పార్టీ అధ్యక్షులు కొర్ర సూర్యనారాయణ, స్వాభీ రామ్మూర్తి ,పాంగిపరశురాం ,పాంగి అనిల్,విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి నాగభూషణ్, వైసిపి అరకులోయ నియోజకవర్గం గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు సందడి కొండబాబు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు,వైస్ ఎంపీపీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ సహాయంతోఆదివాసులకు రగ్గులు పంపిణీ



**అరకులోయ, డిసెంబర్ 21 (మనసులో మాట):** ఈ ఏడాది అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో చలి తీవ్రతను గుర్తించిన విశాఖపట్నం సీతమ్మ దారకు చెందిన అల్లూరి వాకర్స్ అసోసియేషన్ సహాయముతో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చలితో బాధపడుతున్న ఆదివాసీలకు సీతమ్మధారకు చెందిన అల్లూరి వాకర్స్ అసోసియేషన్ సహాయంతో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రగ్గులు పంపిణీ చేశారు. అరకులోయ అనంతగిరి మండలాలకు చెందిన పలు గ్రామాలలో 500 రగ్గులను గిరిజనులకు అందజేశారు. అరకులోయ మండలంలోని చినలబుడు పంచాయతీ తురాయిగూడ, కరాయిగూడలో రగ్గులు పంపిణీ చేసినట్లు అల్లూరి వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి ప్రభాకర రావు తెలిపారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఆదివాసీలకు రగ్గులు అందజేసిన వాకర్స్ అసోసియేషన్ ను ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శిబాలదేవ్అభినందించారు. అల్లూరి వాకర్స్అసోసియేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లూరి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కాంతారావు ,మాజీ సర్పంచ్ పితంబర్, ఆదివాసీ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు జగన్నాథం, రామారావు ముకుందు, కొండలరావు, మొద్దు, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

### ముసిలితల్లి ఆలయ ప్రాంగణంలో

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

### 1975-76 పదవ తరగతి బ్యాచ్ గోల్డెన్ జూబ్లీ వేడుకలు



**మునగపాక, డిసెంబర్ 21 : మనసులో మాట..** ప్రసిద్ధి చెందిన ముసిలితల్లి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం మునగపాక జెడ్పీ హైస్కూల్ (1975-76 పదవ తరగతి బ్యాచ్ ) పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక జరిగింది. పదవ తరగతి చదువుకొని ఏభై వసంతాలైన సందర్భంగా (గోల్డెన్ జూబ్లీ) వేడుకలు జరిపారు. వృత్తి, వ్యాపార రీత్యా, కుటుంబ నేపథ్యంలో వేర్వేరు ప్రాంతాలలో స్థిరపడిన వారందరూ ఒకచోటకు చేరిన పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయ పలకరింపు జరుపుకున్నారు. కరచలనం చేసుకుంటూ కష్ట సుఖాలతో పాటు బాగోగులు అడిగి తెలుసుకొవడం జరిగింది. అంతేకాదు అనాటి స్కూల్ లో చదువుకున్న జ్ఞాపకాలు, గడచిన రోజులు గుర్తుకు తెచ్చుకొని ఉల్లాసంగా గడిపారు. ఈ ఏడాది పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలవడంతో ఆనందాన్ని వ్యక్తపరి చారు. ఈ కార్యక్రమం లో జి. వరహాలరాజు, ఎస్.సత్యనారాయణ, కె. కూర్మారావు, వై. సుబ్రహ్మణ్యం, పి. జోగినాయుడు, ఎ. వి సత్యనారాయణ, ఎ. బుచ్చిరాజు, డి. నూకరాజు, బిహెచ్ కృష్ణారావు, ఎస్. భాస్కరరావు, కృష్ణ, నారాయణరావు, కె. వీరునాయుడు, బి. మంగు నాయుడు, బలరాం, డి. జోగఅప్పారావు, టి. వెంకటరావు, బి. అప్పలనాయుడు, జె. శివ సత్యనారాయణ, పి. వి. ఎస్ అప్పారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సిఎం జగన్ పుట్టినరోజు వేడుకలు



**ఎస్. రాయవరం, డిశంబర్ 21, (మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం లోని పలుగ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపి అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలును పార్టీ నాయుకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. అడ్డురోడ్డులోని వైఎస్సార్సీపి పార్టీ కార్యలయంలో ఆపార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త, మాజీశాసన సభ్యుడు కంబాల జోగులు అధ్వర్యంలో కేక్ కట్ చేసివేడుకలు జరుపుకున్నారు. గుడివాడ, ఒమ్మవరం, బంగారమ్మపాలెం తదితర గ్రామాల్లో జగన్ పుట్టిన రోజువేడుకలు స్థానిక వై సిపి నేతలు ఘనంగా నిర్వహించారు.గుడివాడ గ్రామంలో జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పేదలుకు దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లోపెద్ద సంఖ్యలో పార్టీ నాయుకులు పాల్గొన్నారు.

## ఘనంగా అనకాపల్లి గాంధీనగర్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు

### ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ళ సురేంద్ర హాజరు



**అనకాపల్లి, డిసెంబర్ 21 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణం గాంధీనగరం లోని ఫుల్ గ్యాస్పల్ చర్చి లో ఆదివారం ఫాస్టర్ చంద్రశేఖర్ విక్టోరియా సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ముఖ్యఅతిథి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ళ సురేంద్ర కేక్ కట్ చేసి అందరకి క్రిష్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాటల పోటీలలో విజేతలైన పిల్లలకు సురేంద్ర బహుమతులు అందజేశారు. తదనంతరం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ మిత్రుడు గోల్డ్ వాసు ప్రతి ఏటా క్రిష్మస్ పండుగ వేడుకలు పురస్కరించుకొని సమాజానికి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. సేవా కార్యక్రమాలు చేపడుతున్న గోల్డ్ వాసు ని సురేంద్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో

కొణతాల చిరంజీవి, సువర్ణ రత్నం, పిల్లి గోవిందరెడ్డి, నవత జాన, తెలుగుదేశం పార్టీ 82వ డివిజన్ అధ్యక్షులు దాడి జగన్, పైల గోపి, బుద్ధ జోగినాయుడు, బీటీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పల్స్ పోలియోను ప్రారంభించిన వైస్ ఎంపీపీ

రాంబిల్లి డిసెంబర్ 21 ( మనసులో మాట ) పల్స్ పోలియో కార్యక్రమాన్ని దిమిలి పీహెచ్ఈ లో రాంబిల్లి వైస్ ఎంపీపీ కొటాపు లక్ష్మి వడ్డీ కాసులు ఆదివారం రెండేళ్ల పాపకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి వడ్డికాసులు మాట్లాడుతూ పోలియో వ్యాధిని మూలాలతో నిర్మూలించడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం పల్స్ పోలియో ఉద్యమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ లక్ష్యాన్ని నెరవేర్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దిమిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 21 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు వీటి ద్వారా తమ సిబ్బంది 2064 మంది ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఎస్ ఎస్ వి ఎన్ రాజు, చొడిపల్లి ధనరాజు, ఫార్మాసిస్ట్ చిన్నమ్మలు, ఏఎన్ఎం మల్లేశ్వరి ల్యాబ్ టెక్నీషియన్ అప్పలరాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తోటాడ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం



అనకాపల్లి రూరల్, డిసెంబర్ 21 (మనసులో మాట): 1990 - 91 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం అనకాపల్లి నూకాంబిక అమ్మవారు ఆలయం సమీపంలో ఉన్న మరిడిమాంబ ఆలయం ప్రాంగణంలో ఆదివారం జరిగింది. వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు తోటాడ ఉన్నత పాఠశాలలో చదివి వివిధ ప్రాంతాలలో ఉంటున్నారు. పూర్వ విద్యార్థులందరూ ఒకచోట కలిసే సరికి అందరూ ఆత్మీయంగా పలకరించుకుని ఒకరి యోక్షమాలు మరొకరు అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు. చదువుకునే రోజుల్లో తీపి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని అందరూ సరదాగా గడిపారు. పూర్వపు విద్యార్థులలో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించుకున్నారు. అలాగే చదువుకున్న పాఠశాల ప్రాంగణంలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, పాఠశాల కోసం అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నారు. ఆత్మీయ కలయికలో పొలమరశెట్టి ఈశ్వరరావు, పొలమరశెట్టి గోవింద్, కోరుబిల్లి శ్రీను, పెంటకోట జోగి, పొలమరశెట్టి మహేష్ (సా మిల్లు), కాండ్రేగుల చినబాబు, రాము, పెద్దిశెట్టి అప్పారావు, బొడ్డేడ సన్యాసి నాయుడు, డివిఎన్ నాయుడు, ఆడారి గోవింద్ పాల్గొన్నారు.

### ఏ ఏం ఏ ఎల్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల

# ఆత్మీయ కలయిక



అనకాపల్లి రూరల్, డిసెంబర్ 21 (మనసులో మాట): పట్టణంలో పేరొందిన ఏ ఎమ్ ఏ ఎల్ హై స్కూల్ 1983- 84 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం స్కూల్ ఆవరణలో ఘనంగా జరిగింది. కొణతాల రాంబాబు ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల కలయిక నేటికీ 42 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం విశేషం. ఈ సందర్భముగా పూర్వ విద్యార్థులు చదువుకున్న హై స్కూల్ లో ఒకరికొకరు చదువుకున్న స్కూలు గదులను పాత జ్ఞాపకాలను నెరవేసుకుంటూ ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. తమతో పాటు చదువుకున్న ఎల్లపు రాజశేఖర్ ఐఏఎస్ గా ఉన్నత పదవులు ఉండటంవల్ల అందరూ ఆయన్ని అభినందించారు. చదువుకున్న వివిధ శాఖల ఉద్యోగాలలో, వ్యాపారవేత్తలుగా, రాజకీయ నాయకులగా ఉన్నత పదవుల్లో ఉండడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఒకరికొకరు పరిచయం చేసుకుంటూ, తమ కుటుంబ సభ్యుల వివరాలను తెలియపరుచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పివి జగన్మోహన్ రావ్, మద్దుల వేణు కుమార్, కొయిలాడు గంగాధర్, ఎం ధనుంజయ్, పీలా సోంబాబు, వర్మ, పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షులు గా బత్తుల తాతయ్యబాబు నియామకం

### తాతయ్యబాబు నియామకం పట్ల మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద తోపాటు పలువురు టిడిపి శ్రేణులు హర్షం



**అనకాపల్లి, డిసెంబర్ 21 (మనసు లో మాట):** అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గా బత్తుల తాతయ్యబాబు నియమితులయ్యారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం జరిగింది.ఈసారి తో తాతయ్యబాబు రెండో దపా జిల్లా అధ్యక్ష భాద్యత లు చేపట్టినట్టవుతోంది. తాతయ్యబాబు నియామకం పట్ల టిడిపి శ్రేణులలో హర్షాతిరేఖాలు వ్యక్తమవుతున్నాయి. ముందుగా తాతయ్య బాబు కి అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ ల ఆశీస్సు లతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సహకారంతో అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మరొకసారి భాద్యతలు అప్పగించినందుకు తాతయ్యబాబు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అలాగే అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గా లాలం కాశినాయుడు నియమితు లయ్యారు. కాశినాయుడు నియామకం పట్ల పలువురు తెలుగుదేశం పార్టీ లో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.



రాజమహేంద్రవరంలో ఘనంగా మాజీ ప్రధాని వాజపేయి

# శత జయంతి ఉత్సవం

- వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన చత్తీస్‌గఢ్ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి తదితర ప్రముఖులు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 21:** రాజమహేంద్రవరంలో భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజపేయి శత జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇదే కార్యక్రమంలో "అటల్- మోదీ సుపరిపాలన యాత్ర" కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయి విగ్రహాన్ని నగరంలోని గోరక్షణ పేటలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉక్కు-భారీ పరిశ్రమల శాఖ కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య -ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, టూరిజం మినిస్టర్ కందుల దుర్గేష్, ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, పాక సత్యనారాయణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తదితర ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పోలియో రహిత సమాజమే లక్ష్యం

- పోలియో మహమ్మారిని తరిమికొడదాం
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ పిలుపు



రామచంద్రపురం(మనసులో మాట) డిసెంబరు 21రాష్ట్రంలో పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఐదేళ్లలోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం రామచంద్రపురంలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూపోలియో ఒక ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ, సమయానికి పోలియో చుక్కలు, టీకాలు వేయించడం ద్వారా పూర్తిగా నివారించవచ్చని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాల్లో 38,267 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా తమ 5 సంవత్సరాల లోపు పిల్లలను దగ్గరలోని పోలియో కేంద్రాలకు తీసుకువెళ్లి టీకా వేయించాలని కోరారు. అలాగే 22,23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి సూచించారు.పోలియో రహిత రాష్ట్రం మన అందరి బాధ్యత అన్నారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందిద్దామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ రాజు, ఐసిడిఎస్ సిడిపిఓ వరహాలక్ష్మి, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఉండవల్లి శివ, డాక్టర్ సుధీర్, కౌన్సిలర్ పాలపర్తి శ్వేతా పావని, గొల్లపల్లి కృష్ణ, బక్కి రవీంద్ర, అల్లం శ్రీనివాస్, సంపత్ సత్యనారాయణ, కూటమి పార్టీ నాయకులు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నేడు యధాతథంగా

# పీజీఆర్ఎస్


ఇంచార్జి కలెక్టర్ మేఘా స్వరూప్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 21:** నేడు (సోమవారం) జిల్లా కలెక్టర్ కార్యాలయంలో క్షేత్ర స్థాయి మున్సిపల్, మండల, గ్రామ స్థాయిలో 'మీ కోసం' (ప్రజా సమస్యల పరిష్కార వేదిక - పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను www.meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని, అలాగే నమోదైన అర్జీల స్థితిగతులపై సమాచారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయవచ్చని తెలిపారు. రేపటి అర్జీ స్వీకరణ సందర్భంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా మీకోసం నోడల్ అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌తో పాటు రెవెన్యూ డివిజన్, మున్సిపల్, మండల మరియు గ్రామ సచివాలయ కార్యాలయాల్లో కూడా 'మీ కోసం'-పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జేసీ కోరారు.

# ప్రజల గుండె చప్పుడు జగనన్న

-వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన ఆధ్వర్యంలో ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 21:** ప్రజల గుండె చప్పుడు జగన్మోహన్ రెడ్డి అని, ప్రజా సంక్షేమానికి నిరంతరం పరితపించే అసలైన ప్రజా నేత జగన్మోహన్ రెడ్డి అని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ కొనియాడారు. ఆదివారం జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకను చెల్లుబోయిన ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరులో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకలలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెల్లుబోయిన వేణు మాట్లాడుతూ దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఈ రాష్ట్రానికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత, ఖ్యాతీ ఆయనదే అన్నారు. ఆయన వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంక్షేమ సారధిగా నిలబడ్డారని, అమ్మ ఒడి అనే ఒక ప్రతిష్ఠాత్మకమైన పథకాన్ని ప్రవేశపెట్టి ఎందరో తల్లుల గుండెల్లో తనకంటూ ఒక స్థానాన్ని పదిలపరచుకున్నారని చెప్పారు, పేద పిల్లలు చదువుకు దూరం అవుతున్న రోజుల్లో వారు బడికి వచ్చి చదువుకుంటే వారి తల్లి ఖాతాల్లో సొమ్ము జమ చేసే విధంగా పథకాన్ని రూపొందించారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పదివేలు పై చిలుకు గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు నిర్మించి ఏ పేద వాడు వైద్యం అందక ప్రాణాలు కోల్పోయే పరిస్థితి రాకూడదని తపన పడిన వ్యక్తి జగనన్న అన్నారు. ప్రభుత్వాన్నీ, పాలననూ ప్రజల ఇంటి గడప వద్దకు రప్పించిన మహా నేత, పార్టీలకు అతీతంగా ప్రతి పేద వాడికి ప్రతి పథకాన్ని అధించిన జన హృదయ నేత జగనన్నకు మరొక్కసారి పుట్టినరోజు శుభాకాంక్షలు అని అన్నారు. ఆయనకు భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు.

**నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన జగన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న చెల్లుబోయిన..**

కాగా రాజమహేంద్రవరం రూరల్ పరిధిలోని పలు గ్రామాలలో నిర్వహించిన జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ కార్యక్రమాలలో మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో వైసీపీ రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పులూరి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శులు గోందేశీ శ్రీనివాసరెడ్డి,నక్క రాజబాబు, గిరిజాల బాబు, నక్కా నగేష్, నాయకులు చెల్లుబోయిన నరేన్, యెజ్జు వాసు, ఆచంట కళ్యాణ్, డాక్టర్ అలీ, వెలుగుబంటి అచ్యుత రామయ్య, విప్పర్తి ఫణి, కట్టా జమిందర్, ముత్యాల పోసికుమార్, అంగాడ సత్యప్రియ, దేవులపల్లి సరిత, సియాద్రి శిరీష, షేక్ సమీరా, కనకమహాలక్ష్మి, కళ్యాణి రెడ్డి, పట్టపగలు వెంకటలక్ష్మి, గోలి దేవకుమార్, చొల్లంగి సచ్చగిరి, ఒంటెద్దు కృష్ణ, వవిండి నాగేంద్ర, తడాల చక్రవర్తి, కొత్తపల్లి శివాజీ, సాపిరెడ్డి సూరిబాబు, సంగీత వెంకటేశ్వరావు, తాటికొండ విష్ణు, చీకరుమిల్లి చిన్న, రేలంగి సత్యనారాయణ, వేముల ఏసుబాబు, బోప్పన సుబ్బారావు, పడాల వీర రాఘువరెడ్డి, పెయ్యల రాజేష్, చాప రాజా, నక్కా రాజేంద్ర, ముద్దాల అను, పరిమళ నాని, కోల్లి వెంకటరత్నం, ఓడూరి రాంకీ, చెరుకూరి సత్యనారాయణ, బుడ్డిగ పండు, చింతపర్తి రాంబాబు, మౌలాలి, పెనుమాక సునీల్, మద్ద దుర్గారావు, పల్లేటి చిన్న, చిచ్చర చంటి, లాయర్ శ్రీను, అరుగుల రమణ, తీటి ప్రసాద్, షేక్ నన్ను, కడలి రాంబాబు, బండి వెంకటరావు, పుట్ట పరిష్, హమీద్ భాష, ఇబ్రహీం భాష, షటర్ భాష, గూటం రాజు, నంబూరి రవి, జాన్, పందిళ్ళ భానుప్రసాద్, మెండా రాజేష్, దాసరి ధర్మ, బిళ్ళకుర్తి ముత్యాలరావు, చిలుకూరు రామకృష్ణ, చింతపర్తి చిట్టిబాబు, దాసరి శ్రీను, ముత్యం జగదీష్, గాడ సాయి, కాతేటి యేసు తదితరులు పాల్గొన్నారు.



నిండు జీవితానికి

# రెండు చుక్కలు

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 21:** పిల్లల నిండు జీవితానికి తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పిలుపునిచ్చారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల పక్కన ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ (యూహెచ్‌సీ)లో పిల్లలకు పోలియో చుక్కలు వేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. ఈ పోలియో చుక్కలు ఐదేళ్లలోపు పిల్లలను పోలియో వైరస్ నుంచి రక్షిస్తాయని సూచించారు. ఇది భారత దేశంలో పూర్తిగా అంతరించడానికి ప్రభుత్వం నడుపుతున్న పల్స్ పోలియో కార్యక్రమం ద్వారానే సాధ్యమవుతుందన్నారు. నగరంలో 153 బూతుల్లో, రాష్ట్ర వ్యాప్తంగా 38,267 బూత్‌లలో 54 లక్షల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతోందన్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో ఇంటింటికీ బృందాలు వెళ్తాయని, తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. నాయకులు మజ్జి రాంబాబు, అనసూరి శ్రీనివాస్, బర్ల గిరిజ, స్వాతి సత్యనారాయణ, ధర్మ, దాస్యం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పెరవలి సభను విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు

- మంత్రి కందుల దుర్గేష్



**తూర్పు గోదావరి జిల్లా ప్రతినిధి (మనసులో మాట), డిసెంబరు 21:** తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలిలో నిర్వహించిన అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అతి తక్కువ సమయంలో అహర్నిశలు పనిచేసి పెద్ద ఎత్తున విజయవంతం చేసిన ప్రభుత్వ యంత్రాంగానికి, పోలీసు సిబ్బందికి, స్థానిక ప్రజా ప్రతినిధులకు, కూటమి నాయకులు కార్యకర్తలకు, జన సైనికులు, వీర మహిళలకు, మీడియా ప్రతినిధులు, సిబ్బందికి .. మరి ముఖ్యంగా ప్రజానీకానికి మంత్రి కందుల దుర్గేష్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అందరి ఉత్సాహం, కేరింతలు, ఈలలతో సభకు నిండుదనం వచ్చిందన్నారు. కార్యక్రమం ఆద్యంతం అద్భుతంగా జరిగిందన్నారు. అందరి ప్రోత్సాహం కూటమి ప్రభుత్వంపై ఎల్లవేళలా ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో ఏదైనా అసౌకర్యం కలిగితే మన్నిస్తారని ఆశిస్తున్నానన్నారు. ప్రజలందరూ తనకు ఎప్పటికీ ముఖ్యమే.. మీ అభిమానం అండతోనే గెలిచాను.. ఆ గెలుపే తనను ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజాక్షేత్రంలో నిలబెట్టాయన్నారు. ఆ గెలుపే దార్శనికుడైన సీఎం చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో సభ్యుడిగా ఉండటానికి కారణమైంది.. ఆ గెలుపే ఈ రోజు పెరవలిలో బహిరంగ సభ ఏర్పాటు కావడానికి, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ సభకు రావడానికి కారణాలయ్యాయన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు రానున్న రోజుల్లో కూడా ఇలాంటి కార్యక్రమాల్లో మరింత ఉత్సాహవంతంగా పాల్గొంటారని కోరుకుంటున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజాసేవకుడిలాగా పని చేస్తానని మరొకసారి హామీ ఇచ్చారు.. తనపై విశ్వాసం ఉంచి కోరిన వెంటనే ఇంత పెద్ద ప్రాజెక్టుకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాన్ని నిడదవోలు నియోజకవర్గం పెరవలి గ్రామంలో ఏర్పాటు చేసినందుకు, మీ విలువైన సమయాన్ని ఉభయ గోదావరి జిల్లాల ప్రజల కోసం కేటాయించినందుకు డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ కు మంత్రి దుర్గేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.. ఉభయ గోదావరి జిల్లాల దశాబ్దాల కలను నెరవేర్చిన డిప్యూటీ సీఎం తమకు దైవంతో సమానమన్నారు.. తమరు ఇచ్చిన ధైర్యం, స్ఫూర్తితో నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్తామని తెలియజేస్తున్నానని వెల్లడించారు. ఈ క్రమంలో నిడదవోలు నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని ప్రజలందరికీ భరోసా ఇచ్చారు. ఎక్కడెక్కడ నుండో సభకు తరలివచ్చిన ప్రజానీకానికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభిమానులకు సభలో మీరంతా చూపించిన మహోన్నత అభిమానానికి మరొకసారి కృతజ్ఞతలు అని మంత్రి దుర్గేష్ ఆనందం వ్యక్తం చేశారు.

# హెల్మెట్ ధరించు బ్రో బాగుంటావ్



పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 21: ఉప్పాడ బీచ్ రోడ్డు మార్గంలో పిఠాపురం సర్కిల్ పోలీసులు హెల్మెట్ ధరించడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం బీచ్ పర్యటకుల సందడి నేపథ్యంలో పోలీసులు హెల్మెట్ అవగాహన కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది.సర్కిల్ పోలీసులంతా ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించి వాహనదారులకు అవగాహన కల్పించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసు సహా ఎస్సైలు మణికుమార్,వెంకటేశు,జానీ బాషా, రామకృష్ణ , పోలీస్ సిబ్బంది ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా బీచ్ రోడ్డుపై ప్రయాణించారు. ఈ సందర్భంగా పలువురు హెల్మెట్ లేని ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రమాదం జరిగినప్పుడు ప్రాణ రక్షణలో హెల్మెట్ పాత్ర కీలకమని తెలిపారు సేఫ్ డ్రైవింగ్ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు పై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా ప్రమాదాలు జరుగుతాయని డ్రంక్ అండ్ డ్రైవ్ ఎట్టి పరిస్థితుల్లోని చేయరాదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి జరిమానాలు, జైలు శిక్షలు విధిస్తున్నామని తెలిపారు. ప్రమాదంలో ఎవరైనా మరణిస్తే కుటుంబమంతా రోడ్డును పడుతుందని అలా కాకుండా రోడ్డు ప్రమాదాలు జరగకుండా అత్యంత జాగృతితో వ్యవహరిస్తే అందరూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు సహా ఇతర పత్రాలన్నింటినీ కలిగి ఉండాలని సూచించారు.



## మంత్రి సుభాష్, ముమ్మిడివరం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గుత్తుల సాయి



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 21..** కొ సీమ జిల్లా టిడిపి అధ్యక్షులుగా గుత్తుల సాయిని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అధికారంగా ప్రకటించిన సందర్భంగా ఆదివారం రామచంద్రపురంలో రాష్ట్ర కార్మికశాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం, శాలువాతో సత్కరించారు. అనంతరం ప్రభుత్వ విఫ్, ముమ్మిడివరం శాసన సభ్యుడు దాట్ల సుబ్బరాజు ను మర్యాద పూర్వకముగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు జిల్లా స్థాయి సెమీ క్రిస్మస్ వేడుకలు

-జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో..




**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 21:** జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు, తేనేటి విందు కార్యక్రమాన్ని నేటి (సోమవారం) సాయంత్రం 3 గంటలకు రాజమహేంద్రవరం నగరంలోని మంజీర సరోవర్ ప్రీమియర్ కన్వెన్షన్ హాల్, సువిశేషపురం, ఆర్ట్స్ కాలేజ్ రోడ్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖాధికారి సునీల్ కుమార్ మెల్లిమి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ సహకారంతో జిల్లా స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర లా– జస్టిస్, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఆదేశాలు మేరకు క్రిస్మస్ పండుగ ఆత్మీయత, సౌభ్రాతృత్వాన్ని ప్రతిబింబించేలా ఈ సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ వేడుకల్లో ఎంపీ, మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, మైనారిటీ వర్గాల ప్రతినిధులు, మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ పాల్గొని సెమీ క్రిస్మస్ సందేశం ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు, ముఖ్యంగా మైనారిటీ వర్గాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖాధికారి విజ్ఞప్తి చేశారు.

## 4000 సంవత్సరాల చరిత్ర కలిగిన శివాలయం లో ప్రత్యేక పూజలు




**పిఠాపురం(మనసులో మాట) డిసెంబరు 21:** పిఠాపురం మండలం పి దంతమూరు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరి సమేత నేలకంఠేశ్వర స్వామి ఆలయంలో జనవరి 3 2026 తేదీ నాడు లక్షపత్రి పూజ ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. టీ దొంతమూరు గ్రామం తో పాటు పరిసర గ్రామాలలో ఉన్న ఏకైక శివాలయం గా పేరుగాంచిన అతి పురాతన సుమారు 4000 సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయంలో జరిగే ఈ మహత్తర వేడుకలో ప్రజలందరూ పాలుపంచుకోవాలని నిర్వాహకులు కేవిపిఆర్ కిరణ్ కోరారు. నూతన సంవత్సరం జనవరి 3వ తేదీన పుష్యమి మాస ఆరుద్ర నక్షత్రం రోజు జరగబోయే అభిషేకం, లక్ష పత్రి పూజకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త కెవిపిఆర్ కిరణ్ తెలిపారు.

### తూకాల మోసాల పట్ల వినియోగదారులు

# అప్రమత్తంగా ఉండాలి

### - లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ కుమార్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 21:** వినియోగదారులు తూకాలు, కొలతల్లో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్‌కుమార్ సూచించారు. ఆదివారం రాజమహేంద్రవరం నగరంలోని వై జంక్షన్ – రైతు బజార్‌లో వినియోగదారుల వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వినియోగదారుల అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. రైతులు వినియోగించే ఎలక్ట్రానిక్ కాటాలను సంవత్సరానికి ఒకసారి లీగల్ మెట్రాలజీ శాఖ ద్వారా సీలింగ్ చేయించుకోవాలని సూచించారు. ఎరువులు, ఇతర వస్తువులు కొనుగోలు చేసే సమయంలో వినియోగదారులు తూకం సరిగా ఉందో లేదో పరిశీలించాలని అన్నారు. మొబైల్ ఫోన్‌ను కాటాపై ఉంచి బరువు సరిపోల్చుకోవచ్చని తెలిపారు. తూకం లేదా కొలతల్లో తేడాలు ఉంటే మోసాలపై వెంటనే సంబంధిత అధికారులకు, ఎస్టేట్ ఆఫీసర్‌కు లేదా 1967 లేదా 1915 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. అనంతరం అధికారులు పలు దుకాణాల్లోని ఎలక్ట్రానిక్ కాటాలు, ప్యాక్ చేసిన ఆహార తినుబండారాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు మాట్లాడుతూ జిల్లాలో వినియోగదారుల భద్రత కోసం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో బేకరీలలో కిలో ఉండాల్సిన కేకులు కేవలం 700 గ్రాములకే విక్రయిస్తున్నట్లు గుర్తించామని చెప్పారు. వినియోగదారులు ఇలాంటి సందర్భాల్లో ప్రశ్నించి తూకానికి తగిన ధర మాత్రమే చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్, లీగల్ మెట్రాలజీ శాఖ సిబ్బంది, రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.

### సీపీఐ శత వసంతాల వార్షికోత్సవాలను

# విజయవంతం చేయండి

### - పార్టీ జిల్లా కార్యదర్శి రేఖా భాస్కరరావు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 21:** స్థానిక తాడితోటలో సీపీఐ ట్రాన్స్ పోర్ట్ సెక్షన్ శాఖ సమావేశం ట్రాన్స్ పోర్ట్ సెక్షన్ అధ్యక్షుడు శాఖా కార్యదర్శి గుమ్ములూరి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ నెల 26 వ తేదీకి సీపీఐ 100 సంవత్సరాలు పూర్తిచేసుకుని 101 సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా శత వార్షికోత్సవాలు జరుగుతున్నాయని, ఈ సందర్భంగా పార్టీ శాఖలు ఉన్న అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో సీపీఐ తోరణాలతో అలంకరించి పార్టీ పతాకాలను ఆవిష్కరించరించాలని, పార్టీ చరిత్ర, వంద సంత్సరాల పార్టీ ప్రయాణంలో సీపీఐ పోరాటాలు, త్యాగాలు, విజయాలు ప్రజలకు వివరించాలని, బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో సీపీఐ పాత్ర మరువలేనిదని, సంపూర్ణ స్వాతంత్రానికి పిలుపునిచ్చిన మొట్ట మొదటి ఏకైక రాజకీయ పార్టీ సీపీఐ అని, ఈ దేశంలో భూసంస్కరణలు అమలు, రాజభరణాలు రద్దు, బ్యాంకుల జాతీయకరణ, దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడటంలో, ప్రజా సమస్యలు, కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళా హక్కుల కోసం, పీడిత, తాడిత ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే పార్టీ సీపీఐ అన్నారు. కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల అనుకూల ప్రభుత్వాలని, వాటికి వ్యతిరేకంగా పోరాడాలని, విశాఖ స్టీల్ తో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవటానికి కమ్యూనిస్టు లుగా మన పాత్ర చాలా కీలకమన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని, పేరు మార్చి నిర్వీర్యం చెయ్యటానికి కేంద్రం చట్టం చేసిందని, దానికి వ్యతిరేకంగా నేడు (22న) నిర్వహించు నిరసనలను జయప్రదం చెయ్యాలని కోరారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ కార్మిక చట్టాలను 4 కోడ్లుగా మార్చటం వల్ల కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా పోరాటాలే శరణ్యమని, పార్టీ శత వార్షికోత్సవాలు సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో 5 లక్షల మందితో ప్రదర్శన, భారీ బహిరంగ సభ జరగనున్నాయని, దానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి వీ కొండలరావు, జట్ల సంఘం ప్రధాన కార్యదర్శి సప్పా రమణ, పార్టీ సీనియర్ నాయకులు నల్లా రామారావులు మాట్లాడారు. కార్యక్రమంలో కల్లి భగవాన్ రెడ్డి, కాళ్ళ అప్పల్నాయుడు, బొండా నాగేశ్వరరావు, సిరపరుపు రామానాయుడు, పిట్టా రమణ, అల్లు అవతారం, బొండా వెంకటేశ్వరావు, దాకవరపు సత్తిబాబు, మంతెన చిరంజీవి, వారాడి దేవుడు బాబు, పీ దుర్గాప్రసాద్, పీ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి పల్స్ పోలియో

### - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట(మనసులోమాట) డిసెంబరు 21..** పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తుందని ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు రాజపుడి పీహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజ, డాక్టర్ మురళి ఆధ్వర్యంలో జగ్గంపేట పంచాయితీ కార్యాలయం వద్ద నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. జగ్గంపేట మండలం రాజపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పూజ మాట్లాడుతూ పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమం డిసెంబర్ 21 తేదీ పల్స్ పోలియో కార్యక్రమం తీసుకున్నామని అన్నిచోట్ల పల్స్ పోలియో చుక్కలు అందుబాటులో ఉన్నాయని పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి పోలియోను అరికడదామని అన్నారు. ఎమ్మెల్యే నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు నవీన్ పోలియో చుక్కలు కార్యక్రమంలో పాల్గొన్నందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని డాక్టర్ పూజా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడపా భారత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, పిల్లా చంటిబాబు, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పీలా మహేష్, బో దిరెడ్ల సుబ్బారావు, వేములకొండ జోగారావు, ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ కుటమి నాయకులు, ఏఎన్ఎంలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కాట్రావులపల్లిలో సిమెంట్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 21..** ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో ఎస్ జి రోడ్ నుండి హైస్కూల్ మీదుగా వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు 2. కోట్లతో తలపెట్టిన సిమెంట్ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా గ్రామ టిడిపి అధ్యక్షుడు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కాట్రావులపల్లి ఎస్ జి రోడ్ నుండి వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు సుమారు రెండు కోట్ల రూపాయలతో ఒక కిలోమీటర్ పొడవు సింగిల్ రోడ్డును డబల్ రోడ్డుగా ఏడు మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేసేందుకు శంకుస్థాపన చేస్తున్నామని కాంట్రాక్టర్ సుంకర వెంకటరమణ, ఇంజనీర్లు సిహెచ్ సాయికిరణ్, కేస్ రాఘవరావు కలిసి రోడ్డు తొందరగా పూర్తి చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, కొత్త కొండబాబు, ముసిరెడ్డి నాగేశ్వరరావు, కంటే రామారావు, బిక్కిన బాబి, కారి చర్ల సత్తిబాబు, పప్పు గణేష్, కాకరపల్లి కామేష్ రాయుడు శివ, సూరిమిల్లి సత్తిబాబు, మారిన శ్రీనివాస్, లంక సత్తిబాబు, పోలినాటి ఎఱ్ఱా శాస్త్రి, దమరు సింగ్ మధు, తదితరులు పాల్గొన్నారు.




## పోలియో రహిత సమాజంగా ఉండాలి

**కపిలేశ్వరపురం (మనసులో మాట ) డిసెంబర్ 21..** ప్రభుత్వం ప్రతిష్టత్మకం గా నిర్వహిస్తున్న పల్స్ పోలియో డే సందర్భంగా 5 ఏళ్ల లోపు చిన్నారులకి పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమామాన్ని తీర్చి దిద్దాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా అంగర పీహెచ్చసి డాక్టర్ పి. రత్నకుమారి మాట్లాడుతూ కపిలేశ్వరపురం మండలం వైద్య ఆరోగ్య సిబ్బంది సూపర్ వైజర్స్, ఎం.ఎల్. హెచ్.పిలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది కి పల్స్ పోలీయో శిక్షణ ఇచ్చి స్కూల్స్ కి, బస్ స్టాండ్ సెంటర్స్ వద్ద ఆసుపత్రులవద్ద ఐదు సంవత్సరాలలోపు వయసు కలిగిన పిల్లలు అందరికీ పల్స్ పోలియో కార్యక్రమం చుక్కలు వేసి, నూటికి నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని తదుపరి రెండు రోజులు 22, 23,గృహ సందర్శన ద్వారా మిగిలిపోయిన పిల్లలు ఉంటే వారిని కూడా గుర్తించి పోలియో చుక్కలు వేయాలని తెలియజేశారు. పిహెచ్సి పరిధిలో 11 పోలియో కేంద్రం లను, ఒక ట్రాన్సిట్, ఒక మొబైల్ ఏర్పాటుచేసారు. సుమారు 1277 మంది పిల్లలకు పోలియో చుక్కలను వేయడం లక్ష్యం గా నిర్వహించిన ఈ కార్యక్రమం లో ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.రామారావు, హెల్త్ విజిటర్ టి. మేరీ మణి, హెల్త్ సూపర్వైజర్ ఎం నాని బాబు, అంగన్వాడి సూపర్వైజర్– వి కుమారి, ఎం ఎల్ హెచ్ పి లు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాట్య విద్యార్థులు గజ్జెల పూజ



**పిఠాపురం, ( మనసులో మాట )డిసెంబరు 21:** స్థానిక పురాతన వేణుగోపాలస్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా నిర్వహించే సంప్రదాయం ప్రకారం, 'నటరాజ నృత్య నికేతన్' నాట్యాచార్యులు పిల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో నాట్య విద్యార్థినీ విద్యార్థులచే "సామూహిక గజ్జెల పూజ" కార్యక్రమం ఘనంగా ఆదివారం నిర్వహించబడింది. ఆలయ అర్చకులు విజయ జనార్ధనాచార్యులు పర్యవేక్షణలో శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా వినాయక పూజను నిర్వహించి, అనంతరం నాట్య కళాకారులు తమ గజ్జెలను స్వామివారి ముందు ఉంచి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. పూజానంతరం నాట్యాచార్యులు పిల్లా సత్యనారాయణ విద్యార్థులకు గజ్జెలు కట్టి, వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నాట్యాచార్యులు మాట్లాడుతూ, నాట్య కళలో గజ్జెల పూజకు విశిష్ట స్థానం ఉందని, భక్తిభావంతో ఈ విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, దేవస్థాన సిబ్బంది, సత్యనారాయణ సేవా సమితి సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వాసిరెడ్డి జమీలు ఆధ్వర్యంలో జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుక



**రౌతులపూడి (మనసులో మాట )డిసెంబర్ 21:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఉప ముఖ్యమంత్రి పుట్టిన రోజు వేడుకలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రతిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కన్వీనర్ ముద్రగడ గిరిబాబు హాజరయ్యారు. ముందుగా స్థానిక మార్క సెంటర్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు అనంతరం ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం, వృద్ధులకు ఉచిత దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా కార్యకర్తల ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి జమీల్ మాట్లాడుతూ పేదల పక్షపాతి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తండ్రి ఆశయాలను పునుకు పుచ్చుకొని ఆయన ఆశయ సాధనకై నిరంతరం పనిచేస్తున్నారని జమీలు అన్నారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతకాయల వీర వెంకట సత్యనారాయణ, జడ్పిటిసి గొళ్ళు చిన్న దివానం, రౌతులపూడి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వాసిరెడ్డి భాస్కర బాబు, మాజీ డిసిసిబి డైరెక్టర్ పులి మధు, ఎస్ అగ్రహారం సర్పంచ్ సర్నం శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మాజీ డైరెక్టర్ కేదార్ శెట్టి నాగేశ్వరరావు, మరియు రౌతులపూడి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎటపాక మండలంలో ఘనంగా వైయస్ జగన్ పుట్టినరోజు వేడుకలు



**ఎటపాక( మనసులో మాట), డిసెంబరు 21:** ఎటపాక మండలం గౌరీ దేవి పేట, గన్నవరం గ్రామపంచాయతీలో మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఎటపాక మండల వై ఎస్ ఆర్ సీపీ అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా అభిమానులు సమక్షంలో జరిగాయి. ఈ సందర్భంగా సందర్భంగా గౌరీ దేవి పేట ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్లు స్వీట్స్ మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు గ్రామ కమిటీ అధ్యక్షులు కొరకాశిల సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అలాగే అభిమానులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వారు మాట్లాడుతూ ప్రజల గుండెల్లో స్థిరమైన స్థానం సంపాదించుకున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి లక్ష్మణరావు ,కోడూరు నవీన్ కుమార్, ధారా రమేష్,ధారా రవి,ఆకుల దయాకర్, వీర ప్రకాష్, మల్లెల లక్ష్మణరావు, తామరపల్లి ప్రదీప్, ములకలపల్లి విజయ్, మొలకలపల్లి రమేష్, రామిశెట్టి వెంకన్న కురుసం రాజశేఖర్,పల్లంటి తేజ,రాంప్రసాద్,దారా సూరిబాబు,దార భద్రం, మల్యాల సాగర్, నాయకులు కార్యకర్తలు వైసిపి అభిమానులు పాల్గొన్నారు.



## జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శిగా గంధంపల్లం రాజు



**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 21..** డా.బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శిగా అమలాపురానికి చెందిన గంధం పల్లంరాజు ను నియమిస్తూ పార్టీ అధినేత, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తర్వులు జారిచేసారు. ఈ సందర్భంగా ఆదివారం గంధంపాలెం రాజును మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, అల్లాడ శరత్ బాబు, జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మండేల నాగ వెంకట ప్రసాద్ (బాబీ) జనసేన నాయకులు కొమ్ములు సురేష్, టిడిపి సీనియర్ నాయకులు రాయపరెడ్డి రాజా మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా చిట్టిబాబు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆడపా శ్రీను అత్తిలి వెంకటేశ్వరరావు, తాటికాయలు సుధీర్ బావిశెట్టి నాగబాబులు పూలదండలు వేసి ఘనంగా సత్కరించారు.

## డిస్టిక్ 103 గవర్నర్ గా తోలేటి సూర్యనారాయణ ప్రమాణస్వీకారం



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 21..** వాకర్స్ ఇంటర్నేషనల్ 34వ కౌన్సిల్ సమావేశాలు వైజాగ్ లో రెండు రోజులు అంతర్జాతీయ అధ్యక్షురాలు ప్రభావతి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సమావేశము నందు డిస్ట్రిక్ట్ 103 గవర్నర్ గా తోలేటి సూర్యనారాయణచే ప్రమాణ స్వీకారం చేయించి,అభి నందనలు తెలిపారు. గత సంవత్సర కాలంలో హెల్త్ క్యాంపులు నిర్వహణ , పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుట,వేసవి కాలంలో చలివేంద్రం నిర్వహణ ,నడు నడిపించు అనే కార్యక్రమం తీసుకొని ఎక్కువ మందికి సభ్యులుగా చేర్చుతానని, క్లబ్బులను అన్ని విధాల మంచి కార్యక్రమాలతో ముందు కు తీసుకెళ్లి మంచి పేరు తీసుకొస్తానని తెలిపారు. తదుపరి నూతన అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పి.రవి రాజు,ఏరియా వైస్ ప్రెసిడెంట్ గుప్తా, ఆర్ సి మాసవరపు భాస్కర రావు, తాజా మాజీ ఏవిపి డాక్టర్ నాగేంద్రరావు ,మాజీ గవర్నర్ సప్పా నాగేశ్వరరావు ,ఉండవల్లి సత్యనారాయణ , సూర్య నారాయణమూర్తి ,ఆకెళ్ళ సత్యనారాయణ,కీర్తి బాబ్జి , చదరం శివాజీ , కుందం సత్యనారాయణ , జల్లి సుజాత,జగ్గంపేట వాకర్ హెల్త్ క్లబ్ ఆర్సి సమ్మెట సాయిరాం డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ పుర్రే సూరన్న , మరియు వారి అల్లుడు నక్క వీర వెంకట సత్యనారాయణ వరలక్ష్మి, గణేష్, పరమేశ్వర్ తదితర వాకర్స్, మిత్రులు , పలువురు అభినందనలు తెలిపారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం నాయకులు



**రౌతులపూడి, (మనసులో మాట )డిసెంబర్ 21:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం లో రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమరాల సత్యనారాయణ మండల మాజీ ఎంపీపీ ఇట్టంశెట్టి సూర్య భాస్కర్ బాబు హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఇట్టంశెట్టి సూర్య భాస్కర్ బాబు మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లలనుండి ఐదు సంవత్సరాలలో పిల్లలకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని తద్వారా పోలియో మహమ్మారిని తరిమికొట్టాలని భాస్కర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఇట్టంశెట్టి అశోక్, మరియు రౌతులపూడి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జగ్గంపేట జడ్పీటీసీ ఆధ్వర్యంలో

# ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



**జగ్గంపేట(మనసులోమాట) డిసెంబరు 21..** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన నాయకుడని. నవరత్నాల వంటి సంక్షేమ పథకాల ద్వారా పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, వికలాంగులు,నిరుద్యోగులకు నేరుగా మేలు చేకూర్చారని. ప్రభుత్వ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పారదర్శకమైన పాలనను అందించి జన హృదయాలు గెలిచిన నిత్య పోరాటయోధుడు జగన్మోహన్ రెడ్డి ని రాష్ట్రకార్యదర్శి, ప్రత్తిపాడు,కాకినాడ రూరల్ నియోజవర్గాల పరిశీలకుడు ఒమ్మి రఘురామ్ అన్నారు. జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి ఆధ్వర్యంలో జరిగిన జగన్ జన్మదిన వేడుకలకు ఒమ్మి రఘురామ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా దివంగత మహానేత వై యస్ ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. తదుపరి కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి అభిమానుల కేరింతల మధ్య బాణాసంచా కాల్చి శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలకు, వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ వై యస్ ఆర్ ఆశయాల సాధనకు పార్టీ పెట్టి ఎంతమంది కలిసి పోటీచేసిన ఒంటరిగా పోరాడి ప్రజలకు సుపరిపాలన అందించి చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించిన నేత జగన్ అని, విద్య, వైద్యం, వ్యవసాయం,సామాజిక భద్రత వంటి కీలక రంగాల్లో జగన్ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని. గ్రామాల నుంచి పట్టణాల వరకు అభివృద్ధి ఫలాలు చేరేలా సచివాలయ వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి పాలనను ప్రజల ముంగిటకు తీసుకొచ్చారన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రజల పక్షాన నిలబడి ధైర్యంగా నిర్ణయాలు తీసుకున్న నాయకుడు జగనన్న అని. ఆయన ఆలోచనలు, ఆచరణలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త దిశను చూపించాయన్నారు. ఈ జన్మదినం సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మరిన్ని సంవత్సరా లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవ చేస్తూ, రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శ కుడిగా నిలవాలని ఆకాంక్షిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లు ఆకుల శ్రీధర్, చెరుకూరి జయరాజు, పార్టీనాయకులు రెడ్డి భానుప్రతాప్, నీలపల్లి అప్పారావు, కర్రినారాయణమూర్తి, కొట్టు శివ, దత్తి శ్రీను, గండికోట అరుణ, బండారి శ్రీను, పైల ఉదయ్, పైల నానాజీ, బాలాజీ, భాస్కరరావు, మల్లువలస శ్రీహరి, కోరాడ సుబ్బారావు, పచ్చిపులుసు వీరబాబు,పైల చైతన్య,వానశెట్టి తాతాజీ,సిమ్మ శ్రీను,తాడి రాంబాబు,సాకా రాజ్ కుమార్, పి.రామకృష్ణ,నక్కా వీర బ్రహ్మం,బత్తిన అశోక్, కమ్మరి సూరిబాబు, బత్తిన శ్రీను,పైడి మణికంఠ, మట్టాడి రాజు, నేదూరి వీరబాబు,కొల్లు యేసు, చెరుకూరి రాజ్ కుమార్, చిక్కాలసాయితేజ, వాడబోయిన శివ శంఖర్,యక్కల కోటేశ్వరరావు, సానబోయిన సత్తిబాబు,చెరుకూరి అప్పారావు, జిలాని, మేడా సత్తిబాబు,గోర్తి నాగబాబు,నాగుల కన్నయ్య, తలారి చిన్ని, బూసి వసంతకుమార్, గంగాధర్, మర్రి పృధ్విరాజ్, ఒమ్మి ప్రసాద్, దండ్రు కుమారస్వామి పాల్గొనడం జరిగింది

### జగ్గంపేట వైసీపి ఇంచార్జ్ తోటనరసింహం ఆధ్వర్యంలో

# ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

### జన్మదినం పురస్కరించుకొని మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు







**జగ్గంపేట(మనసులోమాట) డిసెంబరు 21..** రాష్ట్రవ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి తోట నరసింహం ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు జగ్గంపేట పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు ప్రస్తుత ఎంపీటీసీలు, పలువురు సర్పంచులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తోట నరసింహం స్వయంగా దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. రక్తదాన శిబిరం ప్రారంభించేముందు జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ కార్యకర్తలు నాయకులు కేకు కట్ చేశారు. అనంతరం తోట నరసింహం మాట్లాడుతూ పార్టీలో తనతో పాటు ఉన్న ప్రతి కార్యకర్త, నాయకుడు పూర్తి ఆత్మవిశ్వాసంతో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరయ్యారని ఈ సందర్భంగా అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు జగ్గంపేట నియోజకవర్గంలోని కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. దాంట్లో భాగంగానే కోటి సంతకాల సేకరణ తీసుకోవడం జరిగిందని అన్నారు. తమ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయడం కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయం అన్నారు. ఫలితంగా ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడింది అనడానికి రాష్ట్రవ్యాప్తంగా ఒక కోటి నాలుగు లక్షల 11,136 సంతకాలు చేపట్టామని ఆయన అన్నారు. సంతకాలు తీసుకోని అనంతరం గవర్నర్ కు సమర్పించడం జరిగిందని చెప్పారు. ఏ ప్రభుత్వం అయినా ప్రజలు మద్దతుతోనే ముందుకు సాగాలని అటువంటిది కూటమి ప్రభుత్వంలో నశించిందన్నారు. రక్తదాన శరీరంలో భాగంగా తన తనయుడు రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీ రాంజీ మొదటిసారిగా రక్తదానం చేయడం జరిగిందని ఆ తర్వాత కార్యకర్తలు నాయకులు పలువురు రక్తదానం ఇవ్వడం జరిగిందన్నారు. సేకరించిన బ్లడ్ గ్రూపులను ఏజెన్సీలో అవసరమైన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ అంటే జగన్ కంచుకోట అని ఈ సందర్భంగా ఆయన ఘంటాపరంగా తెలిపారు. తమ వద్ద ఉన్న కార్యకర్త నాయకులు 2014 సంవత్సరం నుంచి తనతోపాటు పనిచేసేవారిని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో జగన్ పుట్టినరోజు వేడుకలు



**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 21..** జగ్గంపేట నియోజకవర్గ వైసీపీ మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు చంటిబాబు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు తరలివచ్చాయి. ముందుగా పార్టీ శ్రేణులు చంటిబాబును గజమాలతో సత్కరించి జగన్ జన్మదిన వేడుకలను ప్రారంభించారు. జగ్గంపేట వైసీపీ మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు కేక్ తినిపించి జగన్ కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా జ్యోతుల చంటిబాబు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. నియోజకవర్గం నలుమూలల నుండి తరలి వచ్చిన వైసీపీ కార్యకర్తలకు, జగన్ అభిమానులకు ఈ సందర్భంగా జ్యోతుల చంటిబాబు విందు ఏర్పాటు చేయడం జరిగింది.

# జనం గుండెల్లో జగన్

### - ఆయన స్ఫూర్తితో పేదలకు సాయం అందిస్తా

### - జగన్ పుట్టిన రోజు వేడుకల్లో వైసీపీ జిల్లా కార్యదర్శి తాడాల చక్రవర్తి వెల్లడి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 21:** ఇచ్చిన మాటకు కట్టుబడే నిజమైన నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, వైసీపీ ప్రభుత్వ హయాంలో నవరత్నాలు అమలు చేసి జనం గుండెల్లో గూడు కట్టుకున్న జగన్ విజయ యాత్ర ఆపే శక్తి ఎవరికీ లేదని వైసిపి జిల్లా కార్యదర్శి తాడాల చక్రవర్తి తెలిపారు. బుర్రిలంకలో శనివారం రాత్రి వైసీపీ నాయకులు, కార్యకర్తల మధ్య జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నిరుపేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. తమ నాయకుడు జగన్ ఆశయ సాధన కోసం నిరుపేదలకు టీవీసీ ట్రస్టు తరపున తన వంతు సాయం అందిస్తానని చక్రవర్తి ఈ సందర్భంగా ప్రకటించారు. జగన్ పాలనలో నిరుపేదలకు, డ్వాక్రా మహిళలకు ఆర్థిక సహాయాలు, నిరుద్యోగ భృతి, వేల మంది వాలంటీర్లకు జీతాలు, లక్షల మంది పేదలకు పెన్షన్లు, కోట్ల మందికి ఇళ్ల స్థలాలు, ఇంటింటికీ రేషన్ సౌకర్యం, విద్యార్థులకు ఫీజు రాయితీలు, మెరుగైన ఉచిత వైద్యం ఇలా ఎన్నో సదుపాయాలు అందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఒక్క నిరుపేదకు సెంటు స్థలం ఇవ్వని పరిస్థితి గమనించాలని చక్రవర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొత్తపల్లి శివాజీ, తిరుమలశెట్టి శ్రీనివాస్, ఐతిలరెడ్డి తాతయ్య కాపు, దేవరపల్లి సరితా రాణి, ఊటుకూరి శైలజ, చింతపర్తి రాంబాబు, దాసరి శ్రీను, గణేశుల చక్రవర్తి, నూనె వరహాలు, రత్నం వెంకన్న బాబు, తోపాటి దుర్గాజి, బిల్లుకుర్తి ముత్యాలరావు, చెరుకూరి రామకృష్ణ, గాడి శ్రీను, ఆలమూరు శ్రీను, చెల్లుబోయిన ప్రసాద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో పల్స్ పోలియో విజయవంతంగా ప్రారంభం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 21:** తూర్పు గోదావరి జిల్లాలో పల్స్ పోలియో టీకాల కార్యక్రమం ఆదివారం విజయవంతంగా ప్రారంభమైందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే వెంకటేశ్వర రావు తెలిపారు. ఆదివారం ఉదయం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా నగరంలోని కంబాల పేట, ఆనంద్ నగర్, క్వారీ మార్కెట్ లలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తదితర ప్రాంతాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆయన వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేశారు. జిల్లా వ్యాప్తంగా 0%-%5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించేందుకు మొత్తం 1,080 పోలియో బూత్‌లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని 1,89,550 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలనే లక్ష్యంతో విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించినట్లు వివరించారు. పిల్లలందరికీ పూర్తి స్థాయిలో పోలియో రక్షణ కల్పించేందుకు అవసరమైన సిబ్బంది, మందులు, లాజిస్టిక్ ఏర్పాట్లు పూర్తిగా సిద్ధం చేసినట్లు డీఎంహెచ్ఓ తెలిపారు. 0-5 ఏళ్ల లోపు పిల్లలున్న తల్లిదండ్రులు తప్పనిసరిగా సమీప పోలియో బూత్‌కు వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 21:** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ముమ్మిడివరంలో మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో భారీ కేకును కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ జగన్ హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు పేదల గుండెల్లో శాశ్వతంగా ఉంటాయన్నారు. విద్య, వైద్యం, రైతు భరోసా, మహిళా సంక్షేమం అమలు చేసి కోట్లాది కుటుంబాలకు భరోసాగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో పితాని బాలకృష్ణ, పెనుమత్స చిట్టి రాజు,నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, జడ్పిటిసి కుడుపూడి శంకర్రావు,కాశి బాలముని కుమారి,కోలా బాబ్జి,సరిపెల్ల రామకృష్ణంరాజు లతో పాటు మూడు మండలాలు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు

## తప్పకుండా వెయ్యాలి





**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 21:** ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయాలని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు తాడి నరసింహారావు పేర్కొన్నారు. పల్స్ పోలియో కార్యక్రమం లో ఆదివారం నరసింహారావు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యం భద్రమైతేనే సమాజ భవిష్యత్తు బలంగా ఉంటుందని, తల్లిదండ్రులు ఎవ్వరూ నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా పోలియోను పూర్తిగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో వారు స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కూటమి నాయకులు, వైద్య-ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

### వాడపల్లి వెంకన్న నిత్యానంద ట్రస్టుకు

## రూ 1లక్ష 50వేలు విరాళం



**కొత్తపేట( మనసులో మాట )డిసెంబర్ 21..** ఏడువారాల వెంకన్నగా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్ కు విజయవాడ మాచవరం చెందిన ఎస్.టి.పి.రాఘవ్ కుమార్, పద్మావతి దంపతులు రూ, 1లక్ష 116, విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావుకు అందజేశారు. అలాగే కృష్ణాజిల్లా కైకలూరు మండలం చాటకై చెందిన గంటసాల నాగరాజు, నీరాజాక్షి,దంపతులు రూ,55 వేల 980 నిత్య అన్నదాన ట్రస్ట్ కు విరాళం అందజేశారు దాతలకు స్వామి ప్రత్యేక దర్శనం చేయించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ శ్రీనివాస్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతుల నవీన్ కు శుభాకాంక్షలు తెలియజేసిన పరిమి బాబు

**జగ్గంపేట (మనసులోమాట) డిసెంబరు 21..** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించిన గండేపల్లి మండల జడ్పిటిసి సభ్యుడు పరిమి బాబు ఆధ్వర్యంలో గండేపల్లిమండల తెలుగు యువత అధ్యక్షుడు సుంకవల్లి రమేష్ సారంగ బాబు, సీనియర్ పాత్రికేయులు పండు తదితరులు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరిమి బాబు మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు పాటుపడిన మా నాయకుడిని మళ్ళీ జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు ఎంతో ఆనందంతో ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసిఘనంగాసత్కరించుకుంటున్నామని అన్నారు.

## నిత్య అన్నదాన ప్రసాద ట్రస్ట్ కు విరాళాలు




**అయినవిల్లి )మనసులో మాట) డిసెంబరు 21:** ప్రసిద్ధి చెందిన అయినవిల్లి శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యా న్నదాన పథకానికి అమలాపురానికి చెందిన కే రవీంద్రబాబు కుటుంబ సభ్యులు ఆదివారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం లో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి రూ. 25 వేల రూపాయలు ఆలయ అర్చకులకు అందజేశారు. అలాగే కాకినాడ వాస్తవ్యులు ఎం ఫణి రాఘవేంద్ర కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి రూ. 10,000 విరాళాన్ని అర్చకులు అందజేశారు. ఈ సందర్భంగా వేద పండితులు వేదాశీర్వచనంఅందజేసి శేష వస్త్రములతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని తీర్థప్రసాదాలను వారికి అందజేశారు.

## నేడు యధావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక - కలెక్టర్



**అమలాపురం( మనసులో మాట) డిసెంబరు 21:** ప్రజలకు అత్యంత చేరువుగా సుపరిపాలన అందించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్, మున్సిపల్ జిల్లా స్థాయిలలో నిర్వ హించడం జరుగుతో%శీ%దని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 22 వ తేదీ సోమవారం యధా విధిగా స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు జిల్లాస్థాయి లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లాస్థాయి అధికారులు ఉదయం 10 గంటలనుండి 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా సత్వర సేవలను అంది స్తోందన్నారు. సోమవారం యధా ప్రకారం అన్ని స్థాయిల్లో కూడా ప్రజా ఫిర్యాదుల వేదిక కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాల యాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సివల్ కార్యాల యాల్లో నేరుగా సమర్పించ వచ్చునని అలాగే, ఇంటి నుంచే ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం%ఎవవనశీఖఎ. ఖజూ.స్ర్శీజ.ఱఅ% ను అందు బాటులో ఉంచిందని అదేవిధంగా ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 టోల్ ఫ్రీ సంబర్కు కాల్ చేయవచ్చునన్నారు ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, నమయానుకూలంగా పరి ష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని అర్జీదారులు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# రాజమండ్రిలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహా సభలు

**- మార్చి 10, 11, 12 తేదీలలో.. - మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయండి**

**- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ సుబ్బారాయుడు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 21:** ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 6 వ మహా సభలు చారిత్రక రాజమహేంద్రవరం నగరంలో 2026 మార్చి 10, 11, 12 తేదీలలో నిర్వహించనున్నట్టు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ సుబ్బారాయుడు తెలిపారు. ఆదివార%శీ% ఉదయం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా విస్తృత స్థాయి సమావేశం యూనియన్ గౌరవ అధ్యక్షుడు తాటిపాక మధు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పీ సుబ్బారాయుడు మాట్లాడుతూ

కేంద్రంలోని ప్రతిష్టాత్మకమైన 44 కార్మిక చట్టాలను మోడీ సర్కార్ నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులకు తీరని ద్రోహం చేశారన్నారు. పార్లమెంటులో చట్టాలను చర్చలు జరిపి ఆమోదింప చేసుకోవాల్సిన సాంప్రదాయక పద్ధతికి తిలోదకాలు ఇచ్చి డైరెక్టుగా క్యాబినెట్లో ఆమోదం తెలుపుకొని భారత కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి మోదీ నెట్టివేశారన్నారు. కార్మికుడి ఎనిమిది గంటల పని విధానం జన్మతః లభించిన హక్కును హరించి 10 నుంచి 12 గంటలు వరకు పెంచుకునే వెసులుబాటును ఆయా యాజమాన్యాలకు కేంద్రంలోని మోడీ కల్పించడం మూలంగా శ్రమ దోపిడికి తెరలేపారన్నారు. ఏదైనా ప్రభుత్వ ప్రవేట్ సంస్థల్లో ఏడు మంది సభ్యులతో యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు ఉండేదని, నేడు ఆయా సంస్థల్లో సగానికి పైగా సభ్యులు ఉంటేనే యూనియన్ ఏర్పాటుకు నూతన చట్టం అర్థం తెచ్చిందన్నారు. కార్మికులు తమ సమస్యలు, హక్కులు పరిష్కారం కోసం 14 రోజుల గడువుతో సమ్మెను చేసుకునే హక్కు ఉండేదని, దానిని ఈ నూతన చట్టం ద్వారా వంద రోజులకు గడువు పొడిగించడం మూలంగా ఆయా సంస్థల్లోని యాజమాన్యాలు కార్మికులను లోబర్చుకోవడం, భయభ్రాంతులకు గురి చేయడం, పనుల్లోంచి తొలగించడం వంటి చర్యలకు పాల్పడి కార్మికులను సంఘటితం కాకుండా వారి సమస్యలు పరిష్కారానికి ఉద్యమించే హక్కును సమ్మె చేసే హక్కును హరింపజేసే నల్ల చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. కార్మికుడు రిటైర్మెంట్ అవుతూనే సహజంగా తాను దాచుకున్న సొమ్మును గ్రాట్యూటీ గా ప్రభుత్వం చెల్లించే సొమ్ములను పదవీ విరమణ పొందిన నాడే చెక్కుల రూపంలో అందించేటువంటి చట్టాన్ని కాలరాస్తూ సంవత్సరం తర్వాత గ్రాట్యూటీ అందించేందుకు నూతన నల్ల చట్టాన్ని తీసుకురావడంతో కార్మికుడు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండేళ్లకోమారు లేబర్ కాన్ఫరెన్స్ పెట్టి ప్రభుత్వం తరపున, యాజమాన్యాలు, కార్మికుడు కార్మిక సంఘాలు కూర్చొని ప్రభుత్వ ప్రైవేట్ రంగంలోని సంస్థల్లో నెలకొన్న సమస్యలపై చర్చించి అనంతరం చట్ట సభల్లో కార్మికులకు అనుగుణంగా చట్టాలు రూపొందించుకునే హక్కులు ఉండేవని కానీ నేడు మోడీ గత ఎనిమిది సంవత్సరాలుగా ఆ సాంప్రదాయాన్ని కొనసాగించడం లేదన్నారు. అంతర్జాతీయ లేబర్ సదస్సులో సభ్య దేశాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి అక్కడి తీర్మానాలను అన్ని దేశాలు అమలు చేస్తుంటే కేంద్రంలోని మోడీ సర్కార్ అంతర్జాతీయ లేబర్ అగ్రిమెంట్లను ఖాతరు చేయకుండా కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ ఆదానీలాంటి కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్నారన్నారు. కార్పొరేట్లకు అనుగుణమైనటువంటి చట్టాల్లో భాగంగానే రాత్రిపూట పనివేళల్లో మహిళా కార్మికులు ఉద్యోగులు నిర్బంధంగా పనిచేయాల్సిందేనంటూ నూతన నల్ల చట్టాన్ని తీసుకురావడం శ్రామిక మహిళల హక్కులను కాలరాయడమేనని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నల్ల చట్టాలను రద్దు చేయాలని కేంద్రంపై ఒత్తిడి తేవలసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందుకు భిన్నంగా కేంద్రం కన్నా ముందు బిజెపి పాలిత రాష్ట్రాల కన్నా ముందు గానే రాష్ట్రంలో క్యాబినెట్లో పది నుంచి 12 గంటల పని విధానానికి ఆమోదం తెలపడం కార్మిక ద్రోహం అన్నారు. ఈ కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేయకుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కార్మికుల ఉసురు తగిలి కుప్పకూలుతాయని వారు హెచ్చరించారు. తాటిపాక మధు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఆప్కస్ కార్మికులందరినీ తక్షణమే పర్మినెంట్ చేయాలని, 60 సంవత్సరాల నిండిన కార్మికులను తొలగిస్తే వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింప చేయాలని, పెన్షన్ సౌకర్యం అమలు చేయాలని, వారి వారసత్వంగా కుటుంబీకులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పెరుగుతున్న జనాభాగానుగుణంగా సిబ్బందిని పెంచాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వర్తింపచేయాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా ఏఐటీయూసీ కే సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనాల దుర్గమ్మ, జిల్లా అధ్యక్షుడు రెడ్డి రమణ, కార్యదర్శి అల్లం వెంకటేశ్వరరావు, సామర్లకోట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు, బొత్స శీను, కసింకోటి కిషోర్, ముమ్మిడివరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శీలం వెంకటేష్, పిఠాపురం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సాకారామకృష్ణ, కాకినాడ మున్సిపల్ వర్కర్స్ నాయకులు బొబ్బిలి శ్రీనివాసరావు, తుపాకుల లక్ష్మీనారాయణ, రామచంద్రపురం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అమలు దాస్ మాచరయ్య, కొవ్వూరు మున్సిపాలిటీ నాయకులు సత్య కుమార్, కాకి శారద, బంగారు గిరిబాబు, వీరబాబు, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# రజకుల ను ఎస్సీల్లో చేర్చాలి

**- ముమ్మిడివరం లో రజక ఆంకాంక్ష సభ**

**- జిల్లా నలుమూలలనుండి భారీగా తరలివచ్చిన రజకలు ముమ్మిడివరం పురవీధులలో ర్యాలీ**



**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 21:** రజక వృత్తిదారుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, రజకుల ను ఎస్సీల్లో చేర్చాలని ఎ. పి. రజక వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ కార్పోరేషన్ ఛైర్పర్సన్ సి. సావిత్రి పేర్కొన్నారు. సావిత్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధులుగా ప్రభుత్వ విఫ్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, మాజీ శాసన మండలి ఉపసభాపతి రెడ్డి సుబ్రహ్మణ్యం,మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు పాల్గొన్నారు. దాట్ల సుబ్బరాజు మాట్లాడుతూ మన ప్రియతమ నాయకులు నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ స్థాపనతోనే బీసీ లకు రాజకీయ ప్రాదాన్యం ఇవ్వడం తో బీసీ లలో రాజకీయ చైతన్యం తో ముందుకు దూసుకుపోతున్నరన్నారు. అట్టడుగున ఉన్న అనేక కులాలలకు చట్టసభలలో స్థానం దక్కిందన్నారు. రజకులంతా కూటమి ప్రభుత్వం నకు పూర్తిగా అండగా ఉన్నారు.. మీ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మరో ముఖ్య అతిధి మాజీ శాసన మండలి ఉప సభాపతి రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో బీసీ లకు 34శాతం రిజర్వేషన్లు అమలైతే వైస్సార్ పార్టీ వచ్చిన తరువాత పదిశాతం తగ్గించి బిసిలకు ద్రోహం చేశారన్నారు తిరిగి బిసిలకు ప్రాదాన్యత నివ్వడానికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు.. బట్టలకు ఉన్న మురికిని వదలగొట్టినట్లే సమాజంలో ఉన్న మురికిని వదలగొట్టడానికి రజకులంతా చైతన్య వంతంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వివిధ రాష్టాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో వలే రజకులను మన రాష్ట్రం లో కూడా ఎస్సి లలో చేర్చాలనీ, రజకుల కొరకు రక్షణ చట్టం చేయాలని, 50 సం'లు నిండిన రజకులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రజకులకు కేటాయించిన చెరువులను ఆక్రమణలనుండి తొలిగించి ఇప్పించాలని, జి. వో. 27 ప్రకారం దోభి పోస్టులును రజకులతోనే భర్తీ చెయ్యాలని తదితర డిమాండ్లు పరిష్కారం కోరుతూ ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని సభలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమం లో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, రాష్ట్రం లో వివిధ ప్రాంతాలనుండి వచ్చిన రాష్ట్ర రజక కార్పోరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ సెల్

**నిర్వహించిన మంత్రి సుభాష్ - విద్యార్థులు ఒత్తిడిని జయించాలి**

**- విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర అభివృద్ధికి మూలం - అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**



**రామచంద్రపురం(మనసులో మాట ) డిసెంబరు21..** రామచంద్రపురంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు కళాశాల ప్రాంగణంలో జరిగిన విద్యార్థుల గ్రీవెన్స్ సెల్ కు వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు తమ విద్యా సంబంధిత సమస్యలు, ఫీజులు, స్కాలర్షిప్లు, హాస్టల్ వసతులు, ఉద్యోగ అవకాశాలు, ఫీజు రియంబర్స్మెంట్, హాస్టల్లో త్రాగునీటి సమస్యలు, బస్సు సౌకర్యం తదితర అంశాలపై వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రతి సమస్యను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర అభివృద్ధికి మూలాధారమని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని తెలిపారు. అవసరమైన చోట విధానపరమైన మార్పులు కూడా చేపడతామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా విద్యార్థుల ఒత్తిడిని జయించి , అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యను ప్రోత్సహిస్తూ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా 123 మంది విద్యార్థులను దత్తత తీసుకొని చదివిస్తున్నామన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ పేదరికం కారణంగా ఏ ఒక్కరు చదువుకు దూరం అవ్వకూడదనే ఉద్దేశంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. విద్యకు సంబంధించి ఏ సమస్య ఉన్న తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు సీడాప్ ద్వారా ఉచిత వసతి భోజనం కల్పించి శిక్షణ ఇస్తామని జేడీఎం కిరణ్ మంత్రి కు తెలియజేశారు. ఈ అవకాశాన్ని అమలాపురం, కాకినాడ, రాజమండ్రి, సామర్లకోట, ముమ్మిడివరం ప్రాంతాల వారు వినియోగించుకోవాలని సూచించారు. ఈ గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రఘువీర్, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ పేపకాయల భాస్కరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ, స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ టిడిపి అధ్యక్షుడు ఉండవెల్లి శివ, ఉపాధి ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ్ కుమార్, విద్యాశాఖ అధికారులు, కళాశాల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థులు సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ నిర్వహించిన మంత్రి సుభాష్ కు విద్యార్థులు ఈ కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



## కోడి పందెం కి సిద్ధం అంటున్న

# పందెం రాయుళ్ళు

**ముమ్మిడివరం (మనసులో మాట) డిసెంబరు 21:** ముమ్మిడివరం నియోజకవర్గం లో సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. పందెం రాయుళ్లు కోడి పందాలకు సిద్ధం అవుతున్నారు. ఈ సారి కోట్లలో పందాలు జరగడం ఖాయం అనే వాదన బలంగా వినిపిస్తుంది. ఎక్కడ ఎలా బరులు ఏర్పాటు చెయ్యాలి. ఎవరు ఎవరు సిండికేట్ గా ఉండాలి, వీఐపీలు, పందెం కాసే వారికి ఎలాంటి మర్యాదలు చెయ్యాలి, పందాలు నిర్వహణ ఎలా జరపాలనే అంశాలపై పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. పందెం రాయుళ్లను ఆకట్టుకునేందుకు వినూత్న ప్రయోగాలు, బహుమతులు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

గోదారి జిల్లాల్లో జరిగే కోడిపందాలుకు తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, రాయలసీమ, తో పాటు కొంతమంది ఇతర దేశాల నుండి అధిక సంఖ్యలో వస్తుంటారు. అలానే ప్రకృతి అందంగా పేరు గాంచిన ముమ్మిడివరం ప్రాంతంలో కూడా ఎక్కువ గా ఈ సంక్రాంతి రోజుల్లో బడా పందాలే జరుగుతాయి. ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ ఫుల్ జోష్ మీద ఉంటాదని అంచనా వేస్తున్నారు. పందాలు కోసం కోడి పుంజులను రెడీ చేస్తున్నారు. సంవత్సరం నుండి మకాంలలో పందెం పుంజులను బలిష్టంగా తయారుచేస్తున్నారు. బాదం, జీడిపప్పు, కోడిగుడ్డు, వేట మాంసం, ఆకుకూరలు వేసి బలంగా మేపుతున్నారు. ఉదయం, సాయంత్రం వ్యాయామం చేయిస్తున్నారు. పందెం సమయంలో కోడి పుంజులకు గస రాకుండా ఉండేందుకు నీటి తొట్టెలో ఈత కొట్టిస్తున్నారు.

కోళ్ళను పెంచలేని పందెం రాయుళ్లు మంచి జాతి పుంజులను మకాం దగ్గరకు వెళ్ళి పోటీ పడి మరీ కొంటున్నారు. గట్టిగా పోరాడే పుంజుల రేట్లు మామూలుగా లేవు. జాతి పుంజులు ఒక్కొక్కటి యాభై వేల నుండి రెండు లక్షలు వరకూ అమ్ముడుపోతున్నాయి. గత సంవత్సరం వైరెస్ , వ్యాధులతో కోళ్ళు మృత్యువాత పడ్డాయి. అందువల్ల ఈ సంవత్సరం వీటి డిమాండ్ బాగా పెరిగింది. ముమ్మిడివరం, రాజుపాలెం, పల్లి పాలెం, మురముళ్ల, తాళ్లరేవు, కోరంగి, కాట్రేనికోన, చల్లపల్లి వంటి ప్రాంతాల్లో కోడి పందాలు జోరుగా సాగుతాయి. ఇప్పటికే ఇక్కడికి దగ్గరగా ఉండే అమలాపురం, యానాం ప్రాంతాల్లోని హెూటల్ అన్ని పండగ పేరు చెప్పి అడ్వాన్స్ బుకింగ్ అవుతున్నాయని సమాచారం.

ఈ సంక్రాంతికి కోట్లలో పందాలు జరగడం ఖాయం.రూ.10 వేలు, .50 వేలు, లక్షల్లో పందాలు వేసేందుకు సిద్ధం అవుతున్నారనే ప్రచారం పందెం రాయుళ్ల నుంచి వినిపిస్తుంది. ఏ సమయంలో ఏ పందెం వెయ్యాలి. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయంలో ఎలాంటి పుంజులను వదలాలి అనేది కొత్తగా ప్లాన్ చేస్తున్నారు. మామూలుగా కోళ్ళ రంగులు, జాతిని బట్టి పందాలు వేస్తారు. ఇప్పటికే కొంతమంది పందెం రాయుళ్లు కుక్కుటశాస్త్రాన్ని పాటించడం మొదలుపెట్టారు. పందెం రాయుళ్ల జోష్ తో ఈ సారి సంక్రాంతి మరింత సందడిగా మారనుంది.

## పర్యాటకులతో కలకలాడుతున్న లోల్ల లాకులు



**కొత్తపేట (మనసులో మాట ) డిసెంబర్ 21..** పర్యాటకులతో లొల్ల లాకులు ఆదివారం కళకళలాడింది. పలు సినిమా షూటింగ్ లు చిత్రీకరించిన ప్రాంతం కావడంతో సెల్ తో సెల్ఫీలు తీసుకుంటూన్నరు. పచ్చని చెట్లు కాలువల్లో ప్రవహించే నీరు పర్యటనలను ఆకట్టుకున్నాయి, జంట కాలువలలో ప్రవహించే కెరటాలను చూసి ఆనందిస్తున్నారు. చిత్రాల్లోని సన్నివేశాలను గుర్తు చేసుకుంటున్నారు. ఇక్కడ సినిమా షూటింగులు జరుపుకుంటే విజయం సాధిస్తాయని నిర్మాతల నమ్మకంతో ఇక్కడ ఎన్నో సినిమా షూటింగులు జరుపుకున్నారు. జనవరి 11, 12,13, తేదీలలో సర్ ఆర్థర్ కాటన్ ట్రోఫీ పడవ పోటీలను ఈత పోటీలను, జరిపేందుకు ప్రభుత్వం ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు.

## ఘనంగా మాజీ సీఎం జగన్ పుట్టినరోజు సంబరాలు



**కపిలేశ్వరపురం (మనసులో మాట) డిసెంబర్ 21..** బడుగు బలహీన వర్గాలు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన జగనన్న తిరిగి ముఖ్య మంత్రి కావడం తధ్యమని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తనయుడు వైసీపీ పార్టీ యువనేత తోట పృథ్వి రాజ్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మండల వైసీపీ పార్టీ నేతలు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కపిలేశ్వరపురం, అంగర, టేకి తదితర గ్రామాల్లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిలువెత్తు కాంశ్య విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, ఎంపీపీ జుత్తుగ వెంకట లక్ష్మి,వైస్ ఎంపీపీ గుణ్ణం భాను ప్రసాద్, మాజీ ఎంపీపీ లు మేడిశెట్టిసత్యవేణి,దుర్గారావు, సాక శ్రీనివాస్, మండల పరిషత్ విప్ పలివెల మధు,మాట్లాడుతూ దేశ రాజకీయవేత్తల్లో నిబద్ధత కలిగిన నాయకుడిగా జగన్మోహన్ రెడ్డి ముందు వరుసలో ఉంటారని కొనియాడారు. పేదల పక్షపాతి అయిన జగన్మోహన్ రెడ్డి చేసేదే చెప్తారని,చెప్పింది కచ్చితంగా చేస్తారని అన్నారని అంటూ జగన్మోహన్ రెడ్డి తిరిగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూటం సత్యనారాయణ, వైసీపీ రాష్ట్ర నాయకులు పుట్టా కృష్ణబాబు,ఏ ఎం సి మాజీ చైర్మన్ నక్కా సింహాచలం,సలాది వీరబాబు, ఎంపీటీసీ గొల్లపల్లి సోనియా, యర్రం శెట్టి నాగేశ్వరావు, కట్టా మురళి,అర్ టీ ఐ మండల కన్వీనర్ పిప్పర సంపదరావు, పోలిశెట్టి గణేష్, పసలపూడి శ్రీనివాస్, వైస్సార్సీపి తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# పంచుల సమరంలో పతకాల వర్షం..

**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 21:** పిఠాపురంలో రెండు రోజులు పాటు జరిగిన రాష్ట్రస్థాయి మహిళా బాక్సింగ్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా కోచ్ లక్ష్మణరావు వివరాలు తెలిపారు ఓవరాల్ ఛాంపియన్షిప్ విన్నర్స్ గా విశాఖపట్నం జిల్లాకు చెందిన క్రీడాకారులు పథకాలు కైవసం చేసుకున్నారన్నారు. రన్నర్స్ గా కాకినాడ జిల్లా మూడవ స్థానంలో నెల్లూరు జిల్లాలు క్రీడాకారులు నిలిచారని అని తెలిపారు. విజేతలుగా నిలిచిన బాక్సింగ్ క్రీడాకారులకు మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ పిఠాపురం ఇన్చార్జి ఎస్ వి ఎస్ ఎల్ వర్మ బహుమతి ప్రధానం చేశారు. కాకినాడ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమిడి సెట్టి నాగేంద్ర కుమార్ ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఐ వెంకటేశ్వరరావు పి మధుసూదన్ రావులు ఈ కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారుణులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారుణులను జాతీయస్థాయి పోటీలకు ఉత్తర ప్రదేశ్ గ్రేటర్ నోయిడాలో డిసెంబర్ 31 నుండి జనవరి ఐదు వరకు పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

మహిళల బాక్సింగ్ పోటీలను చూసేందుకు క్రీడాభిమానులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. క్రీడాకారులు క్రీడాభిమానులతో ప్రాంగణమంతా సందడి నెలకొంది.

# సైన్స్ ఫెయిర్ రిజిస్ట్రేషన్ ప్రారంభం






**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 21:** స్థానిక శ్రీ సత్య సాయి గురుకులం లో సోమవారం ఉదయం ప్రారంభం అవుతున్న జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా ప్రారంభం అయిందని జిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు తెలిపారు.

జిల్లాలోని అందరు విద్యార్థులను సంబంధిత ప్రధానోపాధ్యాయులు ఈ వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించుటకు సరియైన రక్షణ తో తీసుకురావాల్సిందిగా కోరారు. మొత్తం 290 ప్రదర్శన లు వస్తాయని, ఆదివారం సాయంత్రానికి దాదాపు 98 వరకూ ప్రదర్శన లు రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. కొవ్వూరు డీవైఈఓ దిలీప్ కుమార్, రూరల్ ఎంఈఓ తులసిదాస్, జిల్లా సైన్స్ఆఫీసర్ జీవీఎన్ఎస్ నెహ్రూ, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కోలా సత్యనారాయణ, మంగిన రామారావు, వైవీ రామారావు, రమణ రావు, ఏ మల్లేశ్వర రావు, చక్రధర్, సత్యసాయి గురుకులం ప్రిన్సిపాల్ గుర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# వక్తృత్వం లో రాష్ట్ర స్థాయి కి మల్లాం విద్యార్థిని ఎంపిక



**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 21:** జాతీయవినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యాశాఖ, పౌర సరఫరాల శాఖ ల సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల కు నిర్వహించిన వివిధ పోటీల్లో ఎలక్యూషన్(ఇంగ్లీష్)లో పిఠాపురం మండలం మల్లాం విద్యార్థిని రాష్ట్ర స్థాయి కి ఎంపిక అయ్యింది. మల్లాం జిల్లా పరిషత్ హై స్కూల్ లో తొమ్మిదవ తరగతి చదువతున్న టి. లోహిత సత్య శ్రీ మండల, జిల్లా స్థాయి లో ప్రథమ స్థానం లో నిలించింది. ఈ నెల 23 న విజయవాడ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో లోహిత పాల్గొనుంది. ఈ సందర్భంగా లోహిత ను పాఠశాల ప్రధానోపాధ్యులు గాజుల మురళి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులు బుర్రా అనుబాబు, విద్యాకమిటి చైర్మన్ వీరబాబు తదితరులు అభినందించిన వారిలో ఉన్నారు.

# అమరావతిలో కూటమి ప్రభుత్వంకి బిగ్ షాక్

## - వై యస్ ఆర్ సీపీ లో చేరిన టిడిపి నాయకులు



**పల్నాడు,డిసెంబర్ 21,( మనసులో మాట):** రెడ్ బుక్ పరిపాలనలో జరుగుతున్న అన్యాయలు, అరాచకాలకు విసుగు చెంది పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో ఆదివారం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ లో అమరావతి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వైసీపీలో చేరారు . ఈ సందర్భంగా టీడీపీ నాయకులు షేక్ మొహమ్మద్ రఫీ, షేక్ షమీముల్లా, షేక్ షారుఖ్, షేక్ జరీనా, షేక్ షాజాది,షేక్ మీరాబీలకు నంబూరు శంకరరావు వై యస్ ఆర్ సీపీ కండువా వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ అత్యధిక సీట్లతో అధికారం సాధించాం అనే అహంతో కూటమి ప్రభుత్వం రాష్టంలో రాక్షస పాలన కొనసాగిస్తుందని అన్నారు. కూటమి పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని మళ్ళీ జగనన్న ప్రజా సంక్షేమ పాలన త్వరలో వస్తుందని పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. ప్రభుత్వ పాలన చూసి కూటమి నాయకులే అసంతృప్తితో ఉన్నారని త్వరలో వైసీపీ కి క్యూ కడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రెండే రెండు చుక్కలు

# చిన్నారుల జీవితానికి రక్షణ కవచం – కలెక్టర్



**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 21:** నవజాత శిశు ఆరోగ్యభద్రత ఐదు సంవత్సరాల లోపు చిన్నారుల జీవితానికి రెండే రెండు పోలియో చుక్కలు రక్షణ కవచంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చిన్నారుల తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పట్టణ పరిధిలోని ఈ. డ బ్ల్యూ. ఎస్ కాలనీ నందు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేసే కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిం చాల్సిందిగా రాష్ట్ర ప్రభు త్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని వాటిని సద్వినియోగం చేసు కోవాల్సిందిగా తల్లిదండ్రుల ను ఆయన కోరారు. పోలియో వంటి మహమ్మారి వ్యాధి తమ పిల్లలకు సంక్ర మించకుండా ఉండేందుకు ఎంతో ఖరీదైన వ్యాక్సిన్ ఉచితంగా పిల్లలకు అందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం పిల్లల పాలిట వరంగా మారిందన్నారు. నవజాత శిశు వుల వైద్య రక్షణకు ప్రత్యేక సహాయ సహకారాలను అందిస్తు న్నామని వాటిని తల్లిదం డ్రులు సద్వినియోగం చేసుకోవలసిందిగా ఆయన కోరారు. నవజాత శిశువుల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ ప్రభుత్వం తీసుకుందని దీనిలో భాగంగా భవిష్య త్తులో ఎటువంటి అంటూ వ్యాధులు సంక్రమించ కుండా ఉండేవిధంగా వాక్సినేషన్ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా చిన్నా రులకు ఇస్తున్నామన్నారు. చిన్న పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోక పోతే పిల్లలకు పోలియో వైరస్ సోకే ప్రమాదం ఉంటుందన్నారు ఈ వైరస్ ముఖ్యంగా నాడీ వ్యవస్థపై దాడి చేస్తుందని. దీనివల్ల శాశ్వత పక్షవాతం వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఒక్కోసారి ఈ వైరస్ శ్వాస కోశ కండరాలపై ప్రభావం చూపి ప్రాణాపాయానికి కూడ దారితీయ వచ్చు న్నారు అందుకే పోలియో టీకా ఒక రక్షణ కవచం లాంటిదని, ఈ టీకా ద్వారా పిల్లల భవిష్యత్తును మనం కాపాడినవారమవుతామ న్నారు. నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలు అవసరమనే అంశంపై తల్లిదండ్రులకు అవగాహన పెంచి పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సమిష్టిగా ముం దుకు సాగాలన్నారు.డి ఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు దొర మాట్లాడుతూ పోలి యో చుక్కలు వేయించక పోతే శాశ్వతమైన అంగవై కల్యం పోలియో వల్ల చేతులు, కాళ్లు శాశ్వతంగా పనిచేయక జీవితాంతం ఇబ్బందులు కలిగిస్తుం దన్నారు.పోలియో బారిన పడిన పిల్లలు చదువు, ఆటలు, శారీరక అభివృద్ధి లో వెనుకబడి పోతారన్నా రు.జీవితాంతం వైద్య సమస్యలు పోలియో వచ్చిన తర్వాత పూర్తి చికిత్స లేదనీ జీవితాంతం మందులు, ఫిజియోథెరపీ అవసరం కావచ్చునన్నారు

కుటుంబంపై ఆర్థిక భారం

దీర్ఘకాల చికిత్సలు, సంరక్ష ణ వల్ల కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు పెరుగుతాయ న్నారు.సమాజానికి ముప్పు

ఒక చిన్నారి చుక్కలు వేయించకపోతే, ఇతర పిల్లలకు కూడా వైరస్ వ్యాప్తి చెందే ప్రమాదం ఉంటుంది.పోలియోకు మందు లేదు నివారణే మార్గం, నివారణకు మార్గం పల్స్ పోలియో రెండు చుక్కలు జీవితాంతం రక్షణ అన్నారు ఒక్కో పిల్లవాడికి కాకుండా సమాజం అంతటికి రోగ నిరోధక శక్తి పెరిగి ఆరోగ్య వంతమైన నేటి పిల్లలే భావి భారత పౌరులుగా నిలు స్తారన్నారు ఈ కార్యక్రమం లో స్థానిక తాసిల్దార్ దివాకర్ ఆరోగ్య కేంద్రం వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలతో చిన్నారులకు ఎటువంటి రోగాలు దరిచేరవు




**పల్నాడు, డిసెంబర్ 21, (మనసులో మాట):** పోలియో చుక్కలు వేయించడం వలన చిన్నారులకు ఎటువంటి రోగాలు దరిచేరవని బెల్లంకొండ మండల టిడిపి నాయకులు గుంజా గంగారావు అన్నారు. బెల్లంకొండ మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు చాలని, ప్రభుత్వం దృఢమైన సంకల్పంతో ప్రతి సంవత్సరం డిసెంబర్ 21వ తేదీన ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయిస్తుందని, ప్రభుత్వం చేస్తున్న ఇటువంటి కార్యక్రమానికి మండలంలోని ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజమే లక్ష్యం

## మండల టిడిపి అధ్యక్షులు పోతుల



**గండేపల్లి (మనసులో మాట) డిసెంబర్ 21..** పోలియో మహమ్మారిని తరిమికొడదాం. రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు రాష్ట్రంలో పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పల్స్ పోలియో కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మోహన్ రావు తెలిపారు. ఐదేళ్లలోపు వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం గండేపల్లి మండలంలో పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన జాతీయ పల్స్ పోలియో నిర్మూలన కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ పోలియో ఒక ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ, సమయానికి పోలియో చుక్కలు, టీకాలు వేయించడం ద్వారా పూర్తిగా నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు తదితర ప్రాంతాల్లో 38,267 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా తమ 5 సంవత్సరాల లోపు పిల్లలను దగ్గరలోని పోలియో కేంద్రాలకు తీసుకువెళ్లి టీకా వేయించాలని కోరారు. అలాగే 22,23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మోహనరావు సూచించారు. పోలియో రహిత రాష్ట్రం మన అందరి బాధ్యత అన్నారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందిద్దామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు కంటిపూడి సత్యనారాయణ, పైల వెంకన్న, అక్కిన సుదర్శన్రావు, బొల్ల సతీష్, అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతీ పౌరుడి బాధ్యత

## - టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 21:** పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా స్థానిక 50వ వార్డులో లాలా చెరువు హై స్కూల్, హోమియో డిస్పెన్సరీలలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో నివారణపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. ప్రతి తల్లిదండ్రులు 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పని సరిగా వేయించాలని పిలుపునిచ్చారు. చిన్నారుల భవిష్యత్తును సురక్షితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు.




# ఏపీ పోలీసులకు ఇక సంక్షేమ రుణాలు ఒక్క రోజులోనే

- ఏపీ పోలీసుల కోసం 'APOLIS' ఆటోమేటెడ్ లోన్ సిస్టమ్ ప్రారంభం
- మూడు నెలల నుంచి ఒక్క రోజుకు తగ్గిన సంక్షేమ రుణాల మంజూరు
- 'APOLIS' మొబైల్ యాప్‌ను ఆవిష్కరించిన డీజీపీ

**అమలాపురం (మనసులో మాట) డిసెంబరు 21:** ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ సిబ్బంది సంక్షేమం కోసం ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది. సంక్షేమ రుణాల మంజూరు ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేస్తూ "APOLIS" (ఆటోమేటెడ్ పోలీస్ ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్) అనే నూతన విధానాన్ని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ప్రారంభించారు. ఈ కొత్త విధానం ద్వారా గతంలో మూడు నెలల సమయం పట్టే సంక్షేమ రుణ మంజూరు ప్రక్రియ ఇప్పుడు కేవలం ఒక్క రోజులోనే పూర్తవుతుంది.

ఈ సందర్భంగా డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఒక పోలీస్ ఉద్యోగికి తన కుమార్తె వివాహం కోసం రూ.3 లక్షల సంక్షేమ రుణాన్ని కొత్త వ్యవస్థ ద్వారా తక్షణమే మంజూరు చేసి విడుదల చేశారు. అవసరమైన పత్రాలను పరిశీలించిన తర్వాత, దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే రుణం అందించేలా ఈ వ్యవస్థను రూపొందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

పోలీసు శాఖలో పరిపాలనా విధులను సులభతరం చేసేందుకు, కాగిత రహిత పాలనను ప్రోత్సహించేందుకు 'APOLIS' ఈఆర్‌పీ ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చేశారు. డీజీపీ కార్యాలయం నుంచి బెటాలియన్లు, యూనిట్ కార్యాలయాల వరకు అన్ని విభాగాలను ఈ ప్లాట్‌ఫామ్ పరిధిలోకి తీసుకువస్తారు. భవిష్యత్తులో మెరుగైన నిర్ణయాల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీలను కూడా దీనికి అనుసంధానం చేయనున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'APOLIS' మొబైల్ యాప్‌ను కూడా డీజీపీ ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా సిబ్బంది సులభంగా సంక్షేమ రుణాలు, సెలవుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అలాగే పే-స్లిప్స్, మెడికల్ రిపోర్టులు, పోలీస్ శాలరీ ప్యాకేజీ వివరాలను కూడా చూసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీజీపీ ఎన్. మధుసూదన్ రెడ్డి, ఐజీపీ సిహెచ్. శ్రీకాంత్, డీఐజీ అన్బు రాజన్‌తో పాటు పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజానికి

# రెండు చుక్కలే చాలు




**పల్నాడు, డిసెంబర్ 21, (మనసులో మాట):** పోలియో రహిత సమాజాన్ని ఏర్పాటు చేసుకునేందుకు రెండు చుక్కలే చాలని మండల టిడిపి నాయకులు వెన్న సీతారామరెడ్డి అన్నారు. బెల్లంకొండ మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామం ఎస్టీ కాలనీలో గల పాఠశాలలో పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు చుక్కల మందుతో పోలియో రహిత సమాజాన్ని నిర్మించుకోవచ్చున్నారు. అధికారులు ఎంతో అవగాహన కల్పించడంతో ప్రజల్లో చైతన్యం పెరిగి ప్రతి ఒక్క తల్లిదండ్రి తన బిడ్డలకు పల్స్ పోలియో చుక్కలు వేయించేందుకు క్యూ కడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మన్యం వెంకటేశ్వర్లు, ఆశా వర్కర్ అంజలీదేవి, అంగన్వాడీ టీచర్ వెన్న పద్మశ్రీ పాల్గొన్నారు.

## గెద్దనాపల్లి గ్రామస్తులతో

# పోలీసుల ముఖా ముఖీ



**కిర్లంపూడి (మనసులోమాట) డిసెంబరు 21..** శాంతి భద్రతలకు సంబంధించిన విషయాలు,ఈవ్ టీజింగ్,ఎటువంటి జూదములు లేకుండా చూడాలని, సైబర్ మోసాలు, దొంగతనముల నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు,మత్తు పదార్థాలు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని, పోలీస్ సేవల కోసం 100,112, కాకినాడ జిల్లా పోలీస్ వాట్సప్ నెంబర్ 94949 33233,కిర్లంపూడి ఎస్సై 9440904834, జగ్గంపేట సీఐ 9440796529, ఎస్డీపీవో పెద్దాపురం 9440796508 కు తెలియ చేయాలని వారికి సీఐ మొబైల్ ఫోన్ నెంబర్లు కార్డ్స్ ఇచ్చి పోలీస్ సంబంధిత సేవలకు సమాచారం ఇవ్వాలని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సీఐ వై అర్ కే కిర్లంపూడి ఎస్సై జి సతీష్,సిబ్బంది పీసీ శివగంగ,శివప్రసాద్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## పిఠాపురంలో ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

- భారీ కేక్ కట్ చేసిన మాజీమంత్రి వంగా గీత
- ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ
- రాబోయే ప్రభుత్వం వైసీపీ దే కాబోయే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డే.

**పిఠాపురం మనసులో మాట డిసెంబరు 21 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం పిఠాపురం నియోజకవర్గంలో పండగల నిర్వహించారు పార్టీ శ్రేణులు ఈ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా పిఠాపురంలోని వైసీపీ కార్యాలయం వద్ద వంగా గీత భారీ కేకును కట్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తలకు తినిపించారు ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డికి ఆమె పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పార్టీ శ్రేణులు భారీ ర్యాలీగా పట్టణంలోని ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి చేరుకున్నారు అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి వారితో కలిసి జగన్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.

**రాబోయే ప్రభుత్వం వైసీపీ దే కాబోయే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డే..**

ఈ సందర్భంగా వంగా గీత మాట్లాడుతూ ప్రజా నాయకుడు జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వచ్చే ఎన్నికల్లో ఆయన విజయం ఖాయమని ఆమె దేమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో వైసీపీ నాయకులు, సోషల్ మీడియా టీం, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే ప్రభుత్వ ధ్యేయం - మాజీ ఎమ్మెల్యే వర్మ



**పిఠాపురం, (మనసులో మాట) డిసెంబరు 21..** దేశాన్ని పోలియో రహితంగా మార్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పిఠాపురం నియోజకవర్గ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ పేర్కొన్నారు. ఆదివారం 'జాతీయ పల్స్ పోలియో' దినోత్సవాన్ని పురస్కరించుకుని పిఠాపురం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్మ స్వయంగా చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్ల లోపు వయసున్న ప్రతి బిడ్డకు తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలను వికలాంగత్వం బారి నుండి కాపాడుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఆయన వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందిరా నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ బత్తుల జయరాం పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఆరోగ్య శాఖ కార్యకర్తలు, ఆశా వర్కర్లు స్థానిక నేతలు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా విగ్రహం ప్రారంభోత్సవం



**పిఠాపురం, ( మనసులో మాట) డిసెంబరు 21:** పిఠాపురం పట్టణం జగ్గయ్య చెరువు నందు కో-ఆపరేటివ్ అర్బన్ మాజీ చైర్మన్ బాలపల్లి రాంబాబు అధ్యక్షతన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని లాంఛనంగా ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దానం లాజర్ బాబు,సగర కార్పొరేషన్ డైరెక్టర్ మొగలి అప్పారావు విచ్చేశారు.ఈ సందర్భంగా బాలపల్లి రాంబాబు మాట్లాడుతూ జగ్గయ్య చెరువు ఏర్పడి సుమారు 30 సంవత్సరాలు కావస్తుందని ఈ సందర్భంగా వంగవీటి రంగా విగ్రహాన్ని యువకులు అందరం కలిసి ఏర్పాటు చేయడం జరిగిందని ఈయన ఒక వర్గానికి కానీ ఒక జాతికి కానీ సంబంధించిన వ్యక్తి కాదని అందరికీ సంబంధించిన వ్యక్తిని అటువంటి వ్యక్తి విగ్రహం ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకం ఈనెల 26 ఆయన వర్ధంతిని అత్యంత ఘనంగా నిర్వహింస్తామని అన్నారు. అనంతరం ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దానం లాజర్ బాబు మాట్లాడుతూ బాలి పల్లి రాంబాబు ఆధ్వర్యంలో జగ్గయ్య చెరువులో వంగవీటి రాధా విగ్రహం ఏర్పాటు చేయడానికి ఎంతో కృషి చేశారని, వంగవీటి రాధా ఎంతో అభ్యుదయ భావాలు కలిగిన వ్యక్తిని అటువంటి వ్యక్తి విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందదాయకమని, బడుగు బలహీన వర్గాల కోసం పోరాడుతూనే ఆయన వీరమరణం పొందారని అన్నారు. అనంతరం సగర కార్పొరేషన్ డైరెక్టర్ మొగలి అప్పారావు మాట్లాడుతూ వంగవీటి రంగా ఎంతోమందికి ఆదర్శనీయమని అటువంటి విగ్రహం ఏర్పాటు చేయడం చాలా సంతోషమని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జగ్గయ్య చెరువు యువకులు తదితరులు పాల్గొన్నారు

# వాడవాడలా ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు

### ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



**తాళ్లరేవు (మనసులో మాట), డిసెంబరు 21:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం తాళ్లరేవు మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక చెరువుగట్టు సెంటర్లో ని వైఎస్ రాజశేఖర్రెడ్డి విగ్రహం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జెడ్పీటీసీ సభ్యుడు దొమ్మేటి సామ్యూల్ సాగర్, పార్టీ రాష్ట్ర నాయకుడు చింతలపాటి శ్రీనివాసరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు జగన్ బర్త్ డే కేకును కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి ఆశయాలను నెరవేర్చేవిధంగా సీఎం జగన్ పాలన చేసారన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పనిచేసి పేదల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించారన్నారు. కుల,మతాలకు అతీతంగా జగన్ అందరికీ సమానంగా సంక్షేమ పథకాలు అందించారని కొనియాడారు. అనంతరం స్థానిక సామాజిక ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసారు. ముమ్మిడివరంలో జరిగిన రక్తదాన శిబిరంలో మండలానికి చెందిన సుమారు 25 మంది రక్తదానం చేసారు.

**50 మందికి చీరలు, 50 మందికి దుప్పట్లు పంపిణీ..**

జగన్ పుట్టిన రోజు సందర్భంగా నీలపల్లి పంచాయతీలో పార్టీ ముమ్మిడివరం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పందిరిపల్లి రాజేష్ ఆర్థిక సహాయంతో 50 మంది మహిళలకి చీరలు పంపిణీ చేసారు. పటవల పంచాయతీ కొత్తూరులో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 50 మందికి దుప్పట్లు, పండ్లు, బియ్యం పంపిణీ చేసారు. జార్జీపేట పంచాయతీలో జగన్ పుట్టినరోజు సందర్భంగా జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. కేకు కట్ చేసి, బాణాసంచా కాల్చి సందడి చేసారు. లచ్చిపాలెం పంచాయతీలో జరిగిన జగన్ పుట్టిన రోజు వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాలలో పార్టీ నాయకులు రేవు మల్లీశ్వరి, దడాల జగదీశ్వరరావు, ధూళిపూడి నాగేంద్రప్రసాద్, కొపనాతి నాగరాజు, పెట్ల సూర్యనారాయణరాజు, సర్పంచ్లు వెంటపల్లి నూకరాజు, ముద్దన వెంకట శివరామ ప్రసాద్. పెయ్యల మంగేష్, పంపన రామకృష్ణ, శాఖ శంకరుడు, ఎంపీటీసీ సభ్యులు పోతుల రత్నకుమారి, మోర్త భీమాబాయి, కోరుకొండ కిరణ్కుమారి, రచ్చ ముత్యాలు, నాయకులు నందికోళ్ల శ్రీమన్నారాయణ, చిట్టూరి చలపతి, బొంతు మోహన్, కొప్పిశెట్టి వెంకట్, పిల్లి మణికంఠ, మట్టా లింగమూర్తి, సంగాడి శ్రీనివాస్, వేగేశ్న రమేష్ రాజు, దవులూరి శ్రీరామ్మూర్తి, రేవు నాగేశ్వరరావు, సంగాని దాసు, పేర్ని ఆదినారాయణ మూర్తి, అనిశెట్టి శ్రీనివాసరెడ్డి, కామాడి భైరవమూర్తి, కె.లోకేష్, కొల్లు శ్రీను, రెడ్డి నాగు, చందు, వాసు. తదితరులు పాల్గొన్నారు.



# అన్ని పాఠశాలలోనూ 'ముస్తాబు' అమలు చేయాలి

### - డీఈఓ వాసుదేవరావు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 21:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోజు వారీ శుభ్రతా క్రమ శిక్షణా కార్యక్రమం"ముస్తాబు" అన్ని పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా విద్యా శాఖాధికారి కంది వాసుదేవరావు తెలిపారు. స్థానిక శ్రీ సత్యసాయి గురుకులంలో జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యాజమాన్య ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి వివరాలు తెలియజేశారు. ఉత్తర్వులలో నిర్దేశింపబడిన పద్ధతులను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు.

ముస్తాబు కార్యక్రమం

రోజు వారీ శుభ్రతా అలవాట్లను బలోపేతం చేయడానికి ఉద్దేశించినదని, "ముస్తాబు" అంటే సుందరంగా, శుభ్రంగా, తయారై ఒక క్రమ శిక్షణతో స్కూల్ కి రావడం అని, ఇది ఒక తప్పనిసరి శుభ్రతా అలవాటు చేయాలన్నదే ప్రభుత్వసంకల్పం అన్నారు.

స్వర్ణాంధ్ర-శుభ్రాంధ్ర,, వాష్ ఇన్ స్కూల్స్ కార్యక్రమాలను సమన్వయం చేసి ఇది రూపొందించారన్నారు. ప్రతీ పాఠశాలలోనూ ముస్తాబు కార్నర్ ఏర్పాటు చేసి, సబ్బు, అద్దం, టవల్, నెయిల్ కట్టర్, దువ్వెన, బకెట్, మగ్ అందుబాటులో ఉంచాలి.

విద్యార్థులు లీడర్ లుగా ఏర్పాటు చేసి కార్యక్రమం అమలుచేస్తూ, ఉపాధ్యాయులు, హెచ్ఎం పరిశీలిస్తూ ఉండాలన్నారు. తలను శుభ్రంగా దువ్వుకుని, యూనిఫామ్ నీట్ గా ధరించి, షూ వేసుకుని, బాలురు ఇన్ షర్ట్ చేసుకుని, బాలికలు రెండు జడలు వేసుకుని, చున్నీ తో నీట్ గా స్కూల్ కి రావాలన్నదే లక్ష్యం అన్నారు. దీని వల్ల పాఠశాలకు ఆలస్యంగా రావడం తగ్గి, హాజరు పెరగడం, ఆరోగ్యం మెరుగుపడటం, క్రమశిక్షణ పెరగడం వంటి ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం అమలుపై పర్యవేక్షణ ఉంటుందని, నెలవారీ నివేదికలు తీసుకుని ఉత్తమం గా అమలు చేసిన పాఠశాలల కు పురస్కారాలు కూడా అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ ఏడీ వెంకట్రాజు, కొవ్వూరు డివిజన్ డీవైఈఓ బీ దిలీప్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, సత్య సాయి గురుకులం ప్రిన్సిపల్ గుర్రయ్య, విద్యా శాఖ కార్యాలయ సిబ్బంది, జిల్లా లోని ప్రైవేటు పాఠశాలల హెచ్ఎంలు, యాజమాన్యాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జనం గుండెల్లో జగన్...

- ఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలలో పాల్గొన్న రాజమండ్రి సిటీ ఇంచార్జ్, జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్...
- రక్త దాన శిబిరం, పేదలకు దుప్పట్లు, మహిళలకు చీరల పంపిణీ...
- వెల్లువెత్తిన జగనన్న అభిమానులు, నాయకులు...
- ఆయన స్ఫూర్తి తో పేదలకు సాయం అందిస్తా....అందరికీ ఎల్లప్పుడు తోడుగా ఉంటా
- మాజీ ఎంపీ మార్గాని భరత్





**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 21:** ఇచ్చిన మాటకు కట్టుబడే నిజమైన నాయకుడు జగన్ అని, వైసీపీ ప్రభుత్వ హయాంలో నవరత్నాలు అమలు చేసి జనం గుండెల్లో గూడు కట్టుకున్న జగన్ ను ఆపే శక్తి ఎవరికీ లేదని జాతీయ అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. నగరంలో ఆదివారం వైసీపీ నాయకులు, కార్యకర్తల మధ్య జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి నిరుపేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. తమ నాయకుడు జగన్ ఆశయ సాధన కోసం తన వంతు సాయం అందిస్తానని భరత్ ఈ సందర్భంగా ప్రకటించారు. డ్వాక్రా మహిళలకు ఆర్థిక సహాయాలు, వేల మంది వాలంటీర్లకు జీతాలు, లక్షల మంది పేదలకు పెన్షన్లు, కోట్ల మందికి ఇళ్ల స్థలాలు , ఇంటింటికి రేషన్ సౌకర్యం, విద్యార్థులకు ఫీజు రాయితీలు, మెరుగైన ఉచిత వైద్యం ఇలా ఎన్నో సదుపాయాలు అందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఒక్క నిరుపేదకు సెంటు స్థలం ఇవ్వని పరిస్థితి గమనించాలని భరత్ అన్నారు. అసలు మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి గెలిచిన తరువాత కూటమి ప్రభుత్వం మొఖం చాటేస్తోందన్నారు. అమ్మ ఒడి, గోరు ముద్ద, రైతు భరోసా, నాడు నేడు, ఇలా ఎన్నో ప్రజల సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసిన ఘనత మన జగనన్నదే అన్నారు. ప్రతీ పండగ సమయానికి ఆడ పడుచులకు ఏదో పథకం పేరుతో డబ్బు అందజేసిన మన జగనన్న ను 2029 లో తిరిగి గెలిపించుకుని మరల సుస్వరాజ్య స్థాపనకు అందరం కంకణం కడదామని భరత్ కోరారు. ధన్వంతరి బ్లడ్ బ్యాంక్ నందు సిటీ యువజన విభాగం అధ్యక్షుడు బిల్డర్ చిన్నా ఆధ్వర్యంలో సుమారు 100 మంది రక్తదానం చేసి జననేత పట్ల తమకున్న ప్రేమను తెలియపరిచారు.

కోటగుమ్మం వద్ద ఉమ, వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. జాంపేట వద్ద సుభాని మిత్ర బృందం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మోరంపూడి జంక్షన్ వద్ద 40 అడుగుల జన నేత ఫ్లెక్సీ కి

పాలాభిషేకం చేసిన భరత్ అనంతరం కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లు మహిళలకు చీరలు భరత్ పంపిణీ చేశారు.

అక్కడే పోలియో కేంద్రం వద్ద చిన్నారికి భరత్ పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో భరత్ తో పాటు రాష్ట్ర గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ చందన నాగేశ్వర్ పాల్గొన్నారు. అలాగే సిటీ పార్టీ శ్రేణులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, ప్రజలు పాల్గొన్నారు.



# మహానేతకు అపూర్వ గౌరవం

- మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో యానాంలో డాక్టర్ వైయస్ఆర్ స్మృతి మందిరం నిర్మాణం
- డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ని సన్మానించిన మల్లాది కృష్ణారావు
- తరలివచ్చిన నాయకులు, అభిమానులు

**అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 21:** ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి యానాం నియోజకవర్గానికి చేసిన మేలుకు కృతజ్ఞతగా, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు సొంత నిధులతో యానాం లో నిర్మించిన డాక్టర్ వైయస్ఆర్ స్మృతి మందిరం నేడు రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తోంది. పట్టణ పరిధిలో యర్రాగార్డెన్స్ లో మల్లాడి కృష్ణారావు నివాసం ఎదుటే లక్షల విలువైన స్థలాన్ని కొనుగోలు చేసి రెండస్తుల్లో నిర్మించారు. ఈరోజుతో మల్లాది కృష్ణారావు రాజకీయాలలోకి వచ్చి 36 ఏళ్లు అవుతోంది, దానిని పురస్కరించుకుని, మహానేత రాజశేఖరరెడ్డి ఇక్కడి ప్రజలకు చేసిన మేలుకు కృతజ్ఞతగా ఆయన పేరున నిర్మించిన ఈ మందిరాన్ని, గో నిలయాన్ని ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. అలానే, రాజ్యసభ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ రాజ్యసభ ఎంపీ విజయసాయి రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కెవీపీ రామచంద్రరావు, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాష్ రావు,తదితర నాయకులు పాల్గొన్నారు. ప్రారంభోత్సవంలో భాగంగా మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ని సన్మానించిన మల్లాది కృష్ణారావు. మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తో పాటు అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్బీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, అనపర్తి మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్ రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సొంబత్తుల చంటి, పెదపూడి మండల వైయస్ఆర్సీపీ కన్వీనర్ గుత్తుల రమణ పాల్గొన్నారు.

# మార్మోగిన జగన్నినాదం

- కుతుకులూరు గ్రామంలో అంబరాననంటిన వైయస్ జగన్ జన్మదిన వేడుకలు
- గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతాల నిర్వహణ
- కార్యక్రమంలో ప్రసంగించిన వైయస్ఆర్సీపీ నాయకులు
- పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి
- వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు



**అనపర్తి ( మనసులో మాట) డిసెంబర్ 21:** అనపర్తి మండలం కుతుకులూరు గ్రామంలో వైయస్ఆర్సీపీ శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి, జన్మదిన వేడుకలు ఈరోజు మధ్యాహ్నం అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు, అలాగే నియోజకవర్గ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జన్మదిన వేడుకల్లో భాగంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సహా పలువురు వైయస్ఆర్సీపీ నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని పేర్కొన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన అనేక సంక్షేమ పథకాలకు ఆయనే నిదర్శనమని అన్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జగనన్న జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

### - ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

**అనపర్తి (మనసులో మాట) డిసెంబర్ 21:** అనపర్తి మండల వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామవరం, కుతుకులూరు పీహెసీ ల ఆధ్వర్యంలో 6251మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. వైద్యాధికారులు మాట్లాడుతూ, పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయలన్నారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
సోమవారం 22 డిసెంబర్ 2025


## రెండు పల్స్ పోలియో చుక్కలు జీవితాంతం రక్షణ అవుతాయి..







**ధర్మవరం డిసెంబర్ 21 (మనసులో మాట)..** రెండు పల్స్ పోలియో చుక్కలు జీవితాంతం రక్షణ అవుతాయని ఎం.ఎల్ హెచ్ పి పరిమళ, ఆశా వర్కర్స్ సావిత్రమ్మ, సరస్వతి, అంగన్వాడి టీచర్ రామాంజనమ్మ, తెలిపారు. ఈ సందర్భంగా రావులచెరువు గ్రామంలో టిడిపి నాయకుడు చెన్నారెడ్డి ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. వచ్చిన తల్లిదండ్రులకు పల్స్ పోలియోపై అవగాహన సదస్సును కూడా నిర్వహించారు. అంతేకాకుండా అపూహలకు పోకుండా తప్పకుండా అందరూ పల్స్ పోలియోను వేయించుకోవాలని వారు తెలిపారు. ఇందులో భాగంగా వచ్చిన వారందరికీ ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు పల్స్ పోలియో చుక్కలను వేయించడం జరిగిందని వారు తెలిపారు. తల్లిదండ్రులు ఎన్ని పనులు ఉన్నా తప్పకుండా ఈ పల్స్ పోలియో చుక్కలను వేయించుకోవాలని తెలిపారు. ఇంకనూ మిగిలి ఉన్నవారికి ఈనెల 22, 23వ తేదీలలో ఇంటింటికి వచ్చి చుక్కలని వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ సావిత్రమ్మ, సరస్వతి, అంగన్వాడి టీచర్ రామాంజనమ్మ, పాల్గొన్నారు

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ధర్మవరం డిసెంబర్ 21 (మనసులో మాట)..** మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నాయకులు, కార్యకర్తలు నిర్వహిస్తున్నారు. పట్టణంలో, పాండురంగస్వామి సర్కిల్ లొ ఉన్న "వై యస్ ఆర్ విగ్రహం" వద్ద "వై యస్ ఆర్ ఖకాంగ్రెస్ పార్టీ-యస్ సి - యస్ టి సెల్ నాయకుల ఆధ్వర్యంలో "కేక్ కట్ చేసి" ఆనందంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు చౌడప్ప దేవరకొండ రమేష్ మాట్లాడుతూ 2029 లో శ్రీ వై యస్-జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ధర్మవరానికి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి యశీ యల్ ఎ" గా గెలిపించుకుంటామనీ తెలిపారు. అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కునుతూరు గోపాల్, గుజ్జల బొమ్మన్న,సాకే వెంకటేష్,వెంకటరమణ స్వామి,బాలు, బాబయ్య, గుర్రం శ్రీనివాసరెడ్డి,గడ్డం కుళ్లాయప్ప, చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయి, చాందుబాషా,అమర్నాథ్ రెడ్డి, గోరకాటి పురుషోత్తంరెడ్డి, కత్తె పెద్దన్న, చెలిమి పెద్దన్న, యల్లయ్య,బుశెట్టి రామకృష్ణ,బాలం గోపాల్, షేక్ సుభాన్ బాష, సాదిక్ వలి, రామలింగ,సుబ్రమణ్యం, వెంకటరమణ,భార్గవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హిందూ సమ్మేళనం విజయవంతం

## - అధ్యక్షుడు గుద్దిటి రామచంద్ర





**ధర్మవరం డిసెంబర్ 21 (మనసులో మాట)..** పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానములు హిందూ సమ్మేళనం కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. వేల సంఖ్యలో హిందువులందరూ కూడా పాల్గొన్నారు. ముఖ్య వక్తగా అఖిల భారతీయ సహ సంఘటన హిందూ జాగరణ మంచ్ ఉజ్జయిని దేవేంద్ర,ఈ కార్యక్రమానికి కోన కన్యాశ్రమం గౌరవాధ్యక్షులు దత్తానంతగిరి స్వామి, అయ్యప్ప సేవ సమితి గురు స్వామి విజయకుమార్, విజయలక్ష్మి హాస్పిటల్ డాక్టర్ మదన్మోహన్, విశ్వహిందూ పరిషత్ విభాగం కార్యవాహ పులిచర్ల వేణుగోపాల్, ఇస్కాన్ సంస్థ ప్రతినిధి మాధవదాస్ ప్రభు, రాష్ట్ర బీసీ మహిళ సంఘం అధ్యక్షురాలు సంకారపు జయశ్రీ, పాల్గొన్నారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ భారతదేశము వేద భూమి అని కర్మభూమి అని పుణ్యభూమి అని పవిత్ర భూమి అని తెలిపారు. నేడు మన దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉంది అని తెలిపారు. సృష్టిలో ఉన్న అన్ని జీవరాసులు సుఖంగా ఉండాలని ప్రార్థన చేసేదే హిందువే అని తెలిపారు. హిందూ సమాజాన్ని సంఘటితం చేసి, హిందుత్వ పునాదిపై మన దేశం శక్తివంతంగా సమృద్ధిమైనా ఆధ్యాత్మిక ప్రేయరిత సంఘటిత దేశంగా నిలవడం జరుగుతోందని తెలిపారు. రాష్ట్రీయ స్వయంసేవకు సంఘ్ 100 సంవత్సరాల ప్రయాణంలో గణనీయమైన విజయం సాధించిందని తెలిపారు. సమాజం పట్ల ఆత్మీయ భావనతో ,సానుకూలంగా, ప్రక్రియంగా ఉన్న అనంతమైన సజ్జన శక్తిని సంఘటిత రూపంలో, సమాజ పరివర్తనలో మన అందరి భాగస్వామ్యం కావాలని తెలిపారు. మనమందరము కలిసి 2047 సంవత్సరం నాటికి భారతదేశం విశ్వగురు స్థానం సాధించే సంకల్పం కోసమే ఈ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా యోగ ప్రదర్శన కూడా నిర్వహిస్తూ యోగా వలన కలుగు ప్రయోజనాలు కూడా నిర్వాహకులు వివరించారు. కోలాటం, కరాటే ,నాటకము లాంటివి అందరినీ ఆకట్టుకున్నాయి. కుటుంబ విలువలు సామాజిక, సమరసత, పర్యావరణం, స్వదేశీ, రాజ్యాంగ విలువలు గూర్చి పూర్తి దశలో ప్రధాన వక్తలు మాట్లాడారు. ఈ సమ్మేళనంలో వేల కొలది ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



పలమనేరు డిసెంబర్ 22( మనసులో మాట): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పలమనేరు నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో జరిగాయి. పలమనేరు మార్కెట్ యార్డ్ వద్ద ఉన్న వైయస్సార్ విగ్రహం దగ్గర పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ చేతుల మీదుగా కేక్ కట్ చేశారు. అనంతరం కేకును కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.సంక్షేమం అంటే మాటలు కాదు చేతల్లో చేసి చూపించిన నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి. 2019 నుంచి 2024 వరకు ముఖ్యమంత్రిగా ఆయన అందించిన పాలన దేశ రాజకీయాల్లో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలిచిందన్నారు. అధికారం ప్రజలపై ఆధిపత్యం చెలాయించడానికి కాదు, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి అన్న భావనతో వైయస్ జగన్ ఐదేళ్ల పాలన సాగిందని, జగనన్న పాలనలో అమలైన నవరత్న పథకాలు రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు భరోసాగా నిలిచాయి. రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం, అమ్మ ఒడి ద్వారా తల్లుల చేతుల్లోకి పిల్లల చదువుల బాధ్యత, వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం ఇవన్నీ ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకొచ్చాయని పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ తెలిపారు. ఈ కార్యక్రమంలో హేమంత్ కుమార్ రెడ్డి, చెంగారెడ్డి, మండి సుధా, మురళీకృష్ణ,ఎస్ కె ఎస్ జాఫర్, శ్రీనివాసులు రెడ్డి, ప్రహల్లాద, కమల్, శ్యామ్ సుందర్ రాజ్, నాగరాజ్, హేమంత్, నరేష్, మూర్తి, రెడ్డప్ప రెడ్డి, ముజ్జు, ప్రసాద్ రెడ్డి, రఘునాథ్, కోదండరామయ్య, రవి, హేమంత్ యాదవ్, హరీష్, సెట్, రహీంఖాన్, హైదర్, భారీ సంఖ్యలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పేరును మార్పు చేయడానికి వ్యతిరేకంగా

### - డిశంబర్ 22 న జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలి - సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు పిలుపు



**పలమనేరు డిసెంబర్ 22 ( మనసులో మాట):** భారత కమ్యూనిస్టు పార్టీ పలమనేరు నియోజకవర్గం ముఖ్యుల సమావేశం చెన్నకేశవులు అధ్యక్షతన జరిగింది.సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును బిజెపి మోడీ ప్రభుత్వం మార్చడానికి వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో డిసెంబర్ 22న నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఐ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటం ఉద్యమంలో బ్రిటిష్ వారితో పోరాటం చేసి ప్రజలతో మమేకమై జాతిపిత అనే బిరుదుని సాధించిన మహాత్మా గాంధీ పేరును మార్చి వి. బి.జి.రాంజీ అనే పేరు పెట్టడం దుర్మార్గపు చర్యని తీవ్రంగా ఖండించారు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్చకపోతే ప్రజలే తగిన గుణపాఠం చేపతారని హెచ్చరించారు.సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి చంద్ర, ఏ ఐ వై ఎఫ్ తమిళనాడు రాష్ట్ర నాయకులు పి.ఆర్. ప్రకాష్, సిపిఐ జిల్లా జిల్లా సమితి సభ్యులు పి.రఘు, పి.గజేంద్రబాబు పలమనేరు నియోజకవర్గం కార్యదర్శి చెన్నకేశవులు, పట్టణ పలమనేరు పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబు, జిల్లా సమితి సభ్యులు వి.రమేష్ లు పాల్గొన్నారు

## సాహిత్యాన్ని శ్రద్ధగా అధ్యయనం చేసే రచయిత పలమనేరు బాలాజి

### సాహిత్య సామాజిక అధ్యయనశీలి పలమనేరు బాలాజి

### రెండున్నర దశబ్దాల పలమనేరు బాలాజి సాహిత్య కృషే సాహిత్యమే సత్యాన్వేషణ పుస్తకం




**పలమనేరు డిసెంబర్ 22( మనసులో మాట) :** ఆదివారం సాయంత్రం హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న జాతీయ పుస్తక ప్రదర్శనలో పలమనేరు బాలాజీ వ్యాస సంపుటి "సాహిత్యమే సత్యాన్వేషణ" పుస్తకాన్ని ప్రముఖ సాహితీవేత్త కాత్యాయని విద్మహే ఆవిష్కరించారు. సుప్రసిద్ధ సాహితీవేత్తలు ఎన్ వేణుగోపాల్,ఎ.కె. ప్రభాకర్ , కె ఏ ముని సురేష్ పిళ్లై , జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, పుస్తకాన్ని సమీక్షించారు. నేటి సాహిత్యానికి ఈ పుస్తకం అవసరం ఎంతైనా ఉందని ఇలాంటి విలువైన వ్యాసాలను ఇంకా బాలాజీ కొనసాగించాలని వారు తెలిపారు. కథావరణం, కవితావరణం పేరిట బాలాజీ రాసిన వ్యాసాలకు సాహిత్య రంగంలో చాలా విలువ గుర్తింపు ఉన్నాయని వారు అన్నారు.ప్రముఖ రచయితలు కవులుజూపాక సుభద్ర, కృపాకర్ పొనుగోటి, రోహిణి వంజారి,కథా రమణమూర్తి, తాయమ్మ కరుణ, రాంకి, జ్వలిత,గండికోట వారిజ, డాక్టర్ కె.బి. పవిత్ర భార్గవ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.రెండున్నర దశాబ్దాల కాలంలో బాలాజి రాసిన 500 వ్యాసాల నుండి ఎంపిక చేసిన యాభై వ్యాసాలతో వందలాది మంది రచయితలు, పుస్తకాలు సాహిత్య సందర్భాల గురించిన ఎన్నో విషయాలను ఈ ఒక పుస్తకం చదవడం ద్వారా పాఠకులు తెలుసుకుంటారని వారు అన్నారు.ఈ పుస్తకంలో సాహిత్య సామాజిక చరిత్రతో సహా కథా కవిత్వం నవల విమర్శకు సంబంధించిన అనేక ముఖ్యమైన విలువైన వ్యాసాలు పాఠకులకు అందుతాయని వక్తలు తెలిపారు.




## తెలుగు భాషా రక్షణ ప్రథమ కర్తవ్యం కావాలి

**పలమనేరు డిసెంబర్ 22 (మనసులో మాట):** ప్రతి ఒక్కరూ తెలుగు భాష రక్షణ ప్రథమ కర్తవ్యం గా భావించాలని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు కోరారు. ఆదివారం కళామందిరంలో తెలుగు భాషా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలి వెంకటకృష్ణా రావు అధికార భాషా సంఘం ఏర్పాటు చేయడం అభినందనీయమని, అయితే పూర్తిస్థాయిలో సభ్యులను నియమించి అధికారాలు కల్పించాలన్నారు. గంగవరం మండల విద్యాశాఖాధికారులు వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు మాట్లాడుతూ మాతృభాషలో చదవటం వల్ల విషయపరిజ్ఞానం పెరుగుతుందన్నారు. ఏపీ ఎన్జీవో అధ్యక్షులు ఆనందబాబు మాట్లాడుతూ మాతృభాష రానివారికి ఏ భాషా సరిగా రాదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష కార్యదర్శులు పి. తులసినాథం నాయుడు, పుష్ప పేర్లను నమోదు చేసినట్లు ధృవీకరణ పత్రాన్ని, జ్ఞాపిక,మెడల్ ను సంస్థ ప్రతినిధి డాక్టర్ నారాయణస్వామి అందించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితికి గుర్తింపును ఇవ్వడం మా సంస్థకే గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో పైనేని మురళి, యుగంధర్ బాబు, సీతారామయ్య, చంద్రశేఖరయ్య, గిరిధర్ మూర్తి, మాధవరెడ్డి, గురుమూర్తి, భాస్కర రామారావు, కోమల, ఇందిర, రమ్య, జ్యోతి, నీలిమ, మోక్షప్రద, ప్రమీల, డాక్టర్ రజని, డాక్టర్ రాజశేఖర్, భేరివాణి, చాణుక్య, సుకుమార్, తులసి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాలను హింసించరాదు

### ప్రేమను పంచాలి - పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ.




ధర్మవరం డిసెంబర్ 21 (మనసులో మాట) మూగజీవాలను హింసించరాదని, వాటిని కూడా భుజించడం తప్పు అని, వాటితో ప్రేమను పంచుకోవాలని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణములో శాకాహారం ముద్దు మాంసాహారం వద్దు అన్న నినాదంతో పట్టణములో పలు కూడలిలలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో దాదాపు 500 మందికి పైగా మహిళలు పురుషులు, విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. కరపత్రాలను ర్యాలీలో వచ్చిన ప్రజలందరికీ కూడా పంపిణీ చేస్తూ, ర్యాలీ విషయాన్ని తెలియజేశారు. అంతేకాకుండా ధ్యానం కూడా నేటి సమాజంలో మనిషికి ఎంతో అవసరం అన్నారు. ధ్యానముతో చక్కటి ఆరోగ్యం మనశ్శాంతి లభిస్తుందని తెలిపారు. విశ్వ శక్తి ఆవాహన అనేది ధ్యానం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు పరీక్షల భయం ఒత్తిడి కూడా తగ్గిపోతుందని తెలిపారు. ఈ ధ్యానం వలన మానవ జీవితం సుఖశాంతులతో ఆనందమయం అవుతుందని తెలిపారు. ధ్యానం ద్వారా మాత్రమే జ్ఞానం వస్తుందని జ్ఞానం ద్వారా మాత్రమే మోక్షం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో ప్రజలు, పిరమిడ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం

### మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు



**ధర్మవరం డిసెంబర్ 21 (మనసులో మాట)..** క్రీడల్లో గెలుపు ఓటేములు సహజమని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం ప్రకారం శ్రీ సత్యసాయి జిల్లాస్థాయి ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల క్రీడా పోటీలు ధర్మవరం మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి ఆధ్వర్యంలో సత్య కుమార్ యాదవ్ ప్రతినిధి అయిన హరీష్ బాబు గారు ఆర్డిటి గ్రౌండ్ ధర్మవరంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ హరీష్ బాబు గారు మాట్లాడుతూ గెలుపు ఓటమిలో సహజంగా ప్లేయర్స్ తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా మంత్రి తరపున అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్రస్థాయిలో పోవు టీం కి శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీ సత్య కుమార్ యాదవ్ తరపున మీకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు . అనంతరం ఎంఈఓ గోపాల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులందరూ విద్యలో భాగంగా ఆటలు కూడా ఉండాలని విద్యార్థులు ఆటను స్పోర్ట్స్ గా ఆడి విద్యార్థులకు నేర్పించాలని, ఉపాధ్యాయులను కూడా మానసిక ఆనందాన్ని కలిగించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ లక్ష్మీనారాయణ , ధర్మారం మండల కోఆర్డినేటర్ స్వరూప , రమేష్ నాగరాజు పాల్గొన్నారు. ముఖ్యంగా శ్రీ సత్యసాయి జిల్లాలోని పెనుగొండ కదిరి పుట్టపర్తి ధర్మవరం డివిజన్ నుండి నాలుగు టీంలు పాల్గొన్నాయి 4 టీం లో ధర్మవరం కదిరి టీం ఫైనల్ కి చేరుకున్నాయి అని తెలిపారు. వీరిలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ధర్మారం టీం నుండి వెంకటేష్ నాయక్, కదిరి టీం నుండి ఆనంద నాయక్ గెలుచుకున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకరించిన అందరికీ కూడా ఎంఈఓ గోపాల్ నాయక్ జిల్లా విద్యాశాఖ అధికారి తరపు న ధన్యవాదాలు తెలియజేశారు.



## పల్స్ పోలియో కార్యక్రమంలో కమిషనర్

పలమనేరు డిసెంబర్ 22 ( మనసులో మాట) :పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని పల్స్ పోలియో కార్యక్రమం 25 బూతులలో, ఒక బస్టాండ్ నందు ఏర్పాటు చేయబడినది ఇందులో భాగంగా ఆదివారం పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి , డాక్టర్ సురేఖ పలమనేరులోని అన్ని బూతులను సందర్శించడం జరిగినదన్నారు. సాయంకాలము నాలుగు గంటల లోపు 100 శాతం పిల్లలకు పోలియో డ్రాప్స్ వేయాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో 0 టు 5 ఇయర్స్ పిల్లలు 5314 లక్ష్యంగా దయచేసి 100 శాతం పూర్తి చేయాలని మిగిలిన వారిని 22,23 తేదీలలో ఇంటింటికి వెళ్లి కవర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ జయశంకర్, సూపర్వైజర్ ఉషాకుమారి, వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశలు అంగన్వాడీ కార్యకర్తలు వెల్ఫేర్లువాలంటరీలు పాల్గొన్నారు.

## బత్తలపల్లిలో వైఎస్ఆర్సిపి శక్తి ప్రదర్శన

### జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావడమే లక్ష్యంగా పార్టీ శ్రేణుల ప్రతిన





బత్తలపల్లి డిసెంబర్ 21 (మనసులో మాట) మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని పార్టీ శక్తి ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు భారీ కేక్ కట్ చేసి పార్టీ ఐక్యతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బగ్గిరి బైపరెడ్డి, మండల కన్వీనర్ జయరాం రెడ్డి, పాటుబోయ సాంబ వైస్ ప్రెసిడెంట్ బోయ సాంబశివ, ప్రతాపరెడ్డి, కట్ట కిందపల్లి అజయ్, అపరచెరువు ఈశ్వరయ్య, రామాపురం పెద్దయ్య, బత్తలపల్లి కొంక ప్రసాద్, ఓబులాపురం శీన, గోవర్ధన్ రెడ్డి తదితర ప్రముఖ నాయకులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ పట్ల తమకు ఉన్న అంకితభావం అచంచలమని, భవిష్యత్తులో వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసే వరకు అహర్నిశలు కష్టపడి పనిచేస్తామని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీని వీడబోమని, వైఎస్ఆర్సిపి పటిష్టత కోసం కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలపడంతో బత్తలపల్లి వీధులన్నీ పార్టీ నినాదాలతో మార్మోగాయి.